రెండు మహానగరాలు
రూ॥250/-
పేజీలు:245

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

ద్వేషం, హింస వ్యాప్తిచేసే వారి ముందు భారత్ ఎప్పటికీ తలొగ్గదు

2006 మాలేగావ్ పేలుళ్ల కేసు.. నలుగురు నిందితులకు విముక్తి

టెర్రరిస్టు వ్యాఖ్యలపై 'ఈసి' సీరియస్

05

సంపుటి 28, సంచిక: 299 | గురువారం | 23-04-2026 | హైదరాబాద్ Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar పేజీలు: 12 | వెల రూ. 5.00



ఆన్‌లైన్ గేమింగ్ చట్టం

## 1 నుంచి అమల్లోకి

**న్యూఢిల్లీ :** ఆన్‌లైన్ గేమింగ్ చట్టం, నియంత్రణ సంస్థ, ఇతర నిబంధనలు ఈ ఏడాది మే 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్ 2025 ప్రకారం ఏర్పాటైన ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఒజిఎఐ) సంస్థ ఇక కార్యకలాపాలను తరువాయి 12లో



ఆరుగురు ఐపిఎస్‌లకు

## డిజి హోదా

ప్రజాపక్షం /హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలో భారీ పదోన్నతులు కల్పించింది. ఆరుగురు సీనియర్ ఐపిఎస్ అధికారులకు డైరెక్టర్ జనరల్ (డిజి) హోదా కల్పిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. 1995 బ్యాచ్‌కు చెందిన అదనపు డిజిలు మహేశ్ భగవత్, స్వాతి లక్రా, వివి శ్రీనివాసరావుకు డిజి హోదా కల్పించారు. 1996 బ్యాచ్‌కు చెందిన చారుసిన్హా, అనిల్ కుమార్, సజ్జనార్ లకు డిజి ర్యాంకులు కేటాయిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ ఆరుగురు తరువాయి 12లో

# కదలని రథచక్రం



గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద ఆర్‌టిసి జెఎసి నేతల నివాళి

## నేడు ఉ.5 గంటల నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహాధర్నాలు

ఆర్‌టిసి జెఎసి పిలుపు

రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఉదయం ఐదుగంటల నుండి అన్ని ఆర్‌టిసి డిపోలు, యూనిట్లు, వర్క్‌షాపులలో మహాధర్నా నిర్వహించనున్నట్లు ఆర్‌టిసి జెఎసి ప్రకటించింది. బుధవారం సమ్మెలో పాల్గొని విజయవంతం చేసిన ఆర్‌టిసి కార్మికులకు జెఎసి అభినందనలు తెలియజేసింది. ''ప్రభుత్వం, యాజమాన్యం సమ్మె డిమాండ్లను పరిష్కరించకుండా మొండిగా వ్యవహరిస్తూ దాటవేత ధోరణి అవలంబిస్తూ ప్రజలను ఆర్‌టిసి కార్మిక వర్గాన్ని తప్పుదారి పట్టిస్తున్నది. మంగళవారం జరిగిన చర్చలలో 32 డిమాండ్లపై సుదీర్ఘ చర్చ తరువాయి 2లో



- ఆర్‌టిసి కార్మికుల సమ్మెతో డిపోలకే పరిమితమైన బస్సులు
- బుధవారం మొదటి డ్యూటీ నుంచి ఆందోళనకు దిగిన ఆర్‌టిసి కార్మికులు
- విధులు బహిష్కరించి ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు
- సమస్యలు పరిష్కరించేవరకూ సమ్మె విరమించేది లేదని తేల్చిచెప్పిన జెఎసి నేతలు
- రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర అవస్థలు పడ్డ ప్రయాణికులు
- ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తూ ప్రయాణాలు

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా ఆర్‌సిటి కార్మికుల సమ్మె దిగారు. తమ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని ఆర్‌టిసి జెఎసి సమ్మెకు పిలుపునివ్వడంతో ఎక్కడి బస్సులు అక్కడే డిపోలకు పరిమితమయ్యాయి. సమస్యలపై ప్రభుత్వ, ఆర్‌టిసి అధికారులతో చర్చలు విఫలం కావడంతో బుధవారం మొదటి డ్యూటీ నుంచి ఆందోళనకు దిగిన ఆర్‌టిసి కార్మికులు విధులను బహిష్కరించి ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. పలు చోట్ల డిపోల వద్ద రోడ్లపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె విరమించేదిలేదని జెఎసి నాయకులు తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజా ప్రయోజనాలు, సంస్థ మనుగడ దృష్ట్యా సమ్మె విరమించాలని కార్మికులను కోరుతోంది. ప్రయాణికుల ఇబ్బందుల దృష్ట్యా బస్సులు నడపాలని సంబంధిత ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. సమ్మెతో రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. పలుచోట్ల ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించగా తరువాయి 2లో

### వేతన కోత.. కఠిన చర్యలు తప్పవు

సమ్మె చట్టవిరుద్ధం. వేతన కోతతో పాటు, ఉద్యోగ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. కార్మిక శాఖ, యాజమాన్యం ఇప్పటికే ఐఎఎస్ అధికారులతో కూడిన కమిటీతో చర్చల ప్రక్రియను ప్రారంభించింది. పారిశ్రామిక వివాదాల చట్టం, 1947లోని సెక్షన్ 22(1) (డి) ప్రకారం, సంబంధిత అధికారి వద్ద ఒక వివాదం పెండింగ్‌లో ఉన్నప్పుడు సమ్మెకు దిగడం చట్టవిరుద్ధం. చట్టవిరుద్ధమైన సమ్మెలో పాల్గొనడం వల్ల వేతన కోతతో పాటు, ఉద్యోగ నిబంధనల ప్రకారం కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. సంస్థ, కార్మికుల సంక్షేమం దృష్ట్యా, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడానికి యాజమాన్యం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది. సిబ్బంది సమ్మెను విరమించుకుని, అందరూ యథావిధిగా విధులకు హాజరు కండి.

– ఆర్‌టిసి ఎండి వై.నాగిరెడ్డి

### బెదిరింపు ధోరణి వద్దు

కార్మికులకు సిపిఐ అండ

ప్రతిష్టకు పోకుండా చర్చలకు పిలవాలి : కూనంనేని



ఆర్‌టిసి కార్మికులు ప్రజాస్వామ్యబద్ధంగా చేపట్టిన సమ్మె చట్టవిరుద్ధమని, వేతన కోతతో పాటు, ఉద్యోగ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కార్మికులను బెదిరింపు ధోరణిలో ఆర్‌టిసి యాజమాన్యం హెచ్చరించడాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు తీవ్రంగా ఖండించారు. యాజమాన్యం చర్యలు తీసుకుంటే వాటికి వ్యతిరేకంగా తాము కార్మికులకు అండగా నిలబడతామని ఆయన స్పష్టం చేశారు. సమ్మె కార్మికుల ప్రజాస్వామిక హక్కు అని, అనివార్యంగా సమ్మెకు దిగారని అన్నారు. ప్రతిష్టకు పోకుండా పట్టువిడుపులతో ఆర్‌టిసి కార్మికులను చర్చలకు ఆహ్వానించి తరువాయి 2లో

### రాజకీయ కుట్ర



తెలంగాణ పేదలకు ఆర్‌టిసి లైఫ్ లైన్, కార్మికులు వెంటనే సమ్మె విరమించాలి. ప్రతి రోజు సుమారు 65 లక్షల మంది ప్రయాణికులు, 40 లక్షల మహిళలు ఆర్‌టిసిపై ఆధారపడుతున్నారు. మొత్తం 32 డిమాండ్లలో 29 పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మిగిలిన అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. ఈవి బస్సులతో ఉద్యోగాలకు ఎలాంటి ముప్పు లేదు. సమ్మె వెనుక రాజకీయ కుట్ర ఉంది. బేషరతుగా సమ్మె విరమించి చర్చలకు రావాలి.

– మంత్రి పొన్నం ప్రభాకర్

కాల్పుల విరమణ

# నిరవధికంగా పొడిగింపు



**మధ్యవర్తి పాకిస్థాన్ విజ్ఞప్తి మేరకే నిర్ణయం:ట్రంప్**

- డీల్ కుదురుతుంది,ఇరాన్ పాలన మారుస్తాం
- దిగ్బంధనంపై యుద్ధానికి ఇరాన్ సిద్ధం
- నాలుగు షరతులకు ఒప్పుకుంటేనే చర్చలు
- ఓడిపోయే దేశానికి షరతులు పెట్టే హక్కు లేదు : ఘాలిబాఫ్
- అమెరికాను ఎప్పటికీ నమ్మేదేలేదు:పెజెష్కియన్
- ప్రతిఘటనకు సర్వసన్నద్ధం : ఐఆర్‌జిసి ప్రకటన

**టెహ్రాన్ :** ఓడరేవులపై దిగ్బంధనం తొలగించకపోవడంవల్ల అమెరికాతో రెండో విడత చర్చలను ఇరాన్ నిర్ద్వంద్వంగా తిరస్కరించడంతో, కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఎలాంటి గడువూ విధించకుండా నిరవధికంగా పొడిగిస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. మధ్యవర్తి పాకిస్థాన్ చేసిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీససుకున్నట్లు చెప్పారు. విచ్ఛిన్నమైపోయిన ఇరాన్ నాయకత్వం ఏకతాటిపైకి వచ్చి ఏడు వారాల యుద్ధం ముగించడంపై ఏకగ్రీవ నిర్ణయం తీసుకోవడానికి వీలుగా నిరవధిక గడువు ఇచ్చానని చెప్పారు.కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించినందుకు అమెరికాకు పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఒక ఒప్పందం కుదిరేవరకూ ఇరాన్ ఓడరేవులపై దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించారు. బాంబుదాడులు చేస్తామని చెప్పలేదు. ఓడరేవుల దిగ్బంధనం ద్వారా ఇరాన్ ఎగుమతుల ఆదాయ వనరులను దెబ్బతీయడమే తమ లక్ష్యమని, ఈ రూపేణా గరిష్ఠస్థాయిలో ఇరాన్‌పై ఒత్తిడి తీసుకువస్తామని అమెరికా ఆర్థికమంత్రి తరువాయి 12లో



## మూడు నౌకలపై ఇరాన్ కాల్పులు

మరో రెండు నౌకలు స్వాధీనం

హోర్ముజ్ జలసంధిలో ఇరాన్ ఐ.ఆర్.జి.సి సైనికులు మూడు నౌకలపై బుధవారం కాల్పులు జరిపారు. మరో రెండు సరుకు రవాణా నౌకలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇరాన్ ప్రభుత్వ టీవీ ప్రకటించింది. అమెరికా దౌత్య ద్రోహానికి పాల్పడిందంటూ ఇస్లామాబాద్‌లో మంగళవారం చర్చలకు తరువాయి 2లో

# నివేదిక ఆధారంగా చర్యలొద్దు

- కాళేశ్వరంపై ఏకసభ్య కమిషన్ నివేదిక చెల్లదు
- కమిషన్ ఏర్పాటు చట్టబద్ధమే అయినా విచారణ తీరు చట్టబద్ధంగా లేదు
- సిబిఐ దర్యాప్తు కూడా చేయొద్దు : హైకోర్టు కీలక తీర్పు



ప్రజాపక్షం/హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై సుప్రీం కోర్టు రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ నివేదిక చెల్లదని హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక ఆధారంగా బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావుపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని తేల్చి చెప్పింది. అదే విధంగా ఐఎఎస్ అధికారిణి స్మితసభర్వాల్, రిటైర్డు ఐఎఎస్ అధికారి ఎస్‌కె జోషి వేర్వేరుగా దాఖలు చేసిన వ్యాజ్యాలపై కూడా కలిపి ఉమ్మడిగా తీర్పు వెలువరించింది. పిటిషనర్లపై కమిషన్ నివేదిక ఆధారంగా ఏవిధమైన చర్యలు తీసుకోరాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సీబీఐ దర్యాప్తు తదితర తరువాయి 2లో

### కాంగ్రెస్‌ది గోబెల్స్ ప్రచారం



ప్రాథమిక హక్కులను, సహజ న్యాయ సూత్రాలను విస్మరిస్తూ జస్టిస్ పిసిఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు చెల్లదని హైకోర్టు ఇచ్చిన తీర్పు రేవంత్ రెడ్డికి ప్రభుత్వానికి చెంపపెట్టు అని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై బురద జల్లి రాజకీయ లబ్ధి పొందాలన్న దురుద్దేశంతోనే ఎన్నికల ముందు, గడచిన రెండేళ్లుగా కాంగ్రెస్ రకరకాల లీకులు ఇస్తూ, అక్రమ కేసులు బనాయిస్తూ వచ్చిందని ఆయన ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టులోని 100 కాంపోనెంట్లలో మేడిగడ్డ ఒకటని, అందులో పదుల సంఖ్యలో ఉండే పిల్లర్లలో రెండు మాత్రమే కుంగితే, లక్ష కోట్లు కొట్టుకుపోయాయని అబద్ధాన్ని పదేపదే చెబుతూ కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారానికి పాల్పడిందన్నారు.

### ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదు

కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పిసి.ఘోష్ జ్యుడిషియల్ కమిషన్ విచారణ నివేదికలో కొందరు బాధ్యులపై చేసిన నిర్ధారణలపై హైకోర్టు అభ్యంతరం తెలిపిందే తప్ప, అందుకు బాధ్యులైన వారెవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసింది. ఈ కేసులో పిటిషనర్లకు నిర్ణీత ఫార్మాట్ ప్రకారం నోటీసు ఇవ్వలేదనే సాంకేతిక అంశాన్ని మాత్రమే కోర్టు తప్పుబట్టిందని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర నీటి పారుదల శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. జ్యుడిషియల్ కమిషన్ విచారణ నివేదిక ఆధారంగా వారిపై చర్యలు తీసుకోవద్దని పిటిషనర్లకు రిలీఫ్ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటికే తరువాయి 2లో

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి

## నాదెండ్ల భాస్కర్‌రావు

# కన్నుమూత



**నేడు పంజాగుట్ట శ్మశానవాటికలో అంత్యక్రియలు**
**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహా పలువురు సంతాపం**

ప్రజాపక్షం/హైదరాబాద్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు (90) కన్నుమూశారు. వృద్ధాప్య కారణంగా వివిధ అనారోగ్య సమస్యలతో హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో గత నెల రోజులుగా చికిత్స పొందుతున్న నాదెండ్ల బుధవారం తుదిశ్వాస విడిచారు. భాస్కరరావు అంత్యక్రియలను పంజగుట్ట శ్మశానవాటికలో తరువాయి 12లో

తమిళనాడు, బెంగాల్‌లో

# నేడు పోలింగ్



**చెన్నై/ కోల్‌కతా :** తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో నేడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు, బెంగాల్ మొదటి విడగా 152 సీట్లకు గురువారం పోలింగ్ జరగనుంది. ఎన్నికలు ఆయా రాష్ట్రాల ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది. పోలింగ్ అవసరమైన అన్ని రకాల సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించింది.

**తమిళనాడు బరిలో 4 వేల మంది అభ్యర్థులు**

తమిళనాడులో బరిలో ఉన్న 4,023 మంది అభ్యర్థుల ఎన్నికల భవితవ్యాన్ని 5.73 కోట్లకు పైగా ఓటర్లు నిర్ణయించనున్నారు. తమిళనాడు వ్యాప్తంగా ఎన్నికల విధుల్లో భాగంగా 1.40 లక్షలకు పైగా పోలీసు తరువాయి 12లో



**పహల్గామ్ ఘటనకు ఏడాది..**

# మృతులకు ఘన నివాళి

**శ్రీనగర్/జమ్ము :** గత సంవత్సరం పహల్గామ్‌లో లష్కరే తోయిబా (ఎల్ఇటి) ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన 26 మందికి పార్టీలకు అతీతంగా రాజకీయ పార్టీలు బుధవారం నివాళులర్పించాయి. ఈ దాడి వల్ల ఏర్పడిన మచ్చ ఎప్పటికీ మానదని పేర్కొన్నాయి. 'ఈ విషాద ఘటన మా హృదయాలను కలచివేయడమే కాకుండా, మా కళ్లలో నీళ్లు తెప్పించింది. ఇది ప్రతి కశ్మీరీని తీవ్ర దుఃఖంలో ముంచింది' అని దాడి జరిగి ఏడాది పూర్తయిన సందర్భంగా అధికార నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) రాష్ట్ర అధికార ప్రతినిధి ఇమ్రాన్ నబీ దార్ అన్నారు. అయితే, కశ్మీరీలు ఐక్యంగా నిలిచి ఈ దాడిని ఖండించారని ఆయన అన్నారు. ఈ దాడి కేంద్రపాలిత ప్రాంత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపిందని కూడా ఆయన తెలిపారు. జమ్ముకశ్మీర్ తరువాయి 12లో

# లెబనాన్‌లో నెలరోజులు కాల్పుల విరమణ!

మానవతా సహాయానికి ప్రధాని
నవాఫ్ డిమాండ్
నేడు వాషింగ్టన్‌లో చర్చలు



**బీరూట్ :** ఇజ్రాయెల్ దాడులతో అతలాకుతలమై తాత్కాలిక యుద్ధ విరామంలో లెబనాన్, మరో నెలరోజులు కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమలు చేయాలని కోరే అవకాశాలు కనిపిస్తున్నాయి. యుద్ధ దాడులవల్ల అల్లకల్లోలంగా మారిన లెబనాన్‌కు తక్షణ ఆర్థిక సహాయం కావాలని ఆ దేశ ప్రధానమంత్రి నవాఫ్ సలామ్ ఈ తరుణంలో డిమాండ్ చేశారు. వాషింగ్టన్‌లో గురువారం ఇజ్రాయెల్–లెబనాన్ మధ్య చర్చల నేపథ్యంలో మరో నెలరోజులు ఇజ్రాయెల్ కాల్పుల విరమణ పాటించాలని ప్రతిపాదన ముందుకు తెస్తున్నట్లు పేరు చెప్పడానికి నిరాకరించిన లెబనాన్ ఉన్నతాధికారి ఒకరు ఏజెన్సీ ఫ్రాన్స్ ప్రెస్సే (ఎఎఫ్‌పి) వార్తాసంస్థకు బుధవారం చెప్పారు. ప్రధానంగా దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయెల్ దళాలు కాల్పుల విరమణకు కట్టుబడి ఉండాలని, విధ్వంసం, ఇళ్ళ కూల్చివేతలను నిలిపివేయాలని ప్రతినిధులు అడుగుతారని ఆయన చెప్పారు. ఇజ్రాయెల్ దురాక్రమణ, దక్షిణ లెబనాన్‌లో గ్రామాలు,పట్టణాలను ఖాళీచేయించడంవల్ల లక్షలమంది ప్రజలు నిరాశ్రయులు కావడంవల్ల తమ దేశంలో మానవతా సంక్షోభం నెలకుందని లెబనాన్ ప్రధానమంత్రి నవాఫ్ సలామ్ ఆందోళన వ్యక్తం చేశారు. హెజ్బొల్లాతో తాము ఘర్షణ కోరుకోవడంలేదని చెప్పారు. ఇరాన్ తరపున, ఆ దేశం మద్దతుతో లెబనాన్ కేంద్రంగా ఇరాన్ పాక్షిక సైన్యంగా పనిచేస్తున్న హెజ్బొల్లా ఇజ్రాయెల్‌పై రాకెట్ దాడుల ద్వారా తమ దేశాన్ని యుద్ధంలోకి లాగిందని గతంలో లెబనాన్ నాయకులు పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దురాక్రమణ వల్ల లక్షమంది ప్రజలు దేశం వదలిపారిపోగా, అనేక లక్షలమంది ప్రజలు ఇళ్ళు కోల్పోయి నిరాశ్రయులుగా మారారు. ఇదిలా ఉండగా, ఇజ్రాయెల్–లెబనాన్ మధ్య ఏప్రిల్ 16వ తేదీన ప్రారంభమైన పది రోజుల కాల్పుల విరమణ ఒప్పందం మరో నాలుగు రోజుల్లో ఆదివారంనాటికి ముగిసిపోతుంది. దీనికి ముందుగానే చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి అమెరికా మధ్యవర్తిత్వంలో గురువారం చర్చలు జరుగుతాయి. ఈ చర్చల్లో అమెరికా తరపున ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి మార్కో రుబియో, ఇజ్రాయెల్‌లో అమెరికా రాయబారి మైక్ హక్కబీ, అమెరికాలో ఉన్న లెబనాన్ రాయబారి సహా పలువురు ఈ చర్చల్లో పాల్గొంటారు. చాలా దశాబ్దాల తర్వాత నిర్ణీత ప్రకారం ఇజ్రాయెల్–లెబనాన్ నాయకులమధ్య వాషింగ్టన్‌లో అమెరికా ఏర్పాటు చేసిన ముఖాముఖీ సంభాషణలు ఏప్రిల్ 14న జరగాల్సి ఉండగా, హెజ్బొల్లా నాయకుల తీవ్ర వ్యతిరేకత కారణంగా చర్చలు చివరిక్షణంలో రద్దయ్యాయి. ఆ తర్వాత ట్రంప్ చొరవ తీసుకుని రెండు దేశాల నాయకులతో మాట్లాడి పది రోజుల కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయని ఏప్రిల్ 16న ప్రకటించారు.

# ట్రంప్ మానసికస్థితి సరిగాలేదు

నికరాగ్వా అధ్యక్షుడు ఒర్టెగా విమర్శ
హత్యలకు ఆయనను
జవాబుదారీ చేయాలి



**మనాగ్వా:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మానసిక స్థిరత్వాన్ని కోల్పోయారని నికరాగ్వా అధ్యక్షుడు డేనియల్ ఒర్టెగా విమర్శించారు. ఆయన మానసిక పరిస్థితి పరిస్థితి సరిగా లేదని అన్నారు. పశ్చిమాసియాలో ట్రంప్ కొనసాగిస్తున్న యుద్ధం బుద్ధి కోల్పోయిన వ్యక్తి చేస్తున్న చేష్టలుగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన ఎలాంటి క్రూరత్వాన్నైనా ప్రదర్శించే పరిస్థితుల్లో ఉన్నాడన్నారు. ఎంతోమందిని ఆయన చంపారని, ప్రపంచంతోపాటు అమెరికా ప్రజలు కూడా ఆయనను జవాబుదారీ చేయాలని డిమాండ్ చేశారు. ''ఇది మానసిక అస్థిరతకు సంబంధించిన సమస్య, అంతకు ముందు కూడా ఆయన తనను తాను ఏసుక్రీస్తుగా కృత్రిమ మేధ ద్వారా తనను తాను చిత్రీకరించుకున్నారు'' అన్నారు. దేశ రాజధాని మనగ్వాలో మంగళవారం ఒక కార్యక్రమంలో ఒర్టెగా చేసిన ప్రసంగాన్ని ప్రభుత్వ మీడియా ప్రసారం చేసింది. ఆయన మొదట ఏసుక్రీస్తుగా తనను తాను కృత్రిమ మేధ ద్వారా చిత్రీకరించుకున్న ఫోటోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఆ తర్వాత దానిని తొలగించారు, ఆయన ఏ బాధ్యతా తీసుకోవడానికి సిద్ధంగా లేరు, రకరకాల ప్రకటనలు చేస్తున్నారు, ఇది మానసిక అస్థిరతకు సంబంధించిన సమస్య అని డేనియల్ ఒర్టెగా విమర్శించారు. తాను ఏసుక్రీస్తును కాదని, కేవలం ఒక వైద్యుడిగా ఒక రోగికి స్వస్థత చేకూరుస్తున్నానని కృత్రిమ మేధ చిత్రంపై ట్రంప్ వివరణ ఇచ్చారని, కానీ ఆయన ఎంతమందికి స్వస్థత చేకూర్చారో, లేక ఎంతమందిని హత్య చేశారో అని ఒర్టెగా ఆయనను ఎగతాళి చేశారు. నికరాగ్వా నుండి వలస వచ్చిన ప్రజలను ప్రత్యేక లక్ష్యంగా చేసుకుని ట్రంప్ దాడులు చేయడాన్ని కూడా ఆయన ఖండించారు. అమెరికా,నికరాగ్వా మధ్య సంబంధాలు ఇంతకు ముందే తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆయన కుటుంబ పాలన చేస్తున్నారని, అధికారాన్ని తన గుప్పెట్లో పెట్టుకున్నారని ట్రంప్ ఆరోపణలు చేశారు.

# డ్యూటీలో ఉండగా వీడియో, ఫోటోల పిచ్చివల్లే

**సియోల్ :** దక్షిణ కొరియాలో ఆరేళ్ళక్రితం రెండు యుద్ధ విమానాలు గాలిలో ఎగురుతున్న సమయంలో ఎందుకు ఢీకొట్టుకున్నాయన్న విషయాన్ని అధికారులు తమ నివేదికలో వెల్లడించడంతో అందరూ ఆశ్చర్యపోయారు. యుద్ధ విమానం నడుపుతున్న పైలట్‌కు ఉన్న వీడియోలు, ఫోటోలు తీసుకునే పిచ్చి వల్లనే గాలిలో ఎగురుతున్న ఫైటర్ జెట్‌లు ఢీకొట్టుకున్నాయని నివేదిక నిర్ధారించింది. దీంతో ఆ వింగ్ కమాండర్‌ను ఉద్యోగం నుండి తొలగించారు. మొత్తం మరమ్మతు ఖర్చులు వసూలు చేసేందుకు అతడిపై కేసులు నమోదు చేశారు. కానీ అతగాడు కోర్టును బ్రతిమిలాడుకున్నాడు. ఐతే అధికారులు సమర్పించిన నివేదికలో, వింగ్ కమాండర్ వల్ల జెట్‌కు నష్టం వాటిల్లినప్పటికీ తన నైపుణ్యంతో తదుపరి ఎలాంటి వినాశనం జగరకుండా చాకచక్యంగా వ్యవహరించాడని పేర్కొంది. అతడిపై ఎలాంటి చర్యలకూ నివేదిక ఆదేశించలేదు. 2021లో జరిగిన ఈ ఘటనవల్ల గాలిలో ఎగురుతున్న రండు యుద్ధ విమానాలు ధ్వంసమై కూలిపోలేదు. కానీ తీవ్రంగా నష్టం వాటిల్లింది. ఈ నష్టాన్ని 5,96,000 డాలర్లుగా తేల్చారు. ఈ పైలట్‌కు తన యూనిట్‌తో అదే ఆఖరి ట్రిప్పు కావడంతో ఫోటో,వీడియో తీసుకోవాలని కోరుకున్నాడట. కానీ అదే సమయంలో యుద్ధ విమానం అదుపు తప్పింది.

# మయన్మార్ సాయుధ గ్రూపులతో ఉమ్మడి చర్చలు

హ్లేయింగ్ ప్రతిపాదన



**నైపిడా :** గడచిన ఐదు సంవత్సరాలుగా జరుగుతున్న అంతర్గత పోరాటాన్ని ముగించేందుకు వీలుగా వివిధ సాయుధ గ్రూపులను చర్చలకు ఆహ్వానిస్తామని మయన్మార్ దేశ అధ్యక్షుడుగా అవతరించిన సైనిక జుంటా పాలకుడు మిన్ ఆంగ్ హ్లేయింగ్ ప్రకటించారు. దేశంలో వివిధ సాయుధ గ్రూపులతో కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోవడానికి వీలుగా ఉమ్మడి చర్చలు జరుపుతామని, జాతీయస్థాయిలో ఒక కాల్పుల విరమణ ఒప్పందం (ఎన్‌సిఎ) కుదుర్చుకుంటామని అన్నారు. కారెన్ నేషనల్ యూనియన్, చిన్ నేషనల్ ఫ్రంట్, ఆల్ బర్మా స్టూడెంట్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ వంటి ప్రధాన సాయుధగ్రూపులు గడచిన ఐదు సంవత్సరాలుగా జుంటా సైనిక పాలకులతో ప్రజాస్వామ్యంకోసం కీలక పోరాటం చేస్తున్నాయి. సైనికపాలకుల ఆధిపత్యం ఉన్న పరిపాలన తాము కోరుకోవడంలేదని, సమాఖ్య వ్యవస్థతో కూడాన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని దేశంలో తాము కోరుకుంటున్నామని ప్రధాన సాయుధ గ్రూపులు ప్రకటించాయి. ఐతే రాబోయే 100 రోజుల్లో అంటే జులై నాటికి ఈ కాల్పుల విరమణ ఒప్పందం ప్రక్రియ పూర్తిచేయాలని గట్టిగా నిర్ణయించుకున్నట్లు హ్లేయింగ్ చెప్పారు. ఐతే ఈ గ్రూపులతో ఇంతవరకూ చర్చలు ప్రారంభించలేదని, ఇది ప్రస్తుతం వారిని చర్చలకు ఆహ్వానించే దశలోనే ఉందని చెప్పారు. కారెన్ నేషనల్ కరోనా మహమ్మారికి ముందు మయన్మార్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఎన్నికల్లో ఆంగ్ సాన్ సూకీ పార్టీ ఘన విజయం సాధించింది. కానీ ఆమె అక్రమాలకు పాల్పడ్డారని, ఎన్నికల్లో అవినీతి జరిగినందువల్లనే జుంటా సైనికులు బలపరిచే పార్టీ విజయం సాధించలేదని ఆగ్రహించిన నాటి సైన్యాధిపతి హ్లేయింగ్ ఎన్నికలను రద్దుచేసి దేశాధికారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆనాటి నుండి మయన్మార్ సైనిక పాలనతో అణచివేతలో మగ్గిపోయింది. దీంతో దేశంలోని అనేక ప్రాంతాలలో సాయుధ గ్రూపులు ఏర్పడి సైన్యంతో అంతర్గత పోరాటం చేస్తూ వచ్చాయి. ఇప్పుడు హ్లేయింగ్ అనుకూల పార్టీ ఎన్నికల తంతులో అధికారం సంపాదించింది. సైనికపాలకుడు హ్లేయింగ్ దేశాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. దీంతో తొలుత 2021 ముందు జరిగిన ఎన్‌సిఎ ఒప్పందం నుండి కెఎన్‌యు వైదొలగిందని సంబంధిత నాయకులు చెప్పారు.

# గాజా పునర్నిర్మాణానికి 71.40 బిలియన్ డాలర్లు అవసరం

**గాజా :** గాజా పునర్నిర్మాణానికి రాబోయే పది సంవత్సరాల ఖర్చుకు 71.40 బిలియన్ డాలర్లు అవసరం అవుతాయని ప్రపంచబ్యాంకు, ఐక్యరాజ్యసమితి, యూరోపియన్ యూనియన్ ఉమ్మడి నివేదిక అంచనావేసింది. 2023 అక్టోబరులో హమాస్ దాడుల తర్వాత గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం ప్రకటించి ఆ ప్రాంతాన్ని సర్వనాశనం చేసింది. గాజా భూభాగాలను ఆక్రమించి బఫర్‌జోన్ విస్తరించి ఎల్లో లైన్ ఏర్పాటు చేసింది. గాజా పునర్నిర్మాణానికి ట్రంప్ కూడా ఒక గాజా పీస్ బోర్డు ఏర్పాటు చేశారు. గాజాలో జీవన ప్రమాణాలను వృద్ధి చేయడం, ప్రాతిపదిక సదుపాయాలను నిర్మించడం, ఆహార భద్రత, ప్రజలకు ఉపాధి కల్పించడం,స్త్రీ పురుష సమానత్వ సాధన, మానవ హక్కులు, సామాజికంగా వారందరినీ సమ్మిళితం చేయడం వంటి అనేక కార్యకలాపాలను గాజాలో నిర్వహించాల్సి ఉంటుంది. డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షతన గాజా పునర్నిర్మాణ పర్యవేక్షణకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి 2803 తీర్మానం ప్రకారం బోర్డ్ ఆఫ్ పీస్ (బిఓపి) ఏర్పడింది. ప్రపంచవ్యాప్తంగా శాంతికాముక దేశాలు ఇందులో సభ్యులుగా ఉన్నాయి. ఈ ఏడాది జనవరిలో దోహాలో ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల సందర్భంగా ఈ బిఓపి ఆవిర్భవించింది. దీని ప్రకారం ఇందులో సభ్యదేశాలు 100 బిలియన్ డాలర్లు వంతున సమకూర్చవలసి ఉంటుంది.

# నివేదిక ఆధారంగా చర్యలొద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఇతర చర్యలు ఏవీ తీసుకోరాదని స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చట్టబద్ధంగానే ఉన్నప్పటికీ, ఆ కమిషన్ విచారణ తీరు చట్టబద్ధంగా లేదని తేల్చింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి. ఎం. మొహియుద్దీన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం బుధవారం తీర్పు వెలువరించింది. బెంచ్‌పై చీఫ్ జస్టిస్ మూడు వాఖ్యాల తీర్పు సారాంశాన్ని వెలువరించారు. పిటిషన్లను పాక్షికంగా అనుమతిస్తున్నట్లు ప్రకటించారు.

పిటిషనర్లు కెసిఆర్, హరీశ్, ఐఎఎస్ అధికారిణి స్మితసభర్వాల్, రిటైర్డు ఐఎఎస్ అధికారి ఎస్‌కె జోషిలపై చర్యలు తీసుకోరాదని గతంలోనే మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ గత ఏడాది జులై 31న ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) దర్యాప్తు చేయరాదని హైకోర్టు గత ఏడాది సెప్టెంబర్ 2న మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. బుధవారం వెలువడిన తీర్పు ప్రకారం మధ్యంతర ఉత్తర్వులు తుది ఉత్తర్వులు అయ్యాయి. జస్టిస్ ఘోష్ కమిషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను, కమిషన్ నివేదికను, నివేదిక ఆధారంగా ప్రభుత్వం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించడాన్ని సవాలు చేస్తూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, నీటిపారుదల శాఖ మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే తన్నీర్ హరీశ్‌రావు హైకోర్టులో వేర్వేరుగా వ్యాజ్యాలను దాఖలు చేశారు. వీరితోపాటు ఇద్దరు ఐఏఎస్‌లు కూడా విడివిడిగా పిటిషన్లు వేశారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో అంతర్భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల ప్రణాళిక, రూపకల్పన, నిర్మాణంలో నిర్లక్ష్యం, అవకతవకలు, లోపాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక చెల్లదని తాజా తీర్పులో హైకోర్టు తేల్చింది. మేడిగడ్డ బారేజి 3, 5 పిల్లర్లు కుంగుబాటుకు గురయ్యాయని చెప్పి ప్రభుత్వం జస్టిస్ ఘోష్ కమిషన్‌తో విచారణకు ఆదేశించడం చట్టబద్ధమేనని స్పష్టం చేసింది. కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్ట్ ప్రకారం ప్రభుత్వానికి విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసే అధికారం ఉందని వెల్లడించింది. ఈ క్రమంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిజనిర్ధారణ మాత్రమే చేయాలని, ఎవరు తప్పు చేశారో చెబుతూ వాళ్లను చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలనే ధోరణిలో నివేదిక ఇవ్వడాన్ని ఆక్షేపించింది. అంతేకాకుండా కమిషన్ విచారణ సమయంలో సాక్షులు ఇచ్చిన సమాచారాన్ని, ఆధారాలను పరిశీలించాక ఎవరిపైన అయినా అభియోగాలు ఉన్నాయని భావిస్తే.. సదరు సాక్షికి ఆ వివరాలు, అభియోగాలు తెలియజేసి వివరణ తీసుకోవాలన్న కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్ట్‌లోని సెక్షన్ 8(బి), 8(సి) సెక్షన్ల నిబంధనలను కమిషన్ అమలు చేయలేదని తప్పుపట్టింది. వరసగా సాక్షుల వివరాలు తీసుకుని వాటిని పరిగణనలోకి తీసుకుంటూ తుది నివేదిక ఇవ్వడం చట్ట వ్యతిరేకమని స్పష్టం చేసింది. ఒక వ్యక్తి లేదా సాక్షి మరొకరి ఆరోపణలు చేస్తూ ఆధారాలు చూసి వాటిని ఆ మరో వ్యక్తికి అందజేసి వివరణ తీసుకోవాలని ఆ రెండు సెక్షన్లు స్పష్టం చేస్తున్నాయని తెలిపింది. ఇక్కడ పిటిషన్లకు అలాంటి అవకాశం జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణలో ఇవ్వలేదని తేల్చింది. దీని వల్ల పిటిషనర్లకు చట్టబద్ధమైన హక్కులు దెబ్బతిన్నాయని పేర్కొంది. ఆ సెక్షన్ల కింద నోటీసులు ఇచ్చి ఆరోపణలు చేసిన ఆధారాలు చూసిన వ్యక్తి సమక్షంలో అభియోగాలు ఎదుర్కొనే పిటిషనర్లు క్రాస్ ఎగ్జామ్ చేసేందుకు ఆ సెక్షన్లు అవకాశం ఇస్తున్నాయని గుర్తు చేసింది. దీని ప్రకారం పిటిషనర్లపై ఆరోపణలు చేసిన వాటిని కమిషన్ ఏకపక్షంగా పరిగణనలోకి తీసుకుని నివేదిక ఇవ్వడం వల్ల పిటిషనర్లకు రాజ్యాంగం కల్పించిన సహజ న్యాయసూత్రాల హక్కులకు ఉల్లంఘన అవుతుందనే ఆందోళన న్యాయబద్ధమని వెల్లడించింది. సీబీఐ దర్యాప్తునకు ఆదేశిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లోని పేరా 3లో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడు బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలు, ప్రజాధనం దుర్వినియోగం జరిగినందున కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్ట్‌లోని సెక్షన్ 3 కింద జస్టిస్ ఘోష్ కమిషన్ ఏర్పాటు చేయడం జరిగినట్లుగా ప్రభుత్వం పేర్కొనడాన్ని ఉదహరించింది. కమిషన్ ఈ ఏడాది జులై 31న ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో నిర్మాణంలో తీవ్ర నిర్లక్ష్యం లోపాలు, అవకతవకలను గుర్తించి తీవ్రమైన క్రిమినల్ చర్యలకు అవరమయ్యే అనేక లోపాలున్నాయని కూడా గుర్తించింది. కమిషన్ రిపోర్టుతో సంబంధం లేకుండా సీబీఐ దర్యాప్తునకు ఆదేశిస్తున్నామని, రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం చెబుతూనే రిపోర్టులోని అంశాలను సీబీఐ దర్యాప్తు కోరుతూ వెలువరించిన నోటిఫికేషన్‌లో ప్రస్తావించడాన్ని తప్పుపట్టింది. విచారణ కమిషన్ చట్టం ప్రకారం 8(బి), 8(సి) కింద నోటీసులు ఇవ్వకుండా పిటిషనర్లపై ఆరోపణలు చేయడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమంది.

# మహాధర్నాలు

(మొదటి పేజీ తరువాయి)

జరిగినప్పటికీ జెఎసి నాయకత్వం, ప్రభుత్వం వేసిన కమిటీకి ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరినప్పటికీ ప్రభుత్వం నుండి గానీ, ఆర్‌టిసి యాజమాన్యం నుండి గానీ ఎలాంటి స్పందన లేకపోవడంతో ఒక దశలో ప్రభుత్వం వేసిన కమిటీ అధికారులే ఇప్పటికిప్పుడు సమస్యలు పరిష్కరించలేమని చేతులెత్తేయడం వల్ల విధిలేని పరిస్థితుల్లో సమ్మెను ప్రారంభించవలసి వచ్చింది. ''ఆర్‌టిసి కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ప్రభుత్వంలో ఆర్‌టిసిని విలీనం, 2021 వేతన సవరణ 30 శాతం తగ్గకుండా అమలు చేయడం, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ బస్సులను రద్దుచేసి ఇతర జోన్‌లకు ఉద్యోగులను బదిలీని ఉత్తర్వులను రద్దు చేయడం, కార్మిక సంఘాలను అనుమతించి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించడం, ఇతర న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే అంతవరకు సమ్మె కొనసాగుతుంది'' అని ఆర్‌టిసి జెఎసి చైర్మన్ ఈదురు వెంకన్న స్పష్టం చేశారు.

# ధోరణి వద్దు (మొదటి పేజీ తరువాయి)

వారి సమస్యలను సత్వరం పరిష్కరించడం ద్వారా ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ఆర్‌టిసి కార్మికులు చేసిన కృషిని గుర్తుంచుకోవాలన్నారు. పిఆర్‌సి చట్టబద్ధంగా అమలు చేసే అంశం కాబట్టి ఎలాంటి ఇబ్బందులు ప్రభుత్వానికి ఉండబోవని, గత ప్రభుత్వ హాయంలో రద్దు చేసిన గుర్తింపు యూనియన్ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు వాటిని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిందని, వాటిని వెంటనే అమలు చేయాలని కూనంనేని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో కార్మికులు వారి సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని, అన్ని సంస్థల్లో కూడా యూనియన్లు ఉన్నాయని, ఆర్‌టిసిలో యూనియన్లకు అనుమతి ఇవ్వకపోవడంలోని ఆలోచన అంతుపట్టడం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వంలో ఆర్‌టిసి విలీనం ఇప్పుడున్న కమిటీతో పరిష్కరించవచ్చాన్నారు.

# ఇరాన్ కాల్పులు (మొదటి పేజీ తరువాయి)

హాజరుకాకపోవడం, బుధవారంనాటితో రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం పూర్తికావడం వంటి పరిణామాల నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిలో మళ్ళీ యుద్ధ పరిస్థితి నెలకొనడంతో చమురు సరఫరా భద్రతపై అనిశ్చితి, గందరగోళం తలెత్తింది. ఒక ఒప్పందం కుదిరేదాకా ఇరాన్ ఓడరేవులపై అమెరికా యుద్ధ నౌకల దిగ్బంధనాన్ని ఎత్తివేసేదిలేదని ట్రంప్ ప్రకటించిన తర్వాత చమురుసరఫరాపై అనేక దేశాలలో ఆందోళన మొదలైంది. ప్రపంచ అవసరాలకు సరిపడిన ఇంధనంలో 20 శాతం చమురు,సహజవాయువు ప్రతిరోజూ హోర్ముజ్ జలసంధి నుండే సరఫరా జరుగుతుంది. అంటే ఇరాన్–అమెరికా పరస్పర దాడులు చేసుకోకపోయినాగానీ, దీర్ఘకాలం హోర్ముజ్‌లో దిగ్బంధనం కొనసాగితే ప్రపంచదేశాల్లో చమురు సంక్షోభం తలెత్తుతుంది. ఇప్పటికే అనేక దేశాల్లో నిల్వలు తరిగిపోయాయి. ఏప్రిల్ 18వ తేదీన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మళ్ళీ మూసివేసి, చర్చలను బహిష్కరించింది.

# చిట్ ఇవ్వలేదు (మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలు, అవకతవకలపై సిబిఐతో విచారణ చేపట్టాలని నిర్ణయించిందని, ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి లేఖ కూడా రాసినట్లు మంత్రి తెలిపారు. గురువారం వెలువడిన హైకోర్టు తీర్పు సిబిఐ విచారణకు అడ్డంకి కాదని, హైకోర్టు పూర్తి తీర్పును పరిశీలించిన తరువాత తదుపరి చర్యలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయింది నిజమని, ప్రాజెక్టుకు ఎంచుకున్న స్థలం నుంచి డిజైన్లు, నిర్మాణాలు, నిర్వహణ లోపాలతో పాటు అన్ని చోట్ల అవకతవకలు జరిగాయన్నారు. వారికి నోటిసులు ఇవ్వలేదనే కారణంగా, వాళ్లపై కమిషన్ చేసిన రిమార్క్ మాత్రమే ఇన్ ఆపరేటివ్‌గా ఉంటాయని హైకోర్టు తెలిపిందని, ఇది పూర్తిగా విధానపరమైన, సాంకేతిక అంశమని మంత్రి పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా మానవ తప్పిదమని, దేశంలోనే ఇది అతి పెద్ద విధ్వంసమని, అమూల్యమైన ప్రజాధనం వృథా అయిందని, దీనికి బాధ్యులెవరో ప్రజల ముందు నిలబెట్టాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

# కదలని రథచక్రం

(మొదటి పేజీ తరువాయి)

మరికొన్ని చోట్ల ప్రజల ఇబ్బందుల దృష్ట్యా ఆర్టీసీ అద్దె బస్సులు నడుపింది. చాలా ప్రాంతాల్లో మగవారి నుంచి టికెట్ తీసుకోకుండా బస్సుల్లో ఎక్కించుకున్నారు. సమ్మెలో భాగంగా హైదరాబాద్‌లోని గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద ఆర్టీసీ జెఎసి నాయకులు నివాళులు అర్పించారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పరిష్కరించకుంటే మరో సకల జనుల సమ్మెకు సిద్ధమవుతామని జెఎసి నేతలు స్పష్టంచేశారు.

### మెట్రో రైలు, ఆటోలు, యాప్ బేస్డ్ ట్రాన్స్‌పోర్ట్‌కు ఫుల్ డిమాండ్

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10 వేల ఆర్‌టిసి బస్సులు డిపోలకే పరిమితం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో విద్యార్థులు, ఉ ద్యోగులు, సాధారణ ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ప్రతి రోజూ నగరంలో సుమారు 25 లక్షల మంది ప్రయాణికులు బస్సులలో ప్రయాణిస్తుంటారు. ఒక్క సారిగా బస్సులు నిలిచిపోవడంతో దాదాపు వారంతా మెట్రో రైళ్లు, ఇతర ప్రైవేటు రవాణా వ్యవస్థ వైపు మళ్లారు. దీంతో మెట్రో రైళ్లకు, ఆటోలకు, యాప్ బేస్డ్ వాహనాలకు ఫుల్ డిమాండ్ పెరిగింది. హైదరాబాద్ నగర వ్యాప్తంగా మెట్రోస్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. మరోవైపు ఆటోలు, ఊబర్, ర్యాపిడో వంటి ప్రైవేట్ రవాణాకు డిమాండ్ పెరిగింది.

### బస్సులు డిపోలకే పరిమితం

సమ్మె నేపథ్యంలో హైదరాబాద్ సహా అన్ని జిల్లాల్లోనూ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. కార్మికుల సమ్మెతో జూబ్లీ బస్ స్టేషన్‌లో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. పికెట్, కంటోన్మెంట్, రాణిగంజ్ డిపోలలో బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఉత్తర తెలంగాణకు వెళ్లాల్సిన బస్సు సర్వీసులు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మెదక్ డిపో ముందు బైఠాయించి సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులను పోలీసులు పక్కకు తరలించి పటాన్‌చెరుకు ఓ బస్సు పంపించడంతో కార్మికులకు, పోలీసులకు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. సంగారెడ్డిలో ఆర్టీసీ బస్సులు లేక విద్యార్థులు సమయానికి పరీక్షలకు వెళ్లలేక పోయామని చెప్పారు. కొందరు ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రులకు సైతం వెళ్లలేక పోతున్నామని వాపోతున్నారు. కాగా, ఆర్టీసీ ఉద్యోగుల సమ్మెతో మంచిర్యాల డిపో అధికారులు చర్యలు చేపట్టారు. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా కండక్టర్ లేకుండానే ప్రైవేట్ సిబ్బందితో ఆర్టీసీ బస్సుల ను నడిపిస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సమ్మె ఉద్రిక్తతల నడుమ కొనసాగింది. ఆరు డిపోల పరిధిలో విధులు బహిష్కరించిన కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్టీసీ డిపోలో జెఎసి పిలుపుతో కార్మికులు సమ్మెకు దిగారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ సమ్మె కొనసాగింది. జిల్లావ్యాప్తంగా 600 కుపైగా బస్సులు డిపోలకే పరిమితమైయ్యాయి. ఖమ్మంలో సమ్మె సంపూర్ణంగా కొనసాగింది. కార్మికులు బస్సులను నిలిపి తెల్లవారుజాము నుంచే డిపోల ఎదుట ఆందోళన చేశారు. రీజియన్‌లోని 7 డిపోలకు చెందిన 608 బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 7 డిపోల్లో బస్సులు పాక్షికంగా నడిచాయి. జిల్లాలో 180కి పైగా ఉన్న ఎలక్ట్రిక్, ప్రైవేటు బస్సులు ప్రయాణికుల్ని గమ్యస్థానాలకు చేర్చాయి. సూర్యాపేట జిల్లా కోదాడ బస్ డిపో ఎదుట కార్మికులు సమ్మెకు దిగారు.

### ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టిన ఆర్‌టిసి

టిజిఎస్‌ఆర్‌టిసిలో సమ్మె కొనసాగుతున్న నేపథ్యంలో ప్రయాణీకుల సౌకర్యార్థం ప్రత్యామ్నాయ ఏర్పాట్ల వైపు దృష్టి సారిస్తున్నామని ఆర్‌టిసి యాజమాన్యం తెలియజేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిపోలలో తాత్కాలిక పద్ధతిన పనిచేయడానికి డ్రైవర్స్, కండక్టర్ల నియామకం చేపడుతున్నట్లు యాజామాన్యం తెలిపింది.

### ప్రభుత్వం, యాజమాన్యం పరిష్కరించాల్సిన డిమాండ్స్

- ☞ ఆర్‌టిసి ఉద్యోగులకు ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి.
- ☞ ఆర్థికపరమైన అంశాలన్నిటినీ పరిష్కరించి, ప్రస్తుత సౌకర్యాలను కొనసాగిస్తూ, ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలి.
- ☞ 2017 నుండి అలవెన్సులు, ఫ్రింజ్ బెనిఫిట్స్ పెంచాలి. వేతన సవరణ బకాయిలను చెల్లించి, రిటైర్డ్ ఉద్యోగులకు 2017 వేతన సవరణ అమలు చేయాలి.
- ☞ 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్మెంట్‌తో చేయాలి. 2025 వేతన సవరణ అమలు చేస్తూ, ప్రభుత్వోద్యోగులతో సమానంగా జీతాలు ఇవ్వాలి.
- ☞ కొత్త బస్సులను సంస్థ ద్వారా కొని ఆర్‌టిసిని అభివృద్ధి పరిచి, ఆధునీకరించాలి.
- ☞ సంస్థ అప్పులను ప్రభుత్వమే టేపభుత్వమే చేసి, రాయితీలకు, సంస్థ అభివృద్ధికి ప్రతియేటా బడ్జెట్‌లో 3 శాతం కేటాయించాలి.
- ☞ విద్యుత్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్‌టిసికి ఇవ్వాలి. ఎలక్ట్రిక్ బస్సులకు సరిపడు కొత్త డిపోలను ప్రభుత్వ స్థలాలలో ఏర్పాటు చేయాలి. ఆర్‌టిసి స్థలాలను ప్రైవేట్ ఈవి బస్సులకు ఇవ్వరాదు.
- ☞ యాజమాన్యం వాడుకున్న సిసిఎస్, ఎస్‌ఆర్‌బిఎస్, పిఎఫ్ నిధులను వెంటనే విడుదల చేస్తూ, సిసిఎస్‌లో పాలకమండలి ఎన్నికలు నిర్వహించాలి.
- ☞ మహాలక్ష్మి పథకంలో జీరో టికెట్ బదులు మహిళలకు టికెట్ లెస్ స్మార్ట్ కార్డు ఇవ్వాలి. రద్దీకనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలి. ఈ స్కీమ్‌లో జరుగుతున్న సి అండ్ టి కేసులలో అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలి.
- ☞ మహాలక్ష్మి పథకం కింద ప్రభుత్వం ఇవ్వవలసిన డబ్బులు రూ. 400 కోట్లు ప్రతినెల కోత విధించకుండా చెల్లించాలి. పాత బకాయిలు రూ. 2500 కోట్లు వెంటనే ఆర్‌టిసికి ప్రభుత్వం చెల్లించాలి.
- ☞ బ్రెడ్‌విన్నర్, మెడికల్ ఇన్వాలిడేషన్ ఉద్యోగుల కుటుంబాలకు ఇచ్చే ఉద్యోగాలు రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలి. ప్రస్తుతం కన్సాలిడేటెడ్ కింద పనిచేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి. ప్రభుత్వ జిఓ ఎం.ఎస్ నెం.30, తేది 08072024 ప్రకారం వయోపరిమితిని 44 సంవత్సరాలకు పెంచాలి. ఈ స్కీమ్‌లో జూనియర్ అసిస్టెంట్, అటెండర్ వంటి పోస్టులను కూడా ఇవ్వాలి.
- ☞ అన్ని కేటగిరీలలో ఖాళీలను భర్తీ చేసి అర్హులైనవారికి ప్రమోషన్లు ఇవ్వాలి.
- ☞ ప్రతి కార్మికునికి 21 రోజుల హాజరుతో ఇన్సెంటివ్ ఇవ్వాలి. బస్‌బాడీ బిల్డింగ్‌తో పాటు మిగిలిన వర్క్ షాప్‌లను బలోపేతం చేయాలి. ప్రొడక్షన్ యూనిట్లలో 2013 నుండి రావలసిన మ్యాన్ అవర్ రేట్‌ను అమలు చేయాలి.
- ☞ తార్నాక హాస్పిటల్‌లో అన్ని విభాగాలలో సిబ్బందిని రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలి. రోగులతో పాటు వారి వెంట వస్తున్న అటెండెంట్లకు భోజన, వసతి సౌకర్యం కల్పించాలి.
- ☞ ఆర్‌టిసి ఉద్యోగులకు తార్నాక హాస్పిటల్‌లో మెరుగైన వైద్య సౌకర్యం కల్పిస్తూ, ఉద్యోగి ఫ్యామిలీతో పాటు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో వారి తల్లి తండ్రులకు కూడా వైద్య సౌకర్యం కల్పించాలి.
- ☞ సంస్థలో రిటైరైన ఉద్యోగులకు సరిపడా మందులు సరఫరా చేయాలి. వైద్య పరీక్షలకయ్యే ఖర్చు యాజమాన్యమే భరించాలి.
- ☞ రిటైరైన ఉద్యోగులకు రావలసిన అన్ని బకాయిలను వెంటనే చెల్లించాలి. రిటైర్ కాబోతున్న ఉద్యోగులకు అదేరోజు అన్ని సెటిల్‌మెంట్ మొత్తాలను చెల్లించాలి.
- ☞ అకౌంట్స్ విభాగంలో సెంట్రలైజేషన్ విధానం రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలి.
- ☞ అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న రిటైర్డ్ అధికారులు, సూపర్ వైజర్లను తీసివేసి వారి స్థానంలో ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలి.
- ☞ ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో డ్రైవర్, కండక్టర్, మెకానిక్‌ల నియామకాలు మానుకోవాలి. ఆర్‌టిసి సంస్థ ద్వారానే నియామకాలు చేపట్టాలి.
- ☞ ఉద్యోగులకు 300 ఎరన్డ్ లీవులు దాటినచో ఆ లీవులను ఆ ఉద్యోగి రిటైర్ అయ్యే లోపు ఎప్పుడైనా వాడుకునే అవకాశం కల్పించాలి.
- ☞ అన్ని యూనిట్లలో మహిళలతో పాటు పురుషులకు కూడా అన్ని వసతులతో పాటు త్రాగునీరు, వాహనాల పార్కింగ్‌కు సరిపడా షెడ్స్ నిర్మించాలి.
- ☞ పాత్త రెగ్యులేషన్స్ సమూలంగా మార్చి డ్రైవర్ కండక్టర్, మెయిన్టెనెన్స్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి.
- ☞ అక్రమ సస్పెన్షన్, రిమూవల్ అయినవారిని, అప్పీల్ రిజెక్ట్ అయినవారిని విధులలోకి తీసుకోవాలి. ఈ ప్రక్రియ ఇంకా వేగవంతంగా జరగాలి.
- ☞ జూనియర్ అసిస్టెంట్ టెస్ట్ పాస్ అయి ఉన్నవారికి పోస్టింగ్ ఇవ్వాలి. మిగిలిన ఖాళీలకు డిపార్టుమెంట్ టెస్టులు నిర్వహించి భర్తీ చేయాలి.
- ☞ హయ్యర్ పెన్షన్ దరఖాస్తులు రిజెక్ట్ అయినవారికి మరొక అవకాశం ఇవ్వాలి. డిమాండ్ నోటీసులు రానివారందరికీ ఇపిఎఫ్ నుండి డిమాండ్ నోటీసులు ఇప్పించాలి.
- ☞ 2019వ సంవత్సరం సమ్మెకాలంలో ఉద్యోగులపై నమోదు చేసిన పోలీస్ కేసులను ఎత్తి వేయాలి.
- ☞ అద్దె బస్సులతో పాటు అద్దె బస్సులలో పని చేస్తున్న సిబ్బందిని ఆర్‌టిసి సంస్థ విలీనం చేసుకోవాలి.
- ☞ ఎంటిడబ్ల్యు యాక్ట్ ప్రకారం 8 గంటల పనిదినాలు (సిటీ సర్వీసులలో 7 గంటలు) అమలు చేసి మహిళా కండక్టర్లకు రాత్రి 8 గంటల లోపు పూర్తయ్యేలా డ్యూటీలు ఇవ్వాలి. ప్రతి మహిళా ఉద్యోగికి నెలకు 3 రోజులు సెలవులు మంజూరు చేయాలి.
- ☞ టిజిఎస్‌ఆర్‌టిసిలో పని చేస్తున్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారిని ఎపిఎస్‌ఆర్‌టిసికి బదిలీ చేయాలి.
- ☞ బ్రీత్ ఎనలైజర్ టెస్ట్‌తో ఆల్కహాల్ తీసుకున్నట్లు రిజల్ట్ చూపితే సదరు డ్రైవర్ ఆక్షేపణ చెప్పినచో మరో బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించి నిర్ధారించాలి. అయినా సరిగా నిర్ధారణ కానిచో బ్లడ్ శాంపిలు పరీక్షకు పంపించి సరియైన నిర్ధారణ చేయాలి.
- ☞ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ బస్సులను రద్దుచేసి, ఇతర జోన్లకు ఉద్యోగులను బదిలీ చేసే ఉత్తర్వులను రద్దు చేయాలి.

## లెనిన్‌కు సిపిఐ నాయకులు ఘన నివాళి



ప్రప్రథమ సోషలిస్ట్ రాజ్య నిర్మాత, అక్టోబర్ విప్లవ మహా నాయకుడు వి.ఐ.లెనిన్ 156వ జయంతి సందర్భంగా బుధవారం సిపిఐ కార్యాలయం మఖ్దూంభవన్‌లో ఆయన చిత్రపటానికి సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ.టి. నరసింహ, ఎఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రి శ్రీమన్, సిపిఐ రాష్ట్ర కార్యాలయం కార్యదర్శి గోవింద్, బోయ శ్రీరాములు, బోడ అంజయ్య, నరసింహ, విజయ్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

# ఆర్‌టిసి కార్మికుల సమ్మె న్యాయబద్ధమైనది

### సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌టిసికార్మికులు చేపట్టిన సమ్మె న్యాయబద్ధమైనదని సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం తెలిపారు. ఆర్‌టిసి కార్మికుల సమస్యలు సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉండడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన కోరారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం, ఉద్యోగ భద్రత, వేతన సవరణ, ఖాళీ పోస్టుల భర్తీ, కార్మికులకు సంబంధించిన సంక్షేమ అంశాలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించడంలో ఆర్‌టిసి కార్మికులు కీల క పాత్ర పోషిస్తున్నారని, కరోనా కాలంలో కూడా ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన కార్మికుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని పేర్కొన్నారు. కార్మికుల ప్రజాస్వామ్య బద్ధంగా చేపట్టిన సమ్మెను అణిచివేయడానికి ప్రయత్నించకుండ చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి సూచించారు. సిపిఐ ఎల్లప్పుడూ కార్మిక వర్గాల పక్షాన నిలుస్తుందని, ఆర్‌టిసి కార్మికుల న్యాయమైన పోరాటానికి పూర్తి మద్దతు కొనసాగిస్తామని నెల్లికంటి సత్యం స్పష్టం చేశారు.

# పోలీసుల పహారాతో బస్సులు నడపొద్దు

**తక్షణమే ఆర్‌టిసి కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించాలి : తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు డిమాండ్**



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** తమ న్యాయమైన డిమాండ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న ఆర్‌టిసి కార్మికులకు సిపిఐ మద్దతు తెలుపుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పోలీసుల పహారాలో బస్సులు నడపాలని యాజమాన్యం ప్రయత్నిస్తుంటే ఆర్‌టిసి కార్మికులతో కలిసి సిపిఐ ఆధ్వర్యంలో బస్సులను అడ్డుకోవడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంటనే డిమాండ్లను ఒప్పుకొని కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గత బిఆర్‌ఎస్ హయాంలో సమ్మె చేస్తున్న కార్మికులను అణగదొక్కాలని చూస్తే బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి ఏగతి పట్టిందో గమనించాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా అద్దెకు డ్రైవర్లను తీసుకువచ్చి బస్సులను నడపాలని ప్రభుత్వం చూస్తోందని, కొన్ని ప్రాంతాలలో బస్సులు నడపడం అనుభవం లేని ఆర్‌టిసి డ్రైవర్లను ఉపయోగించడం ద్వారా కరీంనగర్ తదితర ప్రాంతాల్లో యాక్సిడెంట్లు అయ్యాయని ఇది ప్రభుత్వం గమనించాలన్నారు. ఇప్పటికైనా ఆర్‌టిసి కార్మికుల డిమాండ్లను ఒప్పుకొని సమ్మె విరమించేలా చూడాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆర్‌టిసి కార్మికులకు మద్దతుగా సిపిఐ ఎఐటియుసి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రంలో బస్ డిపోల దగ్గర పాల్గొని ఆర్‌టిసి సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారధి, సహాయ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్, పెరుగు కుమార్, దేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వరి పల్లి వెంకన్న, వెలుగు శ్రావణ్, చొప్పరి శేఖర్, ఆబోతు అశోక్, రాగం మల్లయ్య, జంపాల వెంకన్న, బాలాజీ, కూన సత్యం, బోళ్ల భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

### ఆర్‌టిసి సమ్మెపై ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలి

ఆర్‌టిసి కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని, ఈ విషయంలో సమ్మెపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకోవాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మహబూబాబాద్ సిపిఐ జిల్లా సమితి సమావేశం కట్టబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక వీరభవన్‌లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఆర్‌టిసి కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆర్‌టిసి కార్మిక, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరారు. ఎన్నికల హామీమేరకు ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని, ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆగిపోయిన రెండు వేతన సవరణలను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఆర్‌టిసి ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బస్సులను తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. కార్మికుల ఐక్య పోరాటంతోనే హక్కుల సాధన సాధ్యం అని, సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ప్రైవేటు డ్రైవర్ల ప్రయోగం ప్రజల ప్రాణాలతో చెలగాటమేనని, సమ్మెను అణచివేసేందుకు ప్రయాణికుల ప్రాణాలను పణంగా పెడుతున్న ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలన్నారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం, ఉద్యోగ భద్రత, వేతన సవరణ, ఖాళీ పోస్టుల భర్తీ, కార్మికులకు సంబంధించిన సంక్షేమం, గత ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఆర్‌టిసి కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, సహాయ కార్యదర్శులు బి అజయ్ సారథి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, నాయకులు పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి ,వరిపల్లి వెంకన్న, నెల్లూరు నాగేశ్వరరావు,చొప్పరి శేఖర్, తండ సందీప్ , జంపాల వెంకన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# గిగ్ వర్కర్ల సంక్షేమానికి ప్రభుత్వం అండ



### మరణించిన గిగ్ వర్కర్ల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా
### మంత్రి జి.వివేక్ వెంకటస్వామి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్కర్ల కుటుంబ సభ్యులకు కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి ఎక్స్‌గ్రేషియా చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్‌ఎఫ్) ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. గిగ్ వర్కర్లు లోకుర్తి నరేష్, జి. శ్యామ్ సుందర్, అహ్మద్ బిన్ అబ్దుల్ ఖాదర్ కుటుంబ సభ్యులకు మంత్రి స్వయంగా చెక్కులు అందజేశారు. సెక్రటేరియట్‌లోని తన ఛాంబర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులతో మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం గిగ్ వర్కర్లకు అండగా నిలుస్తూ అసెంబ్లీలో గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ చట్టాన్ని ఆమోదించిందని తెలిపారు. గిగ్ వర్కర్లకు ఇలాంటి రక్షణ, భద్రతా వలయం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ దాన కిషోర్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ ఇ.గంగాధర్, గిగ్ వర్కర్ల యూనియన్ నాయకుడు సలావుద్దీన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందించడంతో పాటు తమకు అండగా నిలిచిన సిఎం రేవంత్ రెడ్డికి, మంత్రి వివేక్ కృతజ్ఞతలు తెలిపారు.

### రేర్ ఎర్త్ ఖనిజాల అన్వేషణ వేగవంతం చేయాలి

భారతదేశంలో రేర్ ఎర్త్ ఖనిజాలను గుర్తించడం, అన్వేషించడం, సమర్థంగా వినియోగించడం అత్యవసరమని కార్మిక, ఉపాధి, గనుల మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి అన్నారు. మిడిల్ ఈస్ట్‌లో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులు, హోర్ముజ్ సముద్ర మార్గం మూసివేత వంటి పరిణామాలు భారత్ వంటి దేశాలను ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వైపు దృష్టి సారించాల్సిన పరిస్థితిని తెచ్చాయని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఇఎస్‌సిఐ) ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన రేర్ ఎర్త్ ఖనిజాలు ఎలక్ట్రిక్ వాహనాలు జాతీయ సదస్సులో మంత్రి ప్రసంగిస్తూ రేర్ ఎర్త్ ఖనిజాల విషయంలో భారత్ తగినంతగా పరిశోధన చేయడం లేదని ఆ యన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా జరుగుతున్న సాంకేతిక మార్పుల్లో రేర్ ఎర్త్ ఖనిజాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. భారత్ హోర్ముజ్ మార్గం ద్వారా సుమారు 50 శాతం చమురు, 80 శాతం ఎల్‌పిజి దిగుమతి చేసుకుంటోందని మంత్రి చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 100 డాలర్లకు చేరుకుందని, ఇది 8085 డాలర్ల వద్ద స్థిరపడే అవకాశముందని తెలిపారు. పస్తుతం భారత్ వద్ద 700 బిలియన్ డాలర్ల నిల్వలు ఉన్నప్పటికీ, ఇటువంటి సంక్షోభాల వల్ల అవి తగ్గిపోవచ్చని ఆయన పేర్కొన్నారు. అందువల్ల కొత్త సాంకేతికతలను స్వీకరించడం అవసరమని, ఎలక్ట్రిక్ వాహనాలు ఆ దిశలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ సాంకేతికతలను కొనసాగించేందుకు రేర్ ఎర్త్ ఖనిజాలు అత్యంత ముఖ్యమని, ఈ రంగంలో భారత్ మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సదస్సు ద్వారా రేర్ ఎర్త్ ఖనిజాలు, ఎలక్ట్రిక్ వాహనాలపై అవగాహన పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు

- వెల్‌నెస్ ఆస్పత్రి జర్నలిస్టులకు ఉచిత హెల్త్ కార్డులు జారీ అభినందనీయం
- ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అర్హత గల జర్నలిస్టులకు వర్తించేలా అక్రిడిటేషన్ కార్డులు
- మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఏ ఒక్క వర్కింగ్ జర్నలిస్ట్‌కు, అర్హత గల జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డు రాకుండా ఉండకూడదని అర్హులందరికీ అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వెల్‌నెస్ ఆస్పత్రి యాజమాన్యం జర్నలిస్టులకు ఉచిత హెల్త్ కార్డులు జారీ చేయటం అభినందనీయమన్నారు. ఒక ప్రైవేట్ ఆస్పత్రి నుంచి ఉచితంగా జర్నలిస్టులకు కార్డులు అందిస్తున్నారంటే మొదట ఊహించలేదు. వెల్‌నెస్ వారికి అభినందనలు తెలుపుతున్నామన్నారు. బుధవారం నగరంలోని న్యూఅంబేద్కర్ భవన్‌లో వెల్‌నెస్ ఆస్పత్రి యాజమాన్యం వెల్‌నెస్ ఎండి అసద్, ఉపాధ్యక్షులు భార్గవ్, ప్రెస్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ రాష్ట్ర చైర్‌పర్సన్ డాక్టర్ కవితారెడ్డి, డిపిఆర్‌ఒ పద్మశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టుల ఆరోగ్యానికి భద్రత కల్పిస్తూ వెల్‌నెస్ హాస్పిటల్ తీసుకున్న నిర్ణయం గొప్పదన్నారు. మాజీ సిఎం రాజశేఖర్‌రెడ్డికి వర్కింగ్ జర్నలిస్టులకు వైద్యసాయం కల్పించాలని కోరినప్పుడు రెండు లక్షల వరకు యునైటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీతో ఇన్సూరెన్స్ చేయించారన్నారు. అందులో 1/3 జర్నలిస్టులు కట్టాలని, 2/3 ప్రభుత్వం భరించిందన్నారు. ఆరోగ్యశ్రీ పేదలకు వర్తించేలా ఉండేదని వర్కింగ్ జర్నలిస్టులకు కూడా రాజశేఖర్‌రెడ్డి ఇవ్వటం జరిగిందన్నారు. కెసిఆర్ హయాంలో రెండేళ్లు కార్డులు పని చేశాయని, ప్రభుత్వం ఆస్పత్రులకు చెల్లింపులు చేయకపోవటంతో వైద్యసేవలందించలేకపోయారన్నారు. తాను చైర్మన్‌గా ఎన్నికైన తర్వాత ప్రభుత్వం ద్వారా బకాయిలు చెల్లించి కార్డులు పని చేసేలా చేశామన్నారు. ప్రభుత్వాలు ఉచిత విద్య, వైద్యం ప్రజలకు అందించాలని పేద ప్రజలకు కావల్సిన విద్య, వైద్యం, ఇల్లు అందనంత కాలం దేశం అభివృద్ధి జరగదన్నారు. రెండు మూడు రోజుల్లో ఇళ్ల స్థలాల కోసం రెవెన్యూ మంత్రితో సమావేశముందని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతామన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే జారీ చేయనున్న అక్రిడిటేషన్ కార్డులు ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందరికి వర్తించేలా కార్డులు రూపొందిస్తున్నామన్నారు. మంచి చెడును గుర్తించి ముందుకెళ్లకపోతే సమాజంతో పాటు మనమే నష్టపోతామని పని చేసే వర్కింగ్ జర్నలిస్టులకు సంక్షేమ ఫలాలు అందాలంటే అర్హులకు మాత్రమే కార్డులు అందేలా చూడాలన్నారు. వార్తలు, కథనాలతో ప్రజల్లో విశ్వాసం కలిగించడం గొప్ప విషయమని, జర్నలిజాన్ని రక్షించుకుందామన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ రాష్ట్ర చైర్‌పర్సన్ డాక్టర్ కవితారెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే జర్నలిస్టులు ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. వెల్‌నెస్ హాస్పిటల్ ఎండి అసద్ మాట్లాడుతూ 2018లో అమీర్‌పేట్‌లో ప్రారంభమైన వెల్‌నెస్ సేవలు నేడు 7 బ్రాంచ్‌లు పూర్తి చేసుకుని 8వ బ్రాంచ్ ప్రారంభించనున్నామన్నారు. జర్నలిస్టు సోదరులు కలిసినప్పుడు ఏదైనా చేయాలని ఆలోచించామని ఈ ఉచిత హెల్త్ కార్డులతో జర్నలిస్టుల కుటుంబాలకు అత్యాధునిక చికిత్సలు పూర్తి ఉచితంగా అందుతాయన్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పంచరెడ్డి శ్రీకాంత్, వాగ్మారే సుభాష్ మాట్లాడుతూ వెల్‌నెస్ సహకారంతో నగర జర్నలిస్టులకు ఉచిత హెల్త్ కార్డులు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్ధానాన్ని నిలబెట్టుకుంటూ రాష్ట్రంలోనే మొదటిసారిగా నిజామాబాద్‌లో ఈ హెల్త్ కార్డుల పంపిణీ చేయటం, వెల్‌నెస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో కోశాధికారి రాజ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజు, ఉపాధ్యక్షులు సంగీత, నగర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఆధారాలను సమర్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**ప్రజాపక్షం /హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పి.సి ఘోష్ కమిషన్ నివేదికకు సంబంధించి బుధవారం హైకోర్టు ఇచ్చిన తీర్పు, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యా న్ని మరోసారి బట్టబయలు చేసిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగినట్లు ఆధారాలు ఉన్నప్పటికీ.. వాటిని చట్టపరంగా సమర్థవంతంగా కోర్టు ముం దు ప్రవేశపెట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన పేర్కొన్నారు. చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా తగిన ఆధారాలను సమర్పించలేకపోవడంతో కమిషన్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యల విషయంలో కోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వ నిర్లక్ష్యానికి, అసమర్థతకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని మరోసారి ని రూపితమైందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మాజీ సిఎం కె. చంద్రశేఖరరావుతో పాటు ఆయన కుటుంబ స భ్యులు, మంత్రులు, బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఏలు చేసిన అవినీతిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి పెద్ద పెద్ద హామీలు ఇచ్చారన్నారు. కానీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తికావొస్తున్నా.. ఏ ఒక్క అవినీతి, అవకతవకలపై సమగ్ర దర్యాప్తు చేపట్టలేదని, చర్యలు తీసుకోలేదని తెలిపారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో.. రాహుల్ గాంధీ, సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ కుట్రలు కూలిపోయాయ్

### బిఆర్‌ఎస్ కార్యనిర్వాహ క అధ్యక్షుడు కె.తారక రామారావు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేసిన అన్ని కుట్రలకు హైకోర్టు ఇచ్చిన తీర్పుతో ముగింపు పడిందని బిఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు అన్నారు. కాళేశ్వరాన్ని 'కూలేశ్వరం' అంటూ పిట్టల దొరల మాదిరి అడ్డగోలుగా అబద్ధపు ప్రచారాలు చేసిన కాంగ్రెస్ పార్టీ నేతలకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టు చెంప చెల్లుమనిపించే తీర్పు ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో గురువారం కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ కూలింది కాళేశ్వరం కాదని, కాంగ్రెస్ పార్టీ గారడీ మాటలు, కాంగ్రెస్ పార్టీ చేసిన కుట్రలు కూలిపోయాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి జస్టిస్ పిసి.ఘోష్ కమిషన్ నివేదిక కాదని, టిపిసిసి నివేదిక అని ఎప్పటి నుంచో చెబుతున్నామని ఆయన పేర్కొన్నారు. అబద్ధాలతో అద్భుతాల నిజాన్ని చాలా కాలం దాచలేరని, కాళేశ్వరం మహాత్యాన్ని కూడా కనిపించకుండా చేయలేరని మళ్లీ తేలిపోయిందని, అంతిమ విజయం సత్యానిదే అని రుజువైందన్నారు. తెలంగాణ సాగునీటి పైన, రైతాంగ భవిష్యత్తు పైన కాంగ్రెస్, బిజెపిలు కలిసి ఆడిన కుట్రకు హైకోర్టు ఇచ్చిన తీర్పుతో సమాధానం దొరికిందని కెటిఆర్ పేర్కొన్నారు. ఇది ముమ్మాటికీ తెలంగాణ ప్రజలు, తెలంగాణ రైతాంగ విజయమన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు మాని కాళేశ్వరం ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకువచ్చేలా ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు.

### రేవంత్‌రెడ్డి హైబ్రిడ్ ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్‌డిఎ భాగస్వామిలా మారిపోయారని కెటిఆర్ ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ఒక 'హైబ్రిడ్ ముఖ్యమంత్రి' అని ఎద్దేవా చేశారు. పొద్దున కాంగ్రెస్ పాట పాడుతూ, సాయంత్రం బిజెపితో కలిసిపోతున్నారని, ఏనాటికైనా కాంగ్రెస్‌ను 15 కిలోమీటర్ల లోపల బొందపెట్టి, ఆ పార్టీ మళ్ళీ కోలుకోకుండా చేసి చివరకు ఆయన బిజెపిలో చేరడం ఖాయమన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి 'అఫ్జల్ కసబ్' వంటి తీవ్రవాది అని విమర్శించారు. కసబ్ ఏ విధంగా అయితే కెమెరాలకు దొరికిపోయాడో, రేవంత్ రెడ్డి కూడా కెమెరాల సాక్ష్యంగా దొరికిపోయిన 'ఓటుకు నోటు' దొంగ అన్నారు. అయినా అలాంటి కేసును బిజెపి పట్టించుకోవడం లేదు అన్నారు.

### బిజెపి-కాంగ్రెస్‌ది ఫెవికాల్ బంధం

తెలంగాణలో కాంగ్రెస్, బిజెపిలు కలిసి పనిచేస్తున్నాయని, వారిది 'ఫెవికాల్ బంధం' అని కెటిఆర్ కాంగ్రెస్ పెద్దలకు మూటలు అందుతున్నాయని ఆరోపిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆ మూటలను పట్టుకోవాల్సిన బాధ్యత కేంద్ర హోంమంత్రిగా ఆయనది కాదా అని కెటిఆర్ ప్రశ్నించారు. ఇప్పటికైనా బండి సంజయ్ కరీంనగర్ గల్లీలలో కార్పొరేటర్‌లా మాట్లాడటం మానుకుని తాను ఒక కేంద్ర మంత్రిని అనే విషయాన్ని గుర్తించుకుని తన పదవికి తగ్గట్టుగా వ్యవహరించాలని కెటిఆర్ హితవు పలికారు. అమృత్ పథకం నుండి సింగరేణి వరకు ప్రతి విషయంలో స్కామ్ జరుగుతుంటే, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మౌనంగా ఉంటూ కాంగ్రెస్ మంత్రులతో కలిసి తిరుగుతున్నారని కెటిఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఆర్‌టిసి కార్మికుల సమ్మెకు బిఆర్‌ఎస్ నైతిక మద్దతు తెలుపుతుందని కెటిఆర్ ప్రకటించారు. ఆర్‌టిసి కార్మికులు అడుగుతున్న ప్రతి డిమాండ్ న్యాయమైనదేనని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## పర్యాటక శాఖ డైరెక్టర్‌గా లక్ష్మణ్ రంజిత్ నాయక్ బాధ్యతలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పర్యాటక శాఖ డైరెక్టర్‌గా లక్ష్మ ణ్ రంజిత్ నాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఆయన తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేశారు. అక్కడ ఆయనకు ఈకోటూరిజం, పర్యాటక అభివృద్ధి కార్యక్రమాల్లో విస్తృత అనుభవం లభించింది. పదవి స్వీకరించిన అనంతరం లక్ష్మ ణ్ రంజిత్ నాయక్ పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి, సందర్శకులకు సౌకర్యాలు మెరుగుపరచడం, స్థిరమైన పర్యాటక కార్యక్రమాలను అభివృద్ధి చేయడం, రాష్ట్రంలోని సాంస్కృతిక, సహజ వారసత్వాన్ని ప్రదర్శించడం పట్ల తన నిబద్ధతను వ్యక్తం చేశారు.

**మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్**

**NIT No.** 03/DB/EE-II/Bowenpally Circle/MMC/2026-27, తేది: 21.04.2026, **పని పేరు:** మారేడ్‌పల్లి ఆటస్థలం, షెనోయా నర్సింగ్ హోమ్ ఎదురుగా, 2026 కొరకు వార్షిక వేసవి కోచింగ్ శిబిరం మరియు స్పోర్ట్స్ క్విజ్ ఏర్పాట్లు (లాజిస్టిక్ అవసరం) - 1 పని., **అంచనా విలువ :** రూ.5.90 లక్షలు, **ప్రారంభ తేదీ & సమయం:** 22.04.2026న మ.12.00గం.లకు, **బిడ్ స్వీకరణకు ఆఖరి తేదీ & సమయం:** 27.04.2026న మ.12.00గం.ల వరకు, ఇఇ **పేరు & చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, బోయిన్‌పల్లి సర్కిల్-3, ఎంఎంసి. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ www.eprocurement.gov.inలో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, బోయిన్‌పల్లి సర్కిల్-3, ఎంఎంసి.

DIPR R.O. No. : 1225-PP/CL/ADVT/2026-27, Date: 22-04-2026

**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**

**NIT No.** 04, **పని పేరు:** జిహెచ్‌ఎంసి పరిధిలోని రాజేంద్రనగర్ నుండి అత్తాపూర్ సర్కిల్ వరకు లాజిస్టిక్స్ ఏర్పాట్లను కల్పించే రెండు పనుల నిమిత్తం., **అంచనా విలువ / ఇసివి :** రూ.8.95 లక్షలు, **డౌన్‌లోడింగ్ ప్రారంభ తేదీ & సమయం:** 22.04.2026న సా.4.30గం.లకు, **బిడ్ స్వీకరణకు ఆఖరి తేదీ & సమయం:** 25.04.2026న సా.4.40గం.ల వరకు, ఇఇ/ఎస్‌ఇ **పేరు & చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రాజేంద్రనగర్, జిహెచ్‌ఎంసి. సెల్ నెం. 9989930608, ఇ-మెయిల్ ఐడి: eec11.ghmc2@gmail.com

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రాజేంద్రనగర్, జిహెచ్‌ఎంసి.

DIPR R.O. No. : 1258-PP/CL/ADVT/2026-27, Date: 22-04-2026

**HYDERABAD GROWTH CORRIDOR LIMITED**
HGCL Building, 2nd Floor, Khajaguda Road, Adjacent to ORR, Nanakramguda, Hyderabad - 500104. e-mail: cgmhgcl@gmail.com

168/HGCL/CGM(T)/DGM(T)/2024-25 **ప్రకటన** తేది: 22.04.2026

రంగారెడ్డి జిల్లాలో 87.6670 హెక్టార్ల అటవీ భూమి మళ్లింపుకు సంబంధించి స్టేజ్-I (సూత్రప్రాయ) అనుమతిని భారత ప్రభుత్వం, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (MoEF&CC) వారు FP/TG/Road/505580/2024, తేది: 20.03.2026 ద్వారా మంజూరు చేశారు. ఈ అనుమతి రావిర్యాల్ (టాటా ఇంటర్‌చేంజ్) వద్ద ఉన్న ఔటర్ రింగ్ రోడ్ ఇంటర్‌చేంజ్ నుండి అమన్‌గల్ (రతన్ టాటా రోడ్) వద్ద ప్రాంతీయ రింగ్ రోడ్ వరకు గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్ నిర్మాణం" పనుల కోసం హెచ్‌ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ గారి అనుకూలంగా జారీ చేయబడింది. మరిన్ని వివరాల కోసం అటవీ శాఖ వెబ్‌సైట్‌ను సందర్శించండి: http://parivesh.nic.in/

Sd/- Chief General Manager (T) HGCL

DIPR R.O. No. : 1261-PP/CL/ADVT/2026-27, Date: 22-04-2026

**పురపాలక సంఘం కార్యాలయము: దేవరకొండ, జిల్లా : నల్లగొండ**

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

లేఖ.నం: యం.సి.డి.వి.కె/ఇ1/01/2026-27 తేది: 22.04.2026

పురపాలక సంఘం దేవరకొండ ఇంజనీరింగ్ విభాగము - దేవరకొండ పురపాలక సంఘము నందు 1-20 వార్డులలో ఉన్న వరద నీటి కలువలను డిసిల్టింగ్ చేయుటకు MGF 2025-26, నిధుల నుండి చేయవలసిన (02) పనులకు గాను (రూ.9.00 లక్షలు)" అత్యవసరముగా ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా దిగువ తెలిపిన తేదీల ప్రకారం టెండర్లు స్వీకరించుటకు టెండర్లు 3rd Call పిలవబడుచున్నవి.

| | |
|---|---|
| N.I.T.No | : 1) MCDVK/E1/NIT/01/1st to 2nd/MGF/2026-27. |
| 1. బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు తేది | : తేది: 23.04.2026 ఉదయం గం. 11.00 నుండి. |
| 2. బిడ్ డాక్యుమెంట్ సబ్మిట్ చివరి తేది | : తేది: 25.04.2026 మధ్యాహ్నం గం. 4.30 వరకు. |

టెండరు నోటీసు వివరములకై https://tender.telangana.gov.in ద్వారా తెలుసుకోగలరు. ఇతర వివరములకు కార్యాలయ పనివేళలో ఇంజనీరింగ్ విభాగము నందు సంప్రదించగలరు. మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ ఇంజనీర్ పురపాలక సంఘం దేవరకొండ గారి సెల్ నెం: 9618455155, 9618455244.

సం/- మున్సిపల్ కమీషనర్, పురపాలక సంఘం, దేవరకొండ.

DIPR R.O. No. : 1198-PP/CL/ADVT/2026-27, Date: 22-04-2026

# కంపెనీలకు కేటాయించిన భూ సేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలి

### అధికారులకు సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



ప్రజాపక్షం/హైదరాబాద్ : దావోస్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా ఎంఒయు జరిగిన కంపెనీలకు వివిధ ప్రాంతాల్లో కేటాయించాల్సిన భూములకు సంబంధించి పెండింగ్ భూసేకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పెట్టుబడులకు సంబంధించి దావోస్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పలు కంపెనీలతో జరిగిన ఎంఒయుల పురోగతిపై బుధవారం సిఎం రేవంత్‌రెడ్డి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో పెట్టుబడులకు సంబంధించి ఇప్పటి వరకు గ్రౌండైన కంపెనీలు, పెండింగ్ వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఫ్యూచర్ సిటీతో పాటు వివిధ ప్రాంతాల్లో సంస్థలకు ప్రాధాన్యతల వారీగా కేటాయించాల్సిన భూ వివరాలను అధికారులు సిఎంకు తెలిపారు.ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎంఒయులు కుదుర్చుకున్న కంపెనీలకు కల్పించాల్సిన సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలకు సంబంధించి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. డేటా సెంటర్లకు అవసరమైన నీటిని ఎస్‌టిపిల ద్వారా శుద్ధి చేసిన నీటిని వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలను మూడు కేటగిరీలుగా విభజించి పేరున్న బ్రాండ్ సంస్థలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగాఎంఓయు లు కుదుర్చుకున్న సంస్థలు తమ కార్యకలాపాలు మొదలు పెట్టేలా చూడాలని, ఇందుకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని అధికారులను సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## ఎన్‌డిఎస్‌ఎ చైర్మన్ మేడిగడ్డ బ్యారేజీ పర్యటన పూర్తిగా అధికారికం

### నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్

ప్రజాపక్షం/హైదరాబాద్ : జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ (ఎన్‌డిఎస్‌ఎ) చైర్మన్ అనిల్ జైన్ సోమవారం చేసిన మేడిగడ్డ బ్యారేజీ పర్యటన పూర్తిగా అధికారికమైందని, దీనికి ఎలాంటి రాజకీయ ఉద్దేశాలు లేవని నీటిపారుదల శాఖ కార్యదర్శి ఇ.శ్రీధర్ స్పష్టం చేశారు.కాళేశ్వరంపై కొనసాగుతున్న దర్యాప్తుల పురోగతిని సమీక్షించడంతో పాటు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న బృందాలకు సాంకేతిక మార్గదర్శకత్వం అందించడానికి మాత్రమే చైర్మన్ మేడిగడ్డను సందర్శించారని ఓ ప్రకటనలో తెలిపారు.'నిర్ణీత ప్రమాణాలు, ఉత్తమ ఇంజనీరింగ్ పద్ధతులకు అనుగుణంగా దర్యాప్తు. తదుపరి పునరుద్ధరణ ప్రణాళికలు జరుగుతున్నాయని నిర్ధారించే లక్ష్యంతో, ఎన్‌డిఎస్‌ఎ యొక్క చట్టబద్ధమైన,సాంకేతిక పర్యవేక్షణ విధులను నిర్వర్తించడంలో భాగంగానే ఈ పర్యటన జరిగిందని శ్రీధర్ వెల్లడించారు. దేశంలో డ్యామ్ భద్రతకు అత్యున్నత చట్టబద్ధమైన సంస్థ అయిన ఎన్‌డిఎస్‌ఎ, మేడిగడ్డ బ్యారేజీలోని బ్లాక్ 7లో పిల్లర్ 20 కుంగిపోయిన ఘటన తర్వాత బ్యారేజీలను తనిఖీ చేసి తన నివేదికను సమర్పించడంతో పాటు పునరుద్ధరణ డిజైన్‌లను ఖరారు చేయడానికి ప్రాతిపదికగా సమగ్ర పరిశోధనలు భౌతిక నమూనా అధ్యయనాలు చేయాలని ఆ నివేదిక సిఫార్సు చేసిందన్నారు. కొనసాగుతున్న ఈ సాంకేతిక ప్రక్రియలో భాగంగానే ఎన్‌డిఎస్‌ఎ చైర్మన్ క్షేత్రస్థాయి పర్యటన చేశారన్నారు. ఇదేక్రమంలో ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి క్షేత్ర పర్యటన సందర్భంగా చైర్మన్ ఎలాంటి పత్రికా సమావేశంలో గానీ, మీడియా బ్రీఫింగ్‌లో గానీ పాల్గొనలేదని కార్యదర్శి శ్రీధర్ స్పష్టం చేశారు. అపెక్స్ డ్యామ్ భద్రతా అథారిటీ అధిపతి హోదాలో ఆయన పాత్ర కేవలం సాంకేతిక అంచనా, మార్గదర్శకత్వానికే పరిమితమైందని, ఈ పర్యటనకు రాజకీయ కోణాలు ఉన్నాయని మీడియాలోని కొన్ని వర్గాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఇది సరైంది కాదన్నారు.

## ఈ నెల 11న గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్

### వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ




ప్రజాపక్షం/హైదరాబాద్: క్యాన్సర్ నివారణ, అవగాహనపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 11న గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్ నిర్వహిస్తున్నారు. ఈ మేరకు నిరార్వహకులు బుధవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని తన నివాసంలో కలిశారు. క్యాన్సర్ నివారణ, అవగాహన పై ప్రపంచవ్యాప్తంగా సుమారు 130 దేశాలలో చేపట్టిన 'వరల్డ్ లార్జెస్ట్ క్యాన్సర్ అవేర్నెస్ డ్రైవ్ రన్' కోసం చేపట్టిన అవేర్నెస్ రన్ కార్యక్రమం గురించి నిర్వాహకులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ అవేర్నెస్ డ్రైవ్ రన్ పై రూపొందించిన వాల్ పోస్టర్ ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆవిష్కరించారు. 'గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్' ను హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా నిర్వహించబోతున్నట్లు మంత్రికి నిర్వాహకులు వివరించారు. గత సంవత్సరం గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్ లో సుమారు 35 వేల మంది, 130 దేశాలలో సుమారు 3 లక్షల మందికి పైగా క్యాన్సర్ అవేర్నెస్ రన్ లో పాల్గొన్నారని మంత్రికి తెలియజేశారు. గ్రేసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా 130 దేశాలలో క్యాన్సర్ అవేర్నెస్ డ్రైవ్ పై చేపట్టిన కార్యక్రమాలను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన క్యాన్సర్ నివారణ, అవగాహన కార్యక్రమాల గురించి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ ఫౌండేషన్ సీఈవో డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి, యశోద ఆస్పత్రి ప్రతినిధి పాల్గొన్నారు.

## యువజన క్రీడా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి : వాకిటి



ప్రజాపక్షం/హైదరాబాద్: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మే 18 నుంచి 23 వరకు యువజన క్రీడ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఐటి శాఖా మంత్రి శ్రీధర్ బాబు, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరిలు తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యువజన క్రీడోత్సవాల సందర్భంగా క్రీడా శాఖ రూపొందించిన పోస్టర్ ను బుధవారం మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంత్రులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరిలు మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా ప్రభుత్వమే ప్రజల వద్దకు చేరడం మంత్రులు ప్రజాప్రతినిధులు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రజాపాలన ముఖ్య ఉద్దేశమని మంత్రులు తెలిపారు. మార్చు 6 తేదీ నాడు ప్రారంభమై జూన్ 12 వరకు జరుగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ క్రీడలు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో యువజన క్రీడ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమాలన్నింటినీ ఆయా జిల్లా కలెక్టర్ల సమన్వయంతో ఘనంగా నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ ఏ సోనీ బాలాదేవితోపాటు పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, యు సర్వీసెస్ జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్ స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రూ.98,000 కోట్లతో రహదారుల నిర్మాణం

### 2028 కల్లా తెలంగాణలో దేశంలోనే అత్యుత్తమ రోడ్ల నిర్మాణమే లక్ష్యం

### రాష్ట్రంలో రహదారుల నిర్మాణం, అభివృద్ధిపై ప్రత్యేక సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి



ప్రజాపక్షం/హైదరాబాద్: ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే కనీ, వినీ ఎరుగని విధంగా రాష్ట్రంలో రూ. 98,000 కోట్ల విలువైన రహదారుల నిర్మాణం, అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అధికారులు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని, వేగంగా పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. 2028 చివరి నాటికి రోడ్ల నిర్మాణంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టినట్టు మంత్రులు తెలిపారు. దేశంతో పాటు, ప్రపంచం నలుమూలల నుంచి రోడ్డు కాంట్రాక్టర్లు, బిల్డర్లు హాజరయ్యే ప్రతిష్టాత్మక ఇండియన్ రోడ్డు కాంగ్రెస్ సమావేశం 2026 నవంబర్‌లో హైదరాబాదులోని హైటెక్స్‌లో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు విజయవంతం అయ్యాయని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఎంపిగా, కేంద్రమంత్రి గడ్కరీతో తనకున్న పరిచయం మూలంగా హైదరాబాదులో ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సమావేశం నిర్వహించేందుకు ఒప్పించానని మంత్రి వెంకట్ రెడ్డి వివరించారు. ఈ సమావేశం నిర్వహణకు బిజెపి పాలనలోని రాష్ట్రాలు పోటీ పడినప్పటికీ కేంద్ర మంత్రి గడ్కరీ తన విజ్ఞప్తి మేరకు రాష్ట్రంలో నిర్వహించేందుకు అనుమతించినట్లు తెలిపారు.

ఇండియన్ రోడ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా రాష్ట్రానికి చెందిన మోహన్ నాయక్ ఎన్నికైన విషయాన్ని సైతం మంత్రి కోమటిరెడ్డి గుర్తు చేశారు. ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సమావేశం నిర్వహణకు అవసరమైన నిధులను బుధవారం జరిగిన సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క విడుదల చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు అని మంత్రి వెంకట్రెడ్డి తెలిపారు. ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సమావేశం అనంతరం రాష్ట్రానికి 20 వేల కోట్లకు పైగా పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

#### రూ.148 కోట్లతో అప్రోచ్ రహదారులు

రూ.148 కోట్ల రూపాయలతో నిర్మించనున్న అప్రోచ్ రహదారులతో 300 గ్రామాల్లో నెలకొన్న సమస్యకు పరిష్కారం లభించనుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం సమావేశాలు పెట్టి వదిలివేయడం తప్ప అప్రోచ్ రోడ్ల పూర్తికి నిధులు మంజూరు చేయలేదని మంత్రి వెంకటరెడ్డి అన్నారు.రాష్ట్రంలో రూ. 13 వేల కోట్లతో 6000 కిలోమీటర్ల రహదారులను హ్యామ్ మోడల్‌లో చేపడుతున్నట్టు మంత్రి వివరించారు. ఈ పనులకు సంబంధించిన ప్రైస్ బిడ్ పనులు పూర్తి అయ్యాయని, మే మొదటి వారంలో రాష్ట్రంలో హ్యామ్ మోడల్‌లో రోడ్ల నిర్మాణం చేపట్టుతున్నట్టు సమావేశంలో మంత్రి వెంకట్ రెడ్డి వివరించారు.

## నాదేండ్ల భాస్కర్ రావు మృత్తి పట్ల కూనంనేని సాంబశివరావు సంతాపం

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మృతి పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు సంతాపాన్ని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, మంత్రిగా అనేక పదవులను చేపట్టారన్నారు. భాస్కర్ రావు కుమారుడు ఆంధ్రప్రదేశ్ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు కునంనేని సాంబశివరావు ప్రత్యేకంగా ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కాళేశ్వరంపై సిబిఐ విచారణకు సిద్ధమా

### బిఆర్‌ఎస్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవాల్

ప్రజాపక్షం /హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఎలాంటి అవినీతి జరగలేదని పదే పదే చెబుతున్న బిఆర్‌ఎస్ నాయకులు నిజంగా నిర్దోషులైతే, వెంటనే స్వయంగా సిబిఐ విచారణకు డిమాండ్ చేయాలని రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు. కాళేశ్వరం అంశంపై హైకోర్టు క్లీన్ చీట్ ఇచ్చిందని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. నిజంగా ఎలాంటి అవకతవకలు జరగలేదంటే, స్వతంత్ర సంస్థ ద్వారా విచారణకు ఎందుకు వెనుకంజ వేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విచారణ జరిగితే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయనే భయంతోనే బిఆర్‌ఎస్ నాయకత్వం వెనుకడుగు వేస్తోందని, భారీ ఆర్థిక దోపిడీ, కమీషన్ల వ్యవహారం, కాంట్రాక్టుల లోపాలు అన్నీ బహిర్గతమవుతాయనే భయమే వారిని వెంటాడుతోందన్నారు. ఇదే భయంతో బిజెపితో చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని, విచారణను తప్పించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఓ ప్రకటనలో ఆరోపించారు. వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ నాణ్యతపై ఇప్పటికే తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, మేడిగడ్డ వంటి కీలక నిర్మాణాలు కుంగిపోవడం, పంప్ హౌజ్‌లు దెబ్బతినడం వంటి సంఘటనలు యాదృచ్ఛికం కాదని స్పష్టం చేశారు. ఇవన్నీ ప్రాజెక్టులో జరిగిన పెద్ద ఎత్తున అవినీతికి నిదర్శనాలేనని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రాజెక్ట్‌పై పూర్తి స్థాయి పారదర్శక విచారణ జరగడం ప్రజాస్వామ్యంలో కనీస బాధ్యత అని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఖర్చు చేసిన ప్రతి రూపాయిపై లెక్క చెప్పాల్సిన రోజు దగ్గరలోనే ఉందని, ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసిన వారిని చట్టం ముందు నిలబెట్టే వరకు ప్రభుత్వం వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. నిజం మీవైపు ఉంటే విచారణకు ముందుకు రావాలని లేకపోతే మీ భయం మీ తప్పును నిరూపిస్తుందన్నారు.

## ఆర్‌టిసి కార్మికుల సమ్మె నేపథ్యంలో ఇంజినీరింగ్, డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలి

### ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రదాన కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్



ప్రజాపక్షం/హైదరాబాద్: ఆర్‌టిసి కార్మికుల సమ్మె నేపథ్యంలో ఇంజనీరింగ్ ,డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను ప్రభుత్వ తక్షణమే వాయిదా వేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య( ఎఐఎస్‌ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఆర్‌టిసి కార్మికులు సమ్మె కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌టిసిబస్సులు డిపోలకే పరిమితం కావడంతో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు బస్సులు లేక సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోలేకపోతున్నారని వారు వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్ నేపథ్యంలో ప్రతి విద్యార్థిని ఆర్‌టిసిబస్సులోనే ప్రయాణిస్తు కళాశాలలకు వస్తున్నారని, అదేవిధంగా బస్ పాస్ ల ద్వారా మారుమూల ప్రాంతాలు ,పల్లెటూర్ లనుండి విద్యార్థులు ఆర్‌టిసి బస్సుల ద్వారానే కళాశాలలకు వస్తున్నారని, సమ్మె కారణంగా పరీక్షల రాసే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, ఉన్నత విద్యాశాఖ, జెఎన్‌టియూ అధికారులు వెంటనే విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా సెమిస్టర్ పరీక్షలను సమ్మె విరమణ అయ్యే వరకు తాత్కాలికంగా వాయిదా వేసి విద్యార్థుల భవిష్యత్ కి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఆర్‌టిసి కార్మికులు తమ నాణ్యమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న ఈ సమ్మెకు ఎఐఎస్‌ఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్‌లు తెలిపారు. ఆర్‌టిసి కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

#### ఆర్‌టిసి సమ్మెకు ఎఐఎస్‌ఎఫ్ సంఘీభావం

ఆర్‌టిసి కార్మికుల సమ్మెకు సిపిఐ, ఎఐఎస్‌ఎఫ్ సంఘీభావం తెలిపింది. ఇందులో భాగంగా బుధవారం ఆర్‌టిసి కార్మికులకు మద్దతుగా బోడుప్పల్ డిపో వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో పలువురు సిపిఐ నాయకులు ఎఐఎస్‌ఎఫ్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ ఆర్‌టిసి కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మె కారణంగా విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సమ్మెను నిలువరించేందుకు ప్రభుత్వం ఆర్‌టిసి కార్మికులతో తక్షణమే చర్చలు నిర్వహించి వారి సమస్యనుల పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## పోలీసు సిబ్బందికి మార్గదర్శిగా 'బిజినెస్ రూల్స్' : డిజిపి శివధర్‌రెడ్డి



ప్రజాపక్షం/హైదరాబాద్:పోలీసు సిబ్బందికి కొత్తగా రూపొందించిన 'బిజినెస్ రూల్స్' మార్గదర్శకంగా నిలుస్తుందని రాష్ట్ర డిజిపి బి.శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. డిజిపి కార్యాలయంలో సిబ్బంది విధుల నిర్వహణ, సర్వీసు నిబంధనలపై స్పష్టతనిచ్చే 'బిజినెస్ రూల్స్ జనరల్ ఇన్‌స్ట్రక్షన్స్' పుస్తకాన్ని డిజిపి శివధర్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... ఈ పుస్తకం పోలీసు అధికారులకు, సిబ్బందికి ఒక కరదీపికలా , మార్గదర్శిలా ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీసు అధికారుల, సిబ్బంది సర్వీసు వ్యవహారాలకు సంబంధించిన ఫైళ్లను పరిశీలించే సమయంలో పాటించాల్సిన విధానాలను ఈ పుస్తకంలో పొందుపరిచినట్లు డిజిపి వివరించారు. తాను గతంలో పర్సనల్ అడిషనల్ డిజిపిగా ఉన్న సమయంలోనే ఈ తరహా నిబంధనల ఆవశ్యకతపై చర్చించానని, అందుకు అనుగుణంగానే సర్వీస్ రూల్స్ రివిజన్ కమిటీ చైర్మన్ వై. గంగాధర్ పలువురితో సంప్రదించి ఈ నియమాలను రూపొందించారని ఆయన పేర్కొన్నారు. నూతనంగా వెలువడుతున్న జీవోలు, మారుతున్న విధానాలకు అనుగుణంగా సిబ్బందికి అర్థమయ్యేలా దీనిని తీర్చిదిద్దిన కమిటీ సభ్యులను ఆయన ఈ సందర్భంగా ప్రశంసించారు. కమిటీ చైర్మన్ వై.గంగాధర్ మాట్లాడుతూ.... సర్వీసు నిబంధనలపై క్షేత్రస్థాయిలో ఉద్యోగుల నుంచి సేకరించిన సమాచారం, ఎదుర్కొంటున్న విషయాలను పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో టిఎస్‌ఎల్‌పిఆర్‌బి చైర్మన్ వి.వి. శ్రీనివాస రావు, ఎస్‌పిఎఫ్ డిజి స్వాతి లక్రా, సిఐడి డిజి చారుసిన్హా, ఐజిపిలు చంద్రశేఖర్ రెడ్డి, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి కార్మికుల సమ్మెకు సిపిఐ(ఎం) మద్దతు

### రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరపాలి : రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

ప్రజాపక్షం/హైదరాబాద్ : తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్‌టిసికార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సాగుతున్న సమ్మెకు సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ మద్దతు ప్రకటించింది. ప్రభుత్వం తక్షణమే జెఎసి నాయకులతో చర్చలు జరిపి, ఆర్‌టిసి కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పరిష్కరించాలని రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రభుత్వాన్ని సిపిఐ(ఎం) డిమాండ్ చేశారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం, ఉద్యోగాల భర్తీ, కార్మికుల బకాయిల చెల్లింపు, కార్మిక సంఘం ఎన్నికలు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజ్ తదితర 32 డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం వేసిన ఐఎఎస్ అధికారుల కమిటీ 4 వారాల గడువు కోరడం సమ్మెను నీరుగార్చడమేనని ఆయన పేర్కొన్నారు. సమ్మె కారణంగా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మరోవైపు 39 వేల మంది కార్మికులు రోడ్డున పడేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆగ్రహంవ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రయాణికుల, ఆర్‌టిసి కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే కార్మికుల డిమాండ్లను పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎపి పునర్‌వ్యవస్థీకరణ చట్టంలో పెంచిన అసెంబ్లీ సీట్ల అమలు పరచాలి

### పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదించాలి

### కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ప్రభుత్వ సలహాదారులు కేశవరావు

### కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఎపి సిఎంకు త్వరలో లేఖ



ప్రజాపక్షం/హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అసెంబ్లీ స్థానాలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు లు డాక్టర్ కె.కేశవరావు, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సచివాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ కేశవరావు మాట్లాడుతూ ఎపి విభజన సమయంలో కేంద్రం ఇచ్చిన హామీలను ఇప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. తెలంగాణలో ప్రస్తుతం 119గా ఉన్న అసెంబ్లీ స్థానాలను 153కు, ఆంధ్రప్రదేశ్‌లో 175 స్థానాలను 225కు పెం చేలా ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం2014లో స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని డాక్టర్ కేశవరావు గుర్తు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 170కు లోబడి ఉండాలని అందులో మెలిక పెట్టారని, ఈ లెక్కన దేశంలో అసెంబ్లీ, ఎంపి స్థా నాలు పెంచవద్దని వాజ్‌పేయ్ ప్రభుత్వం అప్పట్లో 25 ఏళ్ల పాటు ఫ్రీజ్ చేసింది. ఈ ఫ్రీజ్ గడువు 2025తో ముగియడంతో విభజన చట్టం ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాలకు అసెంబ్లీ స్థానాలు పెంచుతూ 2014లో పార్లమెంట్‌లో చేసి న చట్టాన్ని అమలు పర్చాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి తమ రాష్ట్రాలకు డిలిమిటేషన్ బిల్లుతో సంబంధం లేకుండా అసెంబ్లీ స్థానాలు పెంచాలన్నారు. ఎపి, తెలంగాణలో సీట్లు పెంచేందుకు పార్లమెంట్‌లో సాధారణ మెజారిటీ ఉంటే సరిపోతుందని, మూడోంతుల మెజార్టీ అవసరం లేదని స్పష్టం చేశారు. ఇటీవలే పార్లమెంట్‌లో డిలిమిటేషన్ బిల్లు వీగిపోయిందని, వీగిపోయిన ఈ బిల్లు తెలంగాణ, ఎపిలకు వర్తించదని, విభజన చట్టంలో అసెంబ్లీ సీట్లు పెంచుతూ చట్టం ఇప్పటికే చేశారని, దానిని మాత్రమే ఇప్పుడు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా తమతో కలిసి రావాలని ఆయన కోరారు. అయితే రాజ్యాంగ పరిమితులు, జనగణన ఆధారిత డిలిమిటేషన్ ప్రక్రియ కారణంగా ఈ పెంపు అమలు కాలేదని తెలిపారు. అయినప్పటికీ, ప్రజలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలంటే ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాస్వామ్యం బలోపేతానికి అసెంబ్లీ సీట్ల పెంపు కీలకమని ఆయన పేర్కొన్నారు. కొత్త నియోజకవర్గాల ఏర్పాటుతో ప్రాంతీయ సమతుల్యత మెరుగవుతుందని, ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఈ అంశంపై కేంద్రం త్వరలో స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎపి, తెలంగాణ రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్లు పెంచేందుకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు త్వరలో లేఖ కూడా రాయనున్నట్లు ఆయన తెలిపారు.

## రాష్ట్రంలో కుల వివక్ష, వెనకబాటు తనం తగ్గలే

### సిపెక్ వైస్ చైర్మన్ కంచ ఐలయ్య




ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో పట్టణీకరణ జరిగినా కుల వివక్ష తగ్గలేదని, గ్రామీణ, పట్టణాల్లో వెనకబాటుతనం అలాగే ఉందని సిపెక్ కమిటీ వైస్ చైర్మన్ కంచ ఐలయ్య పేర్కొన్నారు. కమిటీ సభ్యులు ప్రవీణ్ చక్రవర్తి, భాగ్య భూక్యలతో కలిసి బుధవారం హైదరాబాద్ ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిఐటిలో కౌటిల్య హాల్‌లో మీడియా సమావేశం నిర్వహించి, సర్వే వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా కంచ ఐల య్య మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో మొదటిసారిగా ప్రతి కులానికి సంబంధించిన వెనకబడిన స్థితిని పరిగణలోకి తీసుకున్నామన్నారు. కులం, వర్గం, అధికారం గురించి 3.55 కోట్ల మంది రాష్ట్ర ప్రజలు ఏమనుకున్నారు? అని మొత్తం 75 అంశాలపై సమాచారం సేకరించమన్నారు. సర్వే విధానం, ప్రశ్నావళి శాస్త్రీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని, భూమి, ఆదాయం వంటి కొన్ని సమాచారం స్వీయ నివేదికల కారణంగా కొంత తప్పు ఉండొచ్చని తెలిపారు. సామాజిక వర్గాల వారీగా మొత్తం రాష్ట్ర జనాభాలో ఓబిసి, ఎస్‌సి, ఎస్‌టి కలిపి 84.2 శాతంగా ఉందని, మొత్తం జనాభాలో 20 కులాలు 75 శాతంగా ఉన్నాయని చెప్పారు. జనాభాలో అత్యధికంగా కులాల వారీగా ఎస్‌సి(మాదిగ) 36,57,551 (10.3శా తం), షేక్(ముస్లిం) 27,95,727 (7.9 శాతం), ముదిరాజ్ 26,39, 027(7.4శాతం)గా ఉన్నారని వెల్లడించారు. అత్యంత వెనకబడిన కులాలుగా ఎస్‌సిలో బెడ, బిసిల్లో పిచ్చిగుంట్ల, ఒడ్డె, ఎస్‌టిలో ఎరుకల, బిసి ఇలో ముస్లింలు అని, తక్కువ వెనకబడిన కులాలు ఓసిలో కాపు, బ్రహ్మణ, కమ్మ, కొమటి, రెడ్డిలు ఉన్నారని తెలిపారు. ప్రైవేట్ స్కూల్స్‌లో చదివే పిల్లలు ఓసిల్లో 34 శాతం, ఎస్‌సి, ఎస్‌టిలో 5 శాతం ఉన్నారని చెప్పారు. విద్య అనేది వెనకబడడానికి ఒక ముఖ్య కొలమానంగా సూచించారు. రాష్ట్ర జనాభాలో 58 శాతం గ్రామీణ ప్రాంతాల్లో, 42 శాతం పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని చెప్పారు. 1.1 కోట్ల మంది వార్షిక ఆదాయం రూ.2 లక్షల కంటే తక్కువగా ఉందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో తక్కువ వెనకబడిన కులాల వారు 30 శాతంగా ఉన్నారని, అందులో ఎస్‌సి, ఎస్‌టిలు ఉచిత బస్సు ప్రయాణం, ఇళ్లు ఎక్కువగా పొందుతున్నారన్నారు. బిసిలు చేయూత, గృహజ్యోతి పథకాలు ఎక్కువగా పొందుతున్నారని చెప్పారు. ఓసిల్లో రైతు భరోసా, ఉచిత విద్యుత్ ఎక్కువగా లబ్ధి పొందుతున్నారని వివరించారు. రోజువారీ కూలీలుగా ఎస్‌సి, ఎస్‌టిల్లో 45 శాతం, ఓసిల్లో 9 శాతంగా ఉన్నారని, ప్రైవేట్ రంగంలో ఉద్యోగులుగా ఓసిలు 30 శాతం, ఎస్‌సిలు 14 శాతం, ఎస్‌టిలు 4 శాతంగా ఉన్నారని కంచ ఐలయ్య వెల్లడించారు.

## ద్వేషం, హింస వ్యాప్తి చేసే వారి ముందు

# భారత్ ఎప్పటికీ తలొగ్గదు

### మోదీ విదేశాంగ విధానం విఫలం కావడంతో గౌరవం సంపాదించుకుంటున్న పాక్ : కాంగ్రెస్



**న్యూఢిల్లీ :** ఉగ్రవాదానికి యావత్ దేశం వ్యతిరేకంగా ఐక్యంగా నిలుస్తుందని, విద్వేషం, హింసను వ్యాప్తి చేయాలనుకునే శక్తుల ముందు ఎన్నటికీ తలొగ్గబోదని కాంగ్రెస్ పేర్కొంది. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా జరిపిన దారుణ హత్యలకు ఏడాది పూర్తయిన సందర్భంగా పహల్గామ్ దాడి బాధితులకు నివాళి అర్పించింది. 2008 ముంబయి దాడుల తర్వాత ఏకాకిగా మిగిలిపోయిన పాకిస్థాన్, ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశాంగ విధానం పూర్తిగా విఫలం కాడవంతో పాక్ ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని సంపాదించుకుందని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. పహల్గామ్‌లో జరిగిన పిరికిపంద ఉగ్రవాద దాడిలో అమరులైన అమాయక పౌరులకు కాంగ్రెస్ పార్టీ హృదయపూర్వక నివాళి అర్పించింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా నిలుస్తామని, విద్వేషానికి, హింసకు భారతదేశం ఎన్నటికీ తలొగ్గదని కాంగ్రెస్ స్పష్టం చేసింది. యావత్ దేశం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా నిలుస్తుందని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తన సందేశంలో పేర్కొన్నారు. వారి త్యాగాన్ని, వారి కుటుంబాల వేదనను భారతదేశం ఎన్నటికీ మరచిపోదని, అలాగే ఈ పిరికిపంద చర్యకు పాల్పడిన వారిని ఎన్నటికీ క్షమించదని, రాహుల్‌గాంధీ హిందీలో పోస్టు చేశారు. ఇంత క్రూరంగా బలిగొన్న అమాయక ప్రాణాల జ్ఞాపకం ఈనాటికీ మన హృదయాలను కలచివేస్తూనే ఉందని, అమర వీరుల కుటుంబాల దుఃఖం మనందరిదన్నారు. ఈ జాతి పుత్రుల అమరత్వం భారతదేశ ఆత్మలో శాశ్వతంగా చెరగని ముద్ర వేస్తుందన్నారు. ఉగ్రవాదానికి, హింసకు వ్యతిరేకంగా యావత్ దేశం ఐక్యంగా నిలిచింది, ఈనాటికీ ఐక్యంగానే ఉంది, ఎప్పటికీ అలాగే ఉంటుందని, ఆయన ఉద్ఘాటించారు. 'విద్వేషాన్ని, భయాన్ని వ్యాప్తి చేయాలనుకునే శక్తుల ముందు భారతదేశం ఎన్నటికీ తలొగ్గదు; మరింత గొప్ప బలం, ఐక్యత, సంకల్పంతో వారికి వ్యతిరేకంగా నిలబడతాం. జై హింద్' అని గాంధీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రతి ఉగ్రవాద చర్యకు వ్యతిరేకంగా భారతదేశ స్ఫూర్తి చెక్కుచెదరకుండా, ఐక్యంగా నిలుస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు.

దాడిలో మరణించిన వారికి కాంగ్రెస్ అధినేత నివాళులర్పించడంతో పాటు, ఆపరేషన్ సింధూర్ సమయంలో అకుంఠిత దీక్షతో, ధైర్యంతో పోరాడిన సాయుధ దళాల శౌర్యానికి, త్యాగానికి వందనం చేశారు. 'అమాయక పౌరుల త్యాగాలను దేశం ఎన్నటికీ మరచిపోదు, క్షమించదు. తమ ప్రియమైన వారిని కోల్పోయిన బాధిత కుటుంబాలకు మా ప్రార్థనలు, సానుభూతి ఎల్లప్పుడూ ఉంటాయి' అని ఆయన ఎక్స్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. సరిహద్దు కాల్పుల కారణంగా తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోయిన మన పౌరులను కూడా తాము స్మరించుకుంటున్నాము. వారి త్యాగం దేశ మనస్సాక్షిలో చెరగని ముద్ర వేసింది. ప్రతి ఉగ్రవాద చర్యకు వ్యతిరేకంగా భారత స్ఫూర్తి చెక్కుచెదరకుండా, దృఢంగా, ఐక్యంగా నిలుస్తుందని ఖర్గే అన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని పునఃసమీక్షించాలని పిలుపునిచ్చారు, కానీ ప్రధాని మోదీ కచ్చితంగా అలా చేయరని అన్నారు. ఏప్రిల్ 22 ప్రతి భారతీయుడికి ఎప్పటికీ తీరని వేదన, తీవ్రమైన దుఃఖం కలిగించే రోజుగా నిలుస్తుందని ఆయన అన్నారు.

'సరిగ్గా ఏడాది క్రితం, పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రదాడి పహల్గామ్‌లో జరిగింది. మృతుల కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి. ఒక పర్యాటకుడిని కాపాడే ప్రయత్నంలో కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన స్థానిక యువ గుర్రపు బండివాడి ధైర్యాన్ని కూడా మేము గుర్తు చేసుకుంటున్నాము,' అని రమేష్ ఎక్స్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇది నిఘా వైఫల్యం అని జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ అంగీకరించారని ఆయన పేర్కొన్నారు. నిరాయుధ పౌరులపై జరిగిన దాడిని భారత్ మరచిపోదని, ఈ నేరానికి పాల్పడిన వారిని క్షమించదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. భారతదేశం మొత్తం హింసకు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎల్లప్పుడూ ఐక్యంగా నిలిచింది, ఇకపైనా అలాగే కొనసాగుతుంది. జై హింద్ అని ఆయన అన్నారు. గత సంవత్సరం ఇదే రోజున జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో లష్కరే తోయిబా జరిపిన దాడిలో, భారతదేశం నలుమూలల నుండి వచ్చిన పర్యాటకులతో సహా 26మంది అమాయక ప్రజలు మరణించారు.

## 2006 మాలేగావ్ పేలుళ్ల కేసు..

# నలుగురు నిందితులకు విముక్తి

**ముంబయి :** మాలేగావ్‌లో 2006లో జరిగిన పేలుళ్ల ఘటనతో సంబంధమున్న కేసులో నలుగురు నిందితులకు బాంబే హైకోర్టు బుధవారం విముక్తి కల్పించింది. ఆ కేసు నుంచి వాళ్లను డిశ్చార్జ్ చేసింది. ఆ నలుగురిపై స్పెషల్ కోర్టు నమోదు చేసిన అభియోగాలను హైకోర్టు కొట్టివేసింది. చీఫ్ జస్టిస్ చంద్రశేకర్, జస్టిస్ శ్యామ్ చందక్‌తో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. రాజేంద్ర చౌదరీ, ధాన్ సింగ్, మనోహర్ రామ్ సింగ్ నర్వారియా, లోకేశ్ శర్మలు దాఖలు చేసిన అప్పీళ్లను హైకోర్టు స్వీకరించింది.

అయితే ఈ కేసులో కోర్టు ఆదేశాలకు చెందిన పూర్తి కాపీ ఇంకా అందాల్సి ఉన్నది. మాలేగావ్ పేలుళ్ల ఘటనలో నలుగురిపై ఐపిసి, యుఎపిఎ సెక్షన్ల కింద కేసు బుక్ చేశారు. 2006 సెప్టెంబర్ 8వ తేదీన నాసిక్ జిల్లాలోని మాలేగావ్ పట్టణంలో నాలుగు చోట్ల బాంబు పేలుళ్లు చోటుచేసుకున్నాయి. అయితే శుక్రవారం ప్రార్థనలు ముగిసిన సమయంలో.. హమిదియా మజీద్, బడా ఖబరస్తాన్ ప్రాంతాల్లో పేలుళ్లు జరిగాయి. ముషావరత్ చౌక్ వద్ద కూడా పేలుడు జరిగింది. ఆ పేలుళ్లలో మొత్తం 31 మంది మృతిచెందగా, మరో 312 మంది గాయపడ్డారు. మహారాష్ట్ర ఎటిఎస్ పోలీసులు ఈ కేసును విచారించారు. ఈ కేసుతో లింకున్న 9 మంది ముస్లింలను అరెస్టు చేశారు. ఆ తర్వాత ఈ కేసును ఎన్ఐఎ తన ఆధీనంలోకి తీసుకున్నది. బ్లాస్ట్ వెనుక అతివాద తీవ్రవాదులు ఉన్నట్లు ఎన్ఐఎ ఆరోపించింది. దానిలో భాగంగా నలుగుర్ని అరెస్టు చేశారు.

స్పెషల్ కోర్టు తన ఆదేశాల్లో 9 మంది ముస్లింలను కేసు నుంచి రిలీజ్ చేసింది. ఇక గత ఏడాది సెప్టెంబర్‌లో ఈ నలుగురిపై అభియోగాలు నమోదు చేసింది. ఆ ఆదేశాలను సవాల్ చేస్తూ వాళ్లు హైకోర్టును ఆశ్రయించారు. ఎన్ఐఎ తన దర్యాప్తులో తమపై ఎటువంటి ఆధారాలను చూపలేదని నిందితులు పేర్కొన్నారు.

# దేశంలోని పలు ప్రాంతాల్లో వడగాలులు

**న్యూఢిల్లీ :** వాయువ్య, మధ్య, తూర్పు భారతదేశంలోని ప్రధాన ప్రాంతాల్లో రానున్న నాలుగు నుండి ఐదు రోజుల పాటు వడగాలుల పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) బుధవారం తెలిపింది. పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీలో అక్కడక్కడా కొన్ని ప్రాంతాల్లో ఈనెల 24, 25 తేదీల్లో వడగాలుల పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో ఏప్రిల్ 23–25 మధ్య; తూర్పు ఉత్తరప్రదేశ్‌లో ఏప్రిల్ 22–26 మధ్య; రాజస్థాన్‌లో ఏప్రిల్ 24–26 మధ్య; మధ్యప్రదేశ్‌లో ఏప్రిల్ 23–26 మధ్య; విదర్భ, ఛత్తీస్‌గఢ్‌లో ఏప్రిల్ 24–27 మధ్య; గంగా పరీవాహక పశ్చిమ బెంగాల్, బీహార్, జార్ఖండ్‌లలో ఏప్రిల్ 22, 23 తేదీల్లో వడగాలుల పరిస్థితులు కనిపించే అవకాశం ఉంది. ఏప్రిల్ 22, 25 తేదీల మధ్య ఒడిశా, కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, గంగా పరీవాహక పశ్చిమ బెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, కేరళ, మాహే, కోస్తా కర్ణాటక, గుజరాత్ తీర ప్రాంతాల్లోని అక్కడక్కడా కొన్ని చోట్ల వేడి, తేమతో కూడిన వాతావరణ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ కాలంలో, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, ఒడిశా, కొంకణ్, గోవాలోని అక్కడక్కడా కొన్ని ప్రాంతాల్లో రాత్రులు కూడా వెచ్చగా ఉండే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా, ఈశాన్య, తూర్పు భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ వారం అంతటా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు అక్కడక్కడా నుండి విస్తృతంగా కురిసే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది.

# టెర్రరిస్టు వ్యాఖ్యలపై 'ఈసీ' సీరియస్

### 24 గంటల్లో వివరణ ఇవ్వాలని ఖర్గేకు నోటీసు



**న్యూఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్రమోదీని టెర్రరిస్టుగా అభివర్ణిస్తూ, కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలను భారత ఎన్నికల సంఘం సీరియస్‌గా తీసుకుంది. ఈ విషయంపై 24 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఈ మేరకు ఆయనకు గట్టి నోటీసు జారీచేసినట్లు ఎన్నికల సంఘం అధికారులు బుధవారం చెప్పారు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రారంభానికి ఒకరోజు ముందు ప్రధానమంత్రిపై ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షాలను ఊపిరికూడా తీసుకోనివ్వకుండా తీవ్రస్థాయిలో అణచివేసేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వ యంత్రాంగాన్ని, కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని, రాజకీయ పార్టీలను మోదీ భయభ్రాంతులకు గురిచేస్తూ టెర్రరిస్టులా ప్రవర్తిస్తున్నారని మంగళవారం నాడు చెన్నైలో జరిగిన పత్రికాగోష్ఠిలో ఖర్గే విమర్శించారు. బిజెపితో ఎఐఎడిఎంకె పొత్తుపెట్టుకోవడాన్ని విమర్శిస్తూ మోదీని ఖర్గే ''టెర్రరిస్టు''గా అభివర్ణించారు. పెరియార్, సి.ఎన్. అన్నాదురై వంటి నాయకుల నీడన ద్రావిడ సైద్ధాంతిక పునాదులుగల ఎఐఎడిఎంకె ఏ విధంగా ప్రధానమంత్రి మోదీతో మైత్రీ బంధాన్ని సమర్థించుకుంటుందని ఖర్గే ప్రశ్నిస్తూ, ఏ విధంగా ఎఐఎడిఎంకె నాయకులు, కార్యకర్తలు అన్నాదురై ఫోటోను పెట్టుకుని తిరుగుతారని, టెర్రరిస్టు అయిన మోదీతో వారు ఏవిధంగా జతకలుస్తారని అన్నారు. మోదీకి సమానత్వంపట్ల విశ్వాసం లేదని, సమానత్వం,న్యాయంపట్ల బిజెపికి ఎలాంటి విశ్వాసం లేదని ఖర్గే విమర్శలు సంధించారు.టెర్రరిస్టు అని అభివర్ణించడానికి గల సందర్భం ఏమిటో వివరణ ఇవ్వాలని విలేకరులు ఆయనను ప్రశ్నించినప్పుడు, దేశ ప్రజాస్వామ్య అల్లికను, భిన్నమతాలతో కూడిన ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రధానమంత్రి భయభ్రాంతులు చేస్తున్నారని ఖర్గే సమాధానం చెప్పారు. ''ఆయన ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నారు, రాజకీయపార్టీలను భయభ్రాంతులను చేస్తున్నారు,టెర్రరిస్టు అనే అక్షరరూప అర్థంలో మోదీని విమర్శించలేదని, ఆ అర్థంలో తాను టెర్రరిస్టుగా మోదీని అభివర్ణించలేదన్నారు. ఆయన అధికారాన్ని, ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వివరణ ఇచ్చారు.

### ఖర్గేపై చర్యలు తీసుకోండి

#### కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరిన బిజెపి ప్రతినిధి బృందం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని 'ఉగ్రవాది' అంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బిజెపి మండిపడింది. ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం బుధవారం కేంద్ర ఎన్నికల కమిషన్ (ఇసి)ని కోరింది. ఎన్నికల సంఘంతో భేటీ జరిగిన అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మీడియాతో మాట్లాడుతూ, 'రాజ్యసభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు వంటి బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి పదజాలాన్ని ఉపయోగించిన విషయాన్ని ఇసి దృష్టికి తీసుకెళ్లాం' అని చెప్పారు. ఎన్నికలు జరగనున్న తమిళనాడులో దేశ ప్రధానిని ఉగ్రవాది అంటూ ఖర్గే సంబోధించారు. ఇది అత్యంత దారుణమైన వ్యాఖ్య.

ఇది భారత ప్రజలు ప్రధాని మోదీకి ఇచ్చిన మ్యాండేట్‌ను అవమానించడమే. అంతకంటే ముఖ్యంగా ప్రజలు తమ నాయకుడిని ఎన్నికునే ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడం అవుతుంది. ఎందుకంటే ఒక్కసారి ఎన్నికైన తర్వాత ఆయన దేశం మొత్తానికి నాయకుడు' అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇసి కలిసిన బిజెపి ప్రతినిధి బృందంలో సభ్యుడైన కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, ఖర్గే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మోదీపై ఆయన చేసిన వ్యాఖ్యలు చాలా అసహ్యంగా ఉన్నాయని అన్నారు. 'మేము ఖర్గేపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాం.

దేశానికి బహిరంగ క్షమాపణలు చెప్పేలా ఖర్గేను కాంగ్రెస్ పార్టీ ఆదేశించాలని కోరాం' అని రిజిజు పేర్కొన్నారు. ఇసిని కలిసిన బృందంలో నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజుతోపాటు, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ కూడా ఉన్నారు. కాగా, చెన్నైలో జరిగిన విలేకరులు సమావేశంలో ఎఐఎడిఎంకె, బిజెపి పొత్తును ఖర్గే విమర్శిస్తూ, ప్రధాని మోదీని 'ఉగ్రవాది' అని సంబోధించారు. తరువాత ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రభుత్వ యంత్రాంగాన్ని, కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రధాని దుర్వినియోగం చేస్తూ, రాజకీయ పార్టీలను, ప్రజలను భయభ్రాంతులకు (టెర్రరైజింగ్) గురి చేస్తున్నారనే అర్థంలో చెప్పానని వివరణ ఇచ్చారు.

# మణిపూర్‌లో బంద్



### 12 జిల్లాల్లో స్తంభించిన సాధారణ జనజీవనం

**ఇంఫాల్ :** మణిపూర్‌లో వివిధ సామాజిక సంఘాలు బుధవారం బంద్‌కు పిలుపునిచ్చాయి. బంద్‌ల కారణంగా మణిపూర్‌లోని 12 జిల్లాల్లో సాధారణ జనజీవనం తీవ్రంగా ప్రభావితమైందని అధికారులు తెలిపారు. బిష్ణుపూర్ జిల్లాలోని ట్రోంగ్లావోబిలో ఈనెల 7న జరిగిన బాంబు దాడిలో ఇద్దరు చిన్నారులు మరణించిన ఘటనకు నిరసనగా జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) పిలుపునిచ్చిన ఐదు రోజుల బంద్‌లో నాలుగో రోజు కూడా లోయలోని ఐదు జిల్లాలపై ప్రభావితం కొనసాగుతోంది. ఈ ఆందోళనలో భాగంగా ఇంఫాల్ వెస్ట్ జిల్లాలోని సగోల్‌బంద్, పత్సోయ్‌తో సహా పలు ప్రాంతాల్లో రోడ్లను దిగ్బంధించినట్లు అధికారులు తెలిపారు. యునైటెడ్ నాగా కౌన్సిల్ పిలుపునిచ్చిన మూడు రోజుల సంపూర్ణ బంద్‌లో రెండో రోజు కూడా ఆరు కొండ జిల్లాల్లోని నాగాలు నివసించే ప్రాంతాల్లో సాధారణ జనజీవనం ప్రభావితమైంది. ఉఖ్రుల్ జిల్లాలోని టిఎం కసోమ్‌లో 18న జరిగిన దాడిలో ఇద్దరు తంగ్‌ఖుల్ నాగా వ్యక్తులు హత్యకు గురైన ఘటనకు నిరసనగా ఈ బంద్ జరిగింది. బంద్‌కు మద్దతుదారులు నోనీ జిల్లా, ఇంఫాల్ తూర్పులోని యైంగాంగ్‌పోక్పిలో కూడా రోడ్లను దిగ్బంధించి, కేంద్ర భద్రతా దళాల రాకపోకలకు అంతరాయం కలిగించారని అధికారులు తెలిపారు. చురాచంద్‌పూర్ జిల్లాలో జోమీ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో వివిధ సంస్థలు పిలుపునిచ్చిన 13 గంటల బంద్ జనజీవనాన్ని స్తంభింపజేసింది. బిజెపి ఎమ్మెల్యే వుంగ్జాగిన్ వాల్టేకు న్యాయం చేయాలని కోరుతూ ఈ నిరసన జరిగింది. మే 2023లో జాతి హింస ప్రారంభంలో జరిగిన మూక దాడిలో వాల్టే తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. ఆ తర్వాత ఆయన పరిస్థితి విషమించడంతో, ఈ ఏడాది ఫిబ్రవరిలో గురుగ్రామ్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో మరణించారు. ప్రభావిత జిల్లాల్లో పాఠశాలలు, బ్యాంకులు, మార్కెట్లు, చాలా సంస్థలు మూతపడగా, ప్రజా రవాణా నిలిచిపోయింది. అనేక చోట్ల కేవలం ఫార్మసీలు మాత్రమే తెరిచి ఉన్నాయి. వీధులు నిర్మానుష్యంగా మారడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా హాజరు చాలా తక్కువగా నమోదైంది.

**జాతి హింసతో 58,821 మంది నిరాశ్రయులు**

మే 3, 2023 నుండి ఈ ఏడాది మార్చి 30 వరకు మణిపూర్‌లో చెలరేగిన జాతి హింస కారణంగా మొత్తం 58,821 మంది నిరాశ్రయులయ్యారని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. మణిపూర్ కాంగ్రెస్ నాయకుడు హరేశ్వర్ గోస్వామి దాఖలు చేసిన ఆర్‌టిఐ దరఖాస్తుకు ప్రతిస్పందనగా, ఏప్రిల్ 20న హోం శాఖ సచివాలయం ఈ గణాంకాలను వెల్లడించింది.

మే 2023 నుండి జాతి హింసకు సంబంధించి సంభవించిన మరణాలు, గాయపడిన వారి సంఖ్యపై ఆ శాఖ స్పందిస్తూ, 'మృతుల కుటుంబ సభ్యులకు చెల్లించిన ఎక్స్‌గ్రేషియా వివరాల ప్రకారం 217 మంది మరణించారని పేర్కొంది. ఈ ఏడాది మార్చి 10 నాటికి సహాయక శిబిరాల సంఖ్య 174గా ఉందని, అలాగే మణిపూర్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా 3,000 ముందస్తు నిర్మాణ గృహాలను నిర్మించినట్లు ఆ శాఖ తెలిపింది. మే 3, 2023 నుండి 7,894 శాశ్వత గృహాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని, మరో 2,646 గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నాయని కూడా ఆ శాఖ వెల్లడించింది. రాష్ట్రంలో అంతర్గతంగా నిరాశ్రయులైన వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని పొందడానికి తనకు ఏడు నెలల కృషి అవసరమైందని గోస్వామి ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు.


BEFORE THE HON'BLE CHIT ARBITRATOR
THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL
ABR. NO. 823 OF 2024
Between:-
**M/s. Shriram chits (India) Pvt Ltd., WARANGAL-I Branch,** Rep by its GPA Holder cum Legal Managar,
.....Disputant
VERSUS
**A.MOUNIKA & OTHERS**
......Opponents
2. Kannuru Ramesh S/O Balaiah Aged About 48 Years Occ: Business. R/O. H.No. 5-120, Narakkapet, Nallabelli, Warangal.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **08.05.2026** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR
THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL
ABR. NO. 322 OF 2025
Between:-
**M/s. Shriram chits (India) Pvt Ltd., WARANGAL-I Branch,** Rep by its GPA Holder cum Legal Managar,
.....Disputant
VERSUS
**G.RAMESH & OTHERS**
...Opponents
2. Polepaka Anitha W/O Ramesh Aged About 41 Years Occ:Staff Nurse MGM Hospital Wgl. R/O. H.No.15-2-142, Rangampet, Warangal.
4. Pudhota Sravanthi W/O Praveen Reddy Aged About 35 Years Occ: Staff Nurse MGM Hospital Wgl. R/O. H.No. 1-40/2, Mariyapuram, Ookal Haweli, Geesugonda, Warangal.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **08.05.2026** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR
THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL
ABR. NO. 326 OF 2025
Between:-
**M/s. Shriram chits (India) Pvt Ltd., WARANGAL-I Branch,** Rep by its GPA Holder cum Legal Managar,
.....Disputant
VERSUS
**S.PATTABHI & OTHERS**
......Opponents
1. Chedupaka Krishnamurthy S/O Komuraiah Aged About 52 Years Occ: Teacher ZPHS Sannur Mdl: Rayaparthi. R/O. H.No. 7-48, Moripirala, Mdl: Rayaparthi, Warangal.
2. Palitha Srihari S/O Rajaiah Aged About 53 Years Occ: Teacher UPS Choutpally. R/O. H.No. 2-4-439/3, Gokulnagar, Hanamkonda.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **08.05.2026** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR
THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL
ABR. NO. 332 OF 2025
Between:-
**M/s. Shriram chits (India) Pvt Ltd., JANGAON Branch,** Rep by its GPA Holder cum Legal Managar,
.....Disputant
VERSUS
**T.DEVENDER & OTHERS**
......Opponents
4. Gattu NagiReddy S/O.Narsireddy Aged About 46 Years, Occu: Teacher-ZPHS-Nallabelly. R/O. H.No. 1-48, Kommala, Geesukonda, Warangal.
5. Challa Kishore Kumar S/O Narayana Reddy Aged About 38 Years, Occ: Business. R/O H.No. 1-67, Suddireddy pally, Kothawada, Warangal.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **08.05.2026** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR
THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL
ABR. NO. 336 OF2025
Between:-
**M/s. Shriram chits (India) Pvt Ltd., JANGAON Branch,** Rep by its GPA Holder cum Legal Managar,
.....Disputant
VERSUS
**A.SHIVA & OTHERS**
......Opponents
1. Ambala Shiva S/O Srinivas Aged About 39 Years,Occ:Business.R/O H.No.3-29, Pembarthy, Jangaon.
3. Nomula Saobabu S/O. Narsaiah, Aged About 44 Years, Occu: Jr.Panchayat Secretary-MPDO. R/0. H.No. 2-5-1/37,Beerappa Temple,Jangaon.
4. Kola Banu Chander S/O.Ramulu Aged About 37 Years, Occu: Police Constable. R/O. H.No. 4-64, Saigudem, Aleir.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **08.05.2026** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR
THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL
ABR. NO. 484 OF 2025
Between:-
**M/s. Shriram chits (India) Pvt Ltd., HANAMKONDA Branch,** Rep by its GPA Holder cum Legal Managar,
.....Disputant
VERSUS
**L.SRIKANTH & OTHERS**
......Opponents
1. Lakkarsu Srikanth S/O Laxminarayana Aged About 35 Years Occ: Sr.Executive/Erevna Pharma Pvt Ltd, R/O. H.No. 18-7-342, Thotawada, Karimabad, Warangal.
2. Appani Akhil S/O Balaraju Aged About 32 Years Occ: Jr.Asst/DDO.CPO Warangal. R/O. H.No.3-67, Geesugonda, Warangal.
3. Botukala Anurag S/O Ravinder Aged About 55 Years Occ: Jr.Asst/DDO.CPO Warangal. R/O. H.No.20-5-14, ST Street, Fort Warangal(west), Warangal.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **08.05.2026** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR
THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL
ABR. NO. 485 OF 2025
Between:-
**M/s. Shriram chits (India) Pvt Ltd., HANAMKONDA Branch,** Rep by its GPA Holder cum Legal Managar,
.....Disputant
VERSUS
**P.SUNIL RAO & OTHERS**
......Opponents
3. Kummari Nagaraju S/O Ramaswamy Aged About 50 Years Occ: Lab-Tech Gr-II/TB Hospital. R/O. H.No. 15-4-73, Pothanagar, Warangal.
6. Pulugu Surender Reddy S/O Damoder Reddy Aged About 47 Years Occ: Business. R/O. H.No. 2-11-54, Vijayanagar Colony, Gopalpur, Hanamkonda.
7. Polsani Anil S/O Swamy Rao Aged About 35 Years Occ:Business.R/O.H.No.4-190/16/G-3, Pragathinagar, Nizampet, K.V.Rangareddy.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **08.05.2026** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR
THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL
ABR. NO. 486 OF 2025
Between:-
**M/s. Shriram chits (India) Pvt Ltd., HANAMKONDA Branch,** Rep by its GPA Holder cum Legal Managar,
.....Disputant
VERSUS
**N.NIRMALA & OTHERS**
......Opponents
1. Nayini Nirmala W/O Koteshwar Aged About 44 Years Occ: House wife. R/O. H.No. 20-10-29, Fort Warangal (Middile), Warangal.
2. Nayini Koteshwar S/O Yadagiri Aged About 46 Years Occ:Business. R/O. H.No.20-10-29,Fort Warangal(Middile), Warangal.
3. Kummari Nagaraju S/O Ramaswamy Aged About 50 Years Occ: Lab-Tech Gr-II/TB Hospital. R/O. H.No.15-4-73, Pothanagar, Warangal.
4. Nagapuri Rakesh S/O Ramaswamy Aged About 35 Years Occ: Warden/Prision Correctional Service Wgl. R/O.H.No. 3-8, Vill: Chinthalapally, Mdl: Sangem, Warangal.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **08.05.2026** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR
THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL
ABR. NO. 526 OF 2017
Between:-
**M/s. Shriram chits (India) Pvt Ltd., MAHABUBABAD Branch,** Rep by its GPA Holder cum Legal Managar,
.....Disputant
VERSUS
**U.SRINIVAS & OTHERS**
......Opponents
1. Mr.Uppala Srinivas S/O Yadagiri, Aged About 44 Years, Occ: Business. R/O H.No. 1-6-34/12/A, Gummudur, Mahabubabad.
2. Mr.Vasam Sambaiah S/O. Peddulaiah Aged About 31 Years Occu: Teacher TW GPS Nelavancha. R/O. H.No. 1-11/1, Gudur, Matwada, warangal.
3. Mr.Uppala Suresh Kumar S/O Yadagiri, Aged About 36 Years, Occ: Teacher MPPS Bhadru thanda. R/O H.No. 19-6, Khaderpet, Ameenabad, Chennaraopet.
4. Mr.Bommisetty Sheshagiri S/O Narayana, Aged About 51 Years, Occ: Business. R/O H.No. 4-23, Main road, Garla.
5. Mr.Mekala Bhaskar S/O Yadagiri, Aged About 32 Years, Occ: Business. R/O H.No. 3-84/2, Redlawada, Nekkonda, Warangal.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **08.05.2026** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.

# కీలకమైన పోలింగ్ నేడే

తమిళనాడు అసెంబ్లీలోని మొత్తం 234 నియోజకవర్గాలకు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలోని 294 సీట్లలో తొలిదశగా 152 సీట్లకు నేడు (గురువారం) పోలింగ్ నిర్వహణకు భారత ఎన్నికల కమిషన్ సర్వసిద్ధమైంది. ఓటర్ల జాబితాల ప్రక్షాళన ('సర్') నేపథ్యంలో జరుగుతున్న ఈ ఎన్నికలకు ఇసిఐ భారీ ఎత్తున కేంద్రబలగాలను దించింది. అసోం, కేరళ, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగియటం తెలిసిందే. ఓట్ల లెక్కింపు మే 4.

తమిళనాడు, పశ్చిమ బెంగాల్ ఎన్నికలను దేశ రాజకీయ దృశ్యం కోణం నుంచి చూచినపుడు విశేష ప్రాధాన్యత ఉంది. ఫెడరల్ వ్యవస్థకు ప్రతిరూపంగా దశాబ్దాలుగా కొనసాగుతున్న ప్రాంతీయ పార్టీల పరిపాలనకు కేంద్రీకృత ఏకరీతి పాలనను కోరుకునే భారతీయ జనతా పార్టీ(బిజెపి)నుంచి గట్టి సవాలు ఎదురవుతోంది. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాల శకం, అస్థిరపాలన ముగిసి బిజెపి సంపూర్ణ అధికారం స్థిరపడినట్లే (ఇప్పుడు మళ్లీ బిజెపి ఆధిపత్యంలో సంకీర్ణ ప్రభుత్వం నడుస్తున్నా, బిజెపి దాన్ని ఏకపక్ష ప్రభుత్వంలాగే నడిపిస్తున్నది – అది వేరు విషయం), రాష్ట్రాల్లో కూడా ప్రాంతీయ పార్టీలను చిత్తుచేసి 'డబుల్ ఇంజిన్' సర్కార్లు నెలకొల్పే క్రమంలో ప్రధాని నరేంద్రమోదీ ఈ ప్రతిపక్ష కోటలు రెండింటినీ బద్దలు కొట్టేందుకు సామ దాన భేద దండోపాయాలను ప్రయోగిస్తున్నారు. ఆయన వ్యూహాలకు ఎన్నికల కమిషన్ ఉపాంగంగా ఉపయోగపడుతుందన్న ఆరోపణలకు గురికావటం ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాద సంకేతం. క్రీడామైదానంలో రెఫరీయే పక్షపాతిగా వ్యవహరిస్తే మరెవరితో మొరపెట్టుకోవాలి. క్రికెట్ మ్యాచ్‌ల్లోవలె డిఆర్ఎస్‌ను కోరే అవకాశం లేదు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనాక న్యాయస్థానం జోక్యం చేసుకోదు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా తమకు అలవాటైన పద్ధతిలో ఈ ప్రాంతీయ పాలక పార్టీలను దెబ్బకొట్టటానికి వాటిపై, వాటి మిత్రులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను ఎన్నికల సమయంలో ప్రయోగిస్తున్నారు.

తమిళనాడులో ఎన్నికల బరి 'ద్రవిడ సంస్కృతి' vs 'ఢిల్లీ పాలన'గా రూపొందింది. ఇక్కడ బిజెపి నామమాత్రావశిష్టమైనా, జయలలిత మరణం దగ్గరనుంచీ ఎఐఎడిఎంకె అంతర్గత రాజకీయాల్లో జోక్యం చేసుకుని తన స్థానం బలోపేతానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఆ పార్టీ గ్రూపులన్నిటినీ ఐక్యంగా ఉంచటంలో విఫలమైనప్పటికీ, అందులో ప్రధాన భాగమైన మాజీ ముఖ్యమంత్రి ఇ.పళనిస్వామి గ్రూపుతో పొత్తు ఖరారు చేసుకోగలిగింది. ఎన్నికల అనంతరం 'సంకీర్ణ ప్రభుత్వం' అని బిజెపి ప్రచారం చేస్తుండగా, ఎఐఎడిఎంకె మాత్రం తమిళనాడు సాంప్రదాయం ప్రకారం తమ ఏకపార్టీ ప్రభుత్వమే అంటోంది. డిఎంకె నేత, ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్‌దీ అదే వైఖరి. ప్రభుత్వంలో భాగస్వామ్యం కోసం కాంగ్రెస్ చేసిన ప్రయత్నాన్ని స్టాలిన్ గట్టిగా తిరస్కరించారు. ఎఐఎడిఎంకెతో పొత్తుకోసం బిజెపి తమ ఫైర్‌బ్రాండ్ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైని ఆ పదవినుంచి తొలగించటమేగాక, ఎన్నికల్లో పోటీకి టిక్కెట్ కూడా ఇవ్వలేదు. ఓ అరడజను సీట్లకోసం బిజెపి నాయకత్వం ఎంత దిగజారిందో ఇది సూచిస్తోంది. మరోవైపున స్టాలిన్ తమ కూటమిని మరింత పటిష్టం చేసుకున్నాడు. ఇటీవల మోదీ ప్రభుత్వం విఫలయత్నం చేసిన మహిళా రిజర్వేషన్ అమలు, డీలిమిటేషన్ బిల్లులను స్టాలిన్ నేర్పుగా తమకు అనుకూలంగా మార్చుకున్నాడు. దక్షిణాదికి లోక్‌సభ సీట్లు తగ్గితే 1960ల నాటి ఉద్యమం పునరుద్ధరిస్తామని హెచ్చరించి ద్రవిడ సెంటిమెంట్‌ను రేకెత్తించాడు. అంతేగాక లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లు పెట్టిన రోజున వారి ఎంపిలు నల్లదుస్తులతో సభకు హాజరుకాగా, స్టాలిన్ తమిళనాడులో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

తమ కూటమి అధికారం నిలబెట్టుకోవటం ఖాయమన్న ధీమాలో ఉన్నారు. అయితే సినీమా హీరో విజయ్ కొత్తగా టివికె పార్టీ ఏర్పాటు చేసి, అన్ని సీట్లకు పోటీచేయటం ఏ పార్టీ ఓటును ఎంత చీల్చుతుందో భిన్నమైన అంచనాలు వినిపిస్తున్నాయి. ఏమైనా అధికారం అందకపోయినా, ఎన్నికల ఫలితాలను విజయ్ తప్పక ప్రభావితం చేస్తారు.

ఇక పశ్చిమ బెంగాల్‌లో హోరాహోరీ పోరాటం సాగుతోంది. ముఖ్యమంత్రి మమతా బెనర్జీనుంచి అధికారం చేజిక్కించుకునేందుకు ఇంతకుమించిన అవకాశం రాదన్నట్లుగా బిజెపి శాయశక్తులా అహోరాత్రులు శ్రమిస్తోంది. ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు గుప్పిస్తోంది. ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షా ముఖ్య ప్రచారకులుగా హోరెత్తిస్తున్నారు. చొరబాటుదారులను ఏరివేస్తాం అంటూ మతంతోపాటు అపరదేశభక్తి ప్రదర్శిస్తున్నారు. మోదీజీ అయితే అన్ని నియోజకవర్గాల్లో తననే అభ్యర్థిగా చూచి ఓటు వేయాలని అర్థిస్తున్నారు. 'సర్' పేరుతో కోటి ఓట్లు తొలగించిన ఎన్నికల కమిషన్ మమత ప్రభుత్వంపై కత్తిగట్టినట్లు వ్యవహరిస్తున్నది. ప్రభుత్వ, పోలీసు ఉన్నతాధికారులందరినీ తొలగించి తాను నమ్మినవారిని నియమించింది. ఎన్నడూలేనంత భారీగా 2407 కంపెనీల కేంద్ర పారామిలటరీ దళాలను దించింది. తమ ఎన్నికల యంత్రాంగంలోని ముఖ్యులందరినీ ఏదోకసాకుతో అరెస్టు చేయవచ్చునని మమతా బెనర్జీ సందేహిస్తున్నారు. అయితే ఓటర్ల జాబితాల ప్రక్షాళన పేరుతో ఎన్నికల కమిషన్ పక్షపాత నిర్ణయాలకు వ్యతిరేకంగా, అర్హులందరి ఓటు హక్కు రక్షణకోసం ఆమె రెండు నెలలుగా సాగిస్తున్న పోరాటం తృణమూల్ కాంగ్రెస్ కు కలిసివస్తుందంటున్నారు పరిశీలకులు. ఈ పోరాటంతో ప్రభుత్వ వ్యతిరేకత పక్కకుబోయి ఉపజాతిగర్వం ముందుకొచ్చింది. బెంగాలీ సంస్కృతి, బెంగాలీలు vs వెలుపలివారు అన్న భావోద్వేగ ప్రచారం బెంగాలీల్లో కి చొచ్చుకుపోయిందంటున్నారు. కాబట్టి ఉద్రేకాలకు, ఘర్షణలకు పోకుండా ప్రశాంతంగా తమ ఓటర్లందరినీ పోలింగ్ కేంద్రాలకు తెచ్చుకోవటమే ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్ ముందున్న సవాలు.



## కేంద్ర బలగాలు మోహరించి భయపెడుతున్నారా?

"ఎన్నికలంటే ప్రజాస్వామ్య ఉత్సవం. ఎవరినీ చంపడానికి కాదు. కానీ వాళ్ళు (కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం) అసెంబ్లీ ఎన్నికల్లో శాంతి భద్రతల నిర్వహణ పేరుతో సాయుధ వాహనాల్లో బహుముఖ కేంద్ర బలగాలను మోహరించడం దిగ్భ్రాంతికరం. బెంగాల్ ఎన్నికల కోసం సుమారు రెండు లక్షలమందిని మోహరించడం అసాధారణం. అనేక రకాల దళాలను మోహరించి నన్ను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారా? మా పార్టీ ఎవరికీ భయపడదు. మూడేళ్ళుగా మణిపూర్‌లో అశాంతి ఉంది. మోదీ, అమిత్ షా వెళ్ళి అక్కడ సభ పెట్టి తేడా తెలుసుకోవాలి. అన్ని మతవిశ్వాసాలు కలిగిన బెంగాల్ ప్రజలు శాంతితో ఐక్యంగా ఉంటారు. ఉగ్రవాదులు వచ్చి దాడిచేస్తే పాకిస్థాన్ మీద చర్యలు తీసుకోలేరు. కానీ బెంగాల్ పోలింగ్‌కి అన్ని బలగాలనూ మోహరిస్తారు.ఇక్కడ మీకు గెలుపు అవకాశం లేదు".

– బెంగాల్ సిఎం, టిఎంసి చీఫ్ మమతా బెనర్జీ





## పుస్తకం ఒక దీపం... వెలిగిస్తే చీకటి తొలగుతుంది

ప్రపంచంలో జ్ఞానం, సాంస్కృతిక విలువలు, మనిషి ఆలోచనా విధానం తెలియపరిచేది పుస్తకాలు. పుస్తకాల ప్రాముఖ్యతను గుర్తుచేసే రోజు ప్రపంచ పుస్తక దినోత్సవం..ప్రతి సంవత్సరం ఏప్రిల్ 23న జరుపుకుంటారు. ఈ రోజు మనకు చదవడం, జ్ఞానం పెంపొందించుకోవడం, సాహిత్యాన్ని అభివృద్ధి చేయడం ఎంత ముఖ్యమో తెలియజేస్తుంది. ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని 1995లో యునెస్కో ప్రారంభించింది. ఈ తేదీకి ప్రత్యేకమైన చారిత్రక ప్రాధాన్యం ఉంది. ప్రముఖ సాహితీవేత్తలు విలియం షేక్స్పియర్, మిగెల్ డి సెర్వాంటెస్ వంటి మహానుభావులు ఈ రోజునే మరణించారు. అందుకే ఈ తేదీని సాహిత్యానికి అంకితం చేశారు. పుస్తకాలు మన జీవితంలో గురువుల వంటివి. అవి మనకు జ్ఞానం అందిస్తాయి. సృజనాత్మకతను పెంచుతాయి. మన ఆలోచనా శక్తిని విస్తరింపజేసి మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. పుస్తకాలు చదవడం ద్వారా మనం ప్రపంచాన్ని తెలుసుకోవచ్చు. చరిత్ర, విజ్ఞానం, సాహిత్యం, తత్వశాస్త్రం – ఇవి అన్నీ పుస్తకాల ద్వారా మనకు అందుతాయి. ప్రపంచంలో ప్రతి జీవికి మరణం ఉంది. కానీ పుస్తకానికి మరణం లేదు. మన ప్రథమ భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ రచించిన గ్లిమ్‌సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ, డిస్కవరీ ఆఫ్ ఇండియా, మహాత్మా గాంధీ రచించిన ఇండియన్ రూల్స్, మై ఎక్స్‌పీరియన్స్ విత్ ట్రూత్, తెలుగులో శ్రీశ్రీ రచించిన మహా ప్రస్థానం, ఖడ్గ సృష్టి, గుడిపాటి వెంకటాచలం రచించిన, ఆమె, మైదానం, స్త్రీ లాంటి పుస్తకాలు ఎంతో విలువైనవి. ప్రముఖ సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగంగారు చెప్పిన 'పాత చొక్కా తొడుక్కో, కానీ కొత్త పుస్తకం కొనుక్కో మాటలో పుస్తకం విలువ తెలుపుతుంది. ఉద్యమాలు, ఆందోళనలు చేసే ముందు నాయకుల గత చరిత్ర తెలుసుకోవటానికి పుస్తక పఠనం ఎంతో అవసరం. విద్యార్థులు, ఉద్యోగాన్వేషణ చేసేవారు, పోటీ పరీక్షలకు పోటీ పడేవారు ఖచ్చితంగా పుస్తకాలు చదవాలి. నేడు సాంకేతికత పెరిగి చదివే అలవాటు తగ్గిపోతోంది. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా కారణం గా పిల్లలు, యువత చదువుకు దూరమవుతున్నారు.ఇప్పటికాలంలో ఈ–బుక్స్, ఆడియో బుక్స్ వంటి ఆధునిక రూపాల్లో కూడా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. అయినప్పటికీ, పుస్తకాన్ని చేతితో పట్టుకుని చదివే అనుభవం ప్రత్యేకమైనది. చదవటం జీవితాన్ని మారుస్తుంది. ప్రతి రోజు ఒక వ్యక్తి కొంత సమయం పుస్తక పఠనం చేస్తే అతని వ్యక్తిత్వంలో మార్పు వస్తుంది.

*(ఏప్రిల్ 23న 'వరల్డ్ బుక్ అండ్ కాపీ రైట్ డే')*

ఆళవందార్ వేణు మాధవ్, 8686051752

# తమిళనాడు ఓటరు తీర్పు ఎటువైపు?

తమిళనాడుపై ఏప్రిల్ మాసపు ప్రచండ ఎండలు ప్రసరిస్తుండగా, రాజకీయ ఉష్ణోగ్రత కూడా అంతే తీవ్రంగా పెరుగుతోంది. ఇటీవలి కాలంలో అత్యంత అనూహ్యమైన అసెంబ్లీ ఎన్నికలలో ఒకటిగా నిలిచే అవకాశం ఉన్న ఈ రాష్ట్రం ఏప్రిల్ 23న పోలింగ్‌కు వెళ్తోంది. ద్రవిడ మున్నేట్ర కళగం (డిఎంకె), ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం (ఎఐడిఎంకె) మధ్య సాంప్రదాయకంగా సాగుతున్న ద్వైపాక్షిక పోటీకి, రాజకీయనాయకుడిగా మారిన సినీనటుడు జోసెఫ్ విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టివికె) అనే ఆకర్షణీయమైన కొత్త శక్తి ప్రవేశంతో విఘాతం కలుగుతోంది.

గత ఐదేళ్లుగా డిఎంకె, ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ నేతృత్వంలోని కాంగ్రెస్, వామపక్ష పార్టీలు, ఇతర చిన్న పార్టీల కూటమి సహకారంతో తమిళనాడును పాలిస్తోంది. మద్దతును పటిష్టం చేసుకోవడానికి ప్రభుత్వం ఎక్కువగా ప్రజాకర్షక పథకాలపై ఆధారపడింది. అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలు, కుటుంబపెద్దలైన మహిళలకు నెలకు రూ.1,000 భత్యం, పాఠశాల విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాలు, విస్తరించిన వైద్య బీమా, స్కాలర్‌షిప్‌లు వంటివి ఉన్నాయి. ఈ కార్యక్రమా లు మొదట్లో అధికార పార్టీకి బలమైన ప్రయోజనాన్ని చేకూర్చా యి. కొన్ని నెలల క్రితం వరకు డిఎంకె తిరిగి అధికారంలోకి రావడం ఖాయంగా కనిపించింది.

కానీ ఎన్నికలు సమీపిస్తున్న కొలది ప్రతిపక్షాల ప్రచారంతో ఊపు కొంత తగ్గినట్టు కనిపిస్తోం ది. విచ్చలవిడి అవినీతి, బలహీనమైన శాంతి భద్రతలు, మహిళల భద్రతా సమస్యలు, మద్యం కుంభకోణం వంటి అంశాలతో డిఎంకెను ఇరకాటంలో పడేసేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. అయితే, ముందే ఊహించిన స్టాలిన్ ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోవద్దని వ్యూహరచన చేశారు. అందులో భాగంగానే చిన్న పార్టీలను తన కూటమిలో కూడగట్టారు. కమల్‌హాసన్ పార్టీ, విజయ్‌కాంత్ పార్టీలను అక్కున చేర్చుకోవడం ద్వారా సినీనటుడు విజయ్ పార్టీ ప్రభావాన్ని ఇతర నటుల అభిమానులతో బ్యాలెన్స్ చేసేందుకు ప్రయత్నం చేశారు. అలాగే ఎఐడిఎంకెలో జయలలితకు నమ్మినబంటుగా, మూడు సార్లు సిఎంగా పనిచేసిన పన్నీర్‌సెల్వంను డిఎంకెలో చేర్చుకొని ఎఐడిఎంకెను దెబ్బకొట్టారు. ముక్కోణపు పోటీ అయ్యే పక్షంలో ప్రతి ఓటు కీలకమని ఉద్దేశ్యంతో ఉప ప్రాంతీయ పార్టీలను కూడా చేర్చుకొని 26 పార్టీల కూటమితో ఎన్నికల బరిలో దిగాడు స్టాలిన్. అన్నిటికి మించి ఇటీవల కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ ముసుగులో తీసుకువచ్చిన డీలిమిటేషన్ బిల్లు ద్వారా దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని, ముఖ్యంగా తమిళనాడుకు మరింత అన్యాయం జరుగుతుందని తమిళుల గుండెల్లోకి తీసుకెళ్ళారు. మొండిగా కేంద్రం ముందుకే వెళ్తే 1960–70ల నాటి (హిందీ వ్యతిరేక) ద్రవిడ ఉద్యమం తప్పదని స్టాలిన్ పరోక్ష హెచ్చరికలు జారీ చేయడం ద్వారా ద్రవిడవాదాన్ని మరోసారి తట్టి లేపారు. పైగా తమకు మద్దతుగా ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను సైతం ప్రచారానికి తీసుకువచ్చారు. ఎఐడిఎంకె ముఖ్యమంత్రి అయితే పరిపాలించేది ఢిల్లీలోని బిజెపి అని కేజ్రీవాల్ అన్న మాటలు తమిళ ఓటర్లపై, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల వారిపై పనిచేస్తుందని డిఎంకె వర్గాలు నమ్ముతున్నాయి.

ఎడప్పాడి కె.పళనిస్వామి నేతృత్వంలోని ఎఐఎడిఎంకె...ఎన్‌డిఎ కింద భారతీయ జనతా పార్టీ (బిజెపి), చిన్న మిత్రపక్షాలతో సంకీర్ణాన్ని ఏర్పాటు చేసింది. సాంప్రదాయకంగా గ్రామీణ ప్రాంతాలలో, తమిళనాడులోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలలో బలంగా ఉన్న ఎఐఎడిఎంకె, తన కార్యకర్తల బలం, సంస్థాగత క్రమశిక్షణపై ఆధారపడుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా, ఇతర కేంద్ర నాయకులు ప్రచారం చేస్తున్నారు.

మొదట్లో ఎఐఎడిఎంకె వెనకబడినట్లు కనపడినప్పటికీ, కొంత పుంజుకుంది. కానీ, బిజెపితో జతకట్టడం ఆ పార్టీకి నష్టమే అవుతుందని చెబుతున్నారు. మరోవైపు బిజెపి గతంలో ఆ పార్టీ స్టార్ లీడర్‌గా ఉన్న అన్నామలైని పక్కనబెట్టడం ఆసక్తికర పరిణామం. ఎఐఎడిఎంకె తమ కార్యకర్తలు, జయలలిత ఇమేజీనే నమ్ముకుంది. అయితే, జయలలిత సన్నిహితురాలు శశికళ తమ వర్గీయులు కొంతమందిని పోటీపెట్టడం ఎఐఎడిఎంకెకు ఇబ్బంది కలిగించే అంశం.





ఈ ఎన్నికలలో అత్యంత ఆసక్తికరమైన పరిణామం తమిళ సినిమా అగ్రతారలలో ఒకరైన జోసెఫ్ విజయ్ రంగ ప్రవేశం. ఆయన 'తమిళగ వెట్రి కళగం' (టివికె) ప్రచార హోరు ఉధృతలూగించింది, ర్యాలీలు, రోడ్ షోలకు భారీ జనసమూహాలను ఆకర్షించింది.. చారిత్రాత్మకంగా డిఎంకె, కాంగ్రెస్‌లపైవు మొగ్గుచూపిన పట్టణ ప్రాంత యువత ఆయన వైపు మొగ్గు చూపుతున్నారని భావిస్తున్నారు. మొదట్లో ఆయన భార్య ఆరోపణలతో ఇబ్బంది పడినట్లు కనపడినప్పటికీ, ఇప్పుడు విడాకులకు దరఖాస్తు చేసుకోవడంతో ఆ అంశం పక్కకు పోయింది.

అయినప్పటికీ, విజయ్ గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. తమిళ సినీ ఇండస్ట్రీలో టాప్ హీరోలలో ఒకరైన విజయ్ కేవలం తన అభిమాన సంఘాలనే నమ్ముకున్నారు. పటిష్ట నిర్మాణం కలిగిన రెండు ద్రవిడ పార్టీలను ఎదుర్కొనే విషయంలో నిర్మాణం కంటే కరిష్మాపైనే ఆధారపడ్డారు. ఆకర్షణతో పాటు సంస్థాగత పటిష్టతను మేళవించిన ఎం.జి. రామచంద్రన్ లేదా జె. జయలలితలా కాకుండా విజయ్ నేరుగా ఎన్నికల బరిలోకి దిగారు. ఆయన సలహాదారులు చాలావరకు అనుభవం లేనివారు. బూత్ నిర్వహణ బలహీనంగా ఉంది. అభ్యర్థుల ఎంపిక అనుమానాలను రేకెత్తించింది. స్టార్ పవర్‌ను క్రమబద్ధమైన ఎన్నికల పనితీరుగా మార్చడం అంత సులభమైన పని కాదు. పైగా ఎంజిఆర్ నేరుగా రాజకీయ పార్టీ పెట్టలేదు. ఆయన డిఎంకెలో పనిచేశాక పార్టీ పెట్టి విజయవంతం అయ్యారు. ఆయన వారసురాలిగా జయలలితకు తరువాత ఆమోదం లభించింది. విజయకాంత్ సైతం మొదటి ఎన్నికల్లోనే సక్సెస్ కాలేదు. జయలలిత పార్టీతో పొత్తు పెట్టుకున్నాకే గణనీయమైన సీట్లు సాధించారు. తమిళనాడు ఎన్నికలు తరచుగా బూత్ స్థాయి సమీకరణ, తటస్థ ఓటర్లను సూక్ష్మంగా లక్ష్యంగా చేసుకోవడంపై ఆధారపడి ఉంటాయి, ఈ విషయా ల్లో టివికె బలహీనంగా ఉంది. స్వంతంగా విజయ్ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేనప్పటికీ, గణనీయమైన సంఖ్యలో ఓట్లు సాధించగలరని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే, ఆ చీల్చే ఓట్లు ఎవరివనేదే అసలు ప్రశ్న. ఆయన డిఎంకెనే టార్గెట్ చేస్తున్నందున ప్రభుత్వ వ్యతిరేక ఓటు ఎఐఎడిఎంకె, టివికెల మధ్య చీలితే డిఎంకెకు లాభం చేకూరే అవకాశమూ లేకపోలేదు.

ఏదేమైనప్పటికీ ఏప్రిల్ 23న జరిగే పోటీ ప్రధానంగా డిఎంకె, ఎఐడిఎంకెలతో పాటు, మూడో పక్షమైన టివికె కూడా ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు. విజయ్ పార్టీకి మంచి ఓట్లు లభిస్తే, అది భవిష్యత్తులో ఎఐఎడిఎంకె స్థానాన్ని భర్తీ చేసే అవకాశం లేకపోలేదు.

# ఓడింది మహిళా రిజర్వేషన్ కాదు... మోదీ దొంగనాటకం



ఎం. కోటేశ్వరరావు

దేశంలో సరికొత్త నాటక రాజకీయాలు అదీ మరోసారి మహిళల పేరుతో మొదలయ్యాయి. ప్రతిపక్షాల మద్దతు లేకుండా వీగిపోతుందని తెలుసు. వేదగణితం ప్రకారం కూడా మూడింట రెండువంతుల మెజారిటీ పాలక కూటమికి లేదు. అయినా కనీసం మాటమాత్రంగా సంప్రదింపులు జరపని అపర ప్రజాస్వామిక వాదులతో కూడిన ఎన్‌డిఎ పక్షాల కారణంగా నారీశక్తి ముసుగులో ప్రవేశపెట్టిన రాజ్యాంగసవరణ బిల్లు వీగిపోయింది. నారీ బిల్లు వీగిపోయిందని కొన్ని మీడియా సంస్థలు శీర్షికలు పెట్టాయి. మహిళల రిజర్వేషన్ బిల్లు చట్టమై గజెట్ నోటిఫికేషన్ కూడా విడుదల అయింది. ఓడిపోయింది మోదీ మరియు మద్దతు ఇచ్చిన ఆత్మాహుతి దళానికి చెందిన చంద్రబాబు, పవన్ కల్యాణ్, జగన్‌మోహనరెడ్డి బిల్లు మాత్రమే. కిందపడ్డా నాదే పైచేయి అన్నట్లు జగన్‌మోహనరెడ్డి మాట్లాడుతున్నారు. బిల్లును ఓడించిన పార్టీలు తాము ఏమి సాధించామో ఆత్మవిమర్శ చేసుకోవాలని ఉచిత సలహా ఇచ్చారు. మోదీకి మద్దతు ఇచ్చి వ్రతం చెడినా ఫలం దక్కని ఆ పెద్దమనిషి తానేమి సాధించారో చెప్పాలి. పచ్చి అబద్దాలతో ప్రకటన చేశారు. కేంద్రం ప్రతిపాదించిన 50శాతం పెంపుదలను ఆమోదించి ఉంటే అన్నారు. బిల్లులో అలాంటి పదజాలం ఉందో లేదో కూడా సరిచూసుకోకుండా జనాన్ని, తన గణాలను తప్పుదారి పట్టించారు. బిల్లును ఓడించారంటూ బుడిబుడి రాగాలు తీస్తున్న తెలుగుదేశం, జనసేన, బిజెపి నేతలతో కలసి వైసిపి నాయకులు కూడా సామూహిక రోదన కార్యక్రమాల్లో పాల్గొని ఉంటే జగన్ వ్రతం సంపూర్ణం అయి ఉండేది. దీన్లో కూడా ఎటూ కాకుండా పోయారు. నిడదవోలులో మూడు పార్టీల కూటమి దుకాణం పెడితే దానికి దగ్గరలో అయినా మోదీ ఓదార్పు యాత్రను జగన్ చేపట్టి ఉంటే సార్థకనామధేయుడై ఉండేవారు. దక్షిణాది, కుటుంబనియంత్రణ పాటించిన ఇతర రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా అడ్డుకోవటమే ప్రతిపక్షాలు సాధించిన అంశం. ఇది కూడా అర్థంగాకపోతే ఎక్కడైనా చికిత్సకు చేర్చటం మంచిది.

ఎప్పటికెయ్యది ప్రస్తుతమో అప్పటికా మాటలాడి తప్పించుకోవటం, మెప్పు పొందటంలో దేశంలో చంద్రబాబు నాయుడిని మించినవారు లేరని చెప్పవచ్చు. నిడదవోలు ప్రసంగంలో యుపిఎ పాలనలో మహిళా రిజర్వేషన్ గురించి పట్టించుకోలేదని చెప్పారు, సరే, 2014 నుంచి 2023వరకు తొమ్మిదేండ్లు నరేంద్రమోదీ ఏం చేశారన్న ఒక్క ముక్క నోటి నుంచి రాలేదు. రిజర్వేషన్ల బిల్లు చట్టంగా మారిన తరువాత కూడా గురువారం రాత్రి వరకు నోటిఫికేషన్ జారీ చేయని నిర్వాకం గురించి ప్రశ్నించలేదు. "నోటిఫికేషన్" ప్రాధాన్యత ఏమిటో అమరావతి గురించి చూసిన తరువాత చంద్రబాబుకు చెప్పాల్సిన పనిలేదు. తెలుగుదేశం ఉప్పు తిని విశ్వాసంగా ఉన్నవారు అనేకమంది ఉన్నారు. వారిలో జర్నలిస్టు ఆర్‌కె జగమెరిగిన బ్రాహ్మణుడు. ఏం చేద్దాం బ్రదర్ అని చంద్రబాబు అడిగి ఉంటే ఏ సలహా చెప్పేవారో ఆదివారం నాటి కొత్త పలుకు చూసిన తరువాత అర్థం అవుతుంది."కేంద్ర ప్రభుత్వంలో కీలక భాగస్వామి అని అందరూ భావిస్తున్న తెలుగుదేశం పార్టీకి కూడా సదరు బిల్లులో ఏముందో తెలియని స్థితి" అని రాశారు. చంద్రబాబు నాయుడిని చూసి జగన్‌మోహనరెడ్డి సానుభూతి చూపాల్సిన దుస్థితి. తనతో సంప్రదించకుండా మోదీ ఏ పనీ చేయరనే ధీమాతో ఉన్న చంద్రబాబు "కేంద్రమంత్రులకు ఫోన్లుచేసి అన్ని రాష్ట్రాలలో 50శాతం సీట్లు పెంచబోతున్న విషయం తెలుసుకున్నారు" అని ఆర్‌కె ముక్తాయించారు. ఆ ముక్క అసలు బిల్లులో పెట్టలేదని తన పత్రికలోనే రాసిన విషయం తెలియదని అనుకోవాలా? చంద్రబాబుకు సైతం తెలియదని రాయటం వెనుక ఉన్న అంతరంగం ఏమిటి? తెలిసి ఉంటే బాబుగారు జాగ్రత్తపడి ఉండేవారు అని చెప్పటం కావచ్చు. లేకపోతే మీ మద్దతు తీసుకోవటం తప్ప మీరంటే మోదీకి లెక్కలేదు అని ఇరుకునపెట్టటానికి రాసి ఉండవచ్చు.

చంద్రబాబు నాయుడు కూడా బ్యూరోక్రాట్ మాదిరి వ్యవహరించారని ప్రవచించిన ఆర్‌కెకు అంతకు మించిన పెద్ద బ్యూరోక్రాట్ మోదీ గురించి తెలియదనుకోవాలా? తమను బలపరచటం తప్ప బాబుకు మరోదారి లేదన్నదే మోదీ ధీమా! గతంలో తెలుగుదేశం పార్టీ రాజ్యసభ పక్షం మొత్తాన్ని మింగివేసిన మోదీకి ఇప్పుడు తెలుగుదేశం పార్లమెంటరీ పక్షాన్ని స్వాహా చేయటం చిటికెలో పని. చంద్రబాబు అండ్ కో కు మోదీ ఏం చేసినా బలపరచటం తప్ప మరో మార్గం లేదు. అందుకే అన్నీ తెలిసి రాజ్యాంగసవరణ బిల్లును బలపరచి తన కాళ్లను తానే నరుక్కొనేందుకు కూడా సిద్ధపడక తప్పలేదు.

భవిష్యత్‌లో కూడా జనాభా ప్రాతిపదికన అది 2011 అయినా 2027 లెక్కల ప్రకారమైనా లోక్‌సభ సీట్లను కేటాయించాలని చూస్తే మరోసారి ఇదే సమస్య పునరావృతం అవుతుంది. కుటుంబనియంత్రణ పథకాన్ని అమలు చేసిన తరువాత 1961–71 జనాభాలెక్కల్లో వెల్లడైన వ్యత్యాసాన్ని గమనించి ఇందిరాగాంధీ ముందు చూపుతో రాజ్యాంగ సవరణద్వారా 25 సంవత్సరాల పాటు లోక్‌సభ సీట్ల పెంపుదలను స్థంభింప చేశారు. ఎందుకంటే హిందీని బలవంతంగా రుద్దేందుకు ప్రయత్నం చేసి మూర్ఖపు చర్యతో అంతకు ముందు తమిళనాట తలెత్తిన నిరసన ఏమిటో ఆమెకు అవగతం అయింది. తరువాత వాజ్‌పేయి కూడా ఇతర పార్టీల మద్దతు మీద ఆధారపడిన కారణంగా ఆ కందిరీగల తుట్టెను కదిపేందుకు సాహసించలేదు. మరోసారి పాతిక సంవత్సరాల స్థంభన విధించారు. తన రూటే సపరేటు(ఇతరుల మార్గంలో నడవను) అన్నట్లుగా మోదీ వ్యవహరించారు. మహిళల రిజర్వేషన్ బిల్లు రెండేళ్లకు పూర్వమే చట్టరూపం దాల్చింది. దాన్ని ఎవరూ మార్చలేరు. అయినా సవరణ బిల్లు పేరుతో కొన్ని రాష్ట్రాలకు అన్యాయం, కొన్నింటికి విపరీత లబ్ధికలిగే పద్ధతిలో సంఖ్య పెంచి జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలన్న లంకెపెట్టటమే అసలు వివాదానికి కారణమైంది. మహిళల పేరు చెప్పి భావోద్వేగపూరిత బెదిరింపులకు(ఎమోషనల్ బ్లాక్‌మెయిల్)పూనుకున్నారు. మీరు గనుక మేం చెప్పినట్లు ఆమోదించకపోతే మాకే లాభం అన్నారంటే అర్థం ఏమిటి? మీ గురించి వ్యతిరేకతను రెచ్చగొడతాం అని చెప్పటమే. చిత్తశుద్ధి ఉన్నవారెవరైనా అలాంటి పరిస్థితే వస్తుందనుకుంటే వేరే పదజాలాన్ని ఉపయోగిస్తారు. పెంచిన 50 శాతం సీట్లను రాష్ట్రాలకు ఇప్పుడున్న సీట్ల దామాషా ప్రకారం కేటాయిస్తామంటే గుడ్డిలో మెల్లమాదిరి అన్ని పార్టీలూ అంగీకరించి ఉండేవి.

అసలు రాజ్యాంగ సవరణ ప్రతిపాదన తేకముందు అమిత్ షా మొదలు బిజెపి గల్లీ లీడరు వరకు అన్ని రాష్ట్రాలకు అలాగే పంచుతామని చెప్పారు. తీరా బిల్లులో ఆ ప్రస్తావనే లేదు. రెండు రోజులు పాటు పార్లమెంటు లోపలా వెలుపలా ప్రభుత్వ ప్రతిపాదనతో కొన్ని రాష్ట్రాలకు గలిగే నష్టం, లబ్ధి గురించి వివరంగా చర్చ జరిగింది. అయినప్పటికీ ఎలాంటి మార్పులు, చేర్పులు చేయకుండా సరిగ్గా ఓటింగ్‌కు వెళ్లే ముందు అమిత్‌షా ప్రతిపక్షాలను తీవ్రంగా దుయ్యబట్టి మీరు గనుక మా షరతుకు అంగీకరిస్తే 50శాతం చేరుస్తామని అన్నారు. అంతకు ముందు బిజెపి నేతలు ఇరవై నాలుగు గంటలపాటు అలాంటి లీకులు ఇచ్చారు, చివరికి తమ ప్రభుత్వానికి ఆక్సిజన్ అందిస్తున్న తెలుగుదేశం పార్టీ ఎంపిలకు అదే చెప్పారు. అయినా బిల్లులో ఎలాంటి మార్పులు చేయకుండా నాటకమాడారు. మహిళా రిజర్వేషన్ చట్టం అమలుకు 2023 నుంచి గజెట్ నోటిఫికేషన్ జారీ చేయకుండా గురువారం రాత్రి ఆ పనిచేశారు.

స్వంత మిత్రులనే తప్పుదారి పట్టించి మోసంచేసిన బిజెపి మంత్రుల మాటలను ఎవరు నమ్ముతారు. చివరికి అదే జరిగింది. బిల్లు ఓడిపోయింది. అలాంటి పరిణామం జరుగుతుందని ముందే తెలుసుగనుకనే వారు ప్రతిపక్షాల మీద దుమ్మెత్తి పోసే నినాదాలతో కూడిన ప్లకార్డులను సిద్ధం చేసుకొని పార్లమెంటు ప్రాంగణంలో దాచబట్టే వెంటనే నిరసన పేరుతో వీధుల్లో ఊరేగారు. ఇప్పటికైనా నియోజకవర్గాల పునర్విభజన పక్కనబెట్టి 543 స్థానాల్లో 33 శాతం రిజర్వేషన్ అమలుకు పూనుకోవాలి. 2023 చట్టంలో తదుపరి జనాభా లెక్కల తరువాత అమలు అని లంకె పెట్టినందున దాన్ని సవరించేందుకు ఇప్పుడు జరుగుతున్న జనాభా లెక్కల ప్రాతిపదికన పార్లమెంటు సీట్ల సంఖ్యను మార్చకుండా పునర్విభజన చేసేందుకు చట్టసవరణ చేయాలి. అప్పుడు ఎవ రికీ ఇబ్బంది ఉండదు. మహిళలూ క్షమించండి అంటూ ప్రకటించిన మోదీ చిత్తశుద్ధికి ఇప్పుడు పరీక్ష ఎదురుకానుంది.

## నల్లగొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసిబి దాడులు



**ప్రజాపక్షం/ నల్లగొండ:** పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై గురువారం అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు.కార్యాలయంలో సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈతనిఖీలు చేపట్టినట్లు సమాచారం.రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అధికారిక ఫీజులకు అదనంగా ప్రైవేట్ సిబ్బంది ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు ఏసీబీకి అందినట్లు తెలుస్తోంది. ఈ ఫిర్యాదుల ఆధారంగా అధికారులు కార్యాలయంలోని పలు ఫైళ్లను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు.ప్రత్యేకంగా ప్రైవేట్ వ్యక్తుల ద్వారా జరుగుతున్న ఆన్‌లైన్ చెల్లింపులు,వాటి లావాదేవీలపై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు.అధికారుల పేరుతో ప్రైవేట్ సిబ్బంది నగదు వసూలు చేస్తున్నారా అనే కోణంలో కూడా విచారణ కొనసాగుతోంది.కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు,రిజిస్ట్రేషన్ ఫీజుల చెల్లింపుల విధానం, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై అధికారులు సవివరంగా రాత్రి వరకు పరిశీలించారు.తనిఖీల కారణంగా కార్యాలయంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఏసీబీ దాడులపై పూర్తి వివరాలు ఇంకా వెలుగులోకి రావాల్సి ఉంది.

## ఆక్రమిత భూముల పరిశీలన



**ప్రజాపక్షం/చిట్యాల :** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయానికి చెందిన భూమి ఆక్రమణలకు గురౌతున్నాయన్న గ్రామస్థుల ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జె శ్రీనివాస్ బుధవారం అట్టి భూములను పరిశీలించారు. గ్రామానికి చెందిన పలువురు ఆలయ భూముల ఆక్రమణలపై గతంలో పలు మార్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో రెవిన్యూ అధికారులు గత సంవత్సరం నవంబర్ 24న భూములను సర్వే చేయించి హద్దులను నిర్ణయించడం జరిగింది. కాని కంచెను ఏర్పాటు చేయలేదు. ఈనేపథ్యంలో గ్రామస్థులు తిరిగి కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా నేడు జాయింట్ కలెక్టర్ సంభందిత అధికారులతో కలసి భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్థుల అభిప్రాయాలను తీసుకున్నారు. భూముల పరిశీలన అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతుల పేరు చెప్పి ఈ భూములలో భారీ యంత్రాలతో ఎలాంటి పనులు చేపట్టినా, బిటి రోడ్డు గాని, సిమెంట్ రోడ్లు గాని వేసిన చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని, పూర్తి స్థాయిలో విచారణ పూర్తి అయ్యేంత వరకు ఇక్కడ పనులను ఎవ్వరూ చేయకూడదని, ఎలాంటి వెంచర్లకు గ్రామ పంచాయతీ వారు అనుమతులను ఇవ్వకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటం వెంకటేష్, గ్రామ ప్రముఖులు పొట్లపల్లి చిన్నస్వామి, చేకూరి గణేష్, నీలకంఠం లింగస్వామి, పున్న విష్ణు, పొట్లపల్లి సుభాష్, తెలుసూరి నర్సింహ్మా, పొట్లపల్లి మురళి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తీర్పారి వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/చండూరు/ గట్టుప్పల:** ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పారి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం గట్టుపల్ మండల కేంద్రంలో ఇంటింటికి సిపిఐ అనే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా పలువురిని కలుస్తూ విరాళాలు సేకరించారు.అకాల వర్షాలు వడగండ్ల వానల కారణంగా ధాన్యం తడిసి రైతాంగం ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులు గత నెల రోజులుగా ధాన్యాన్ని పోసి కొనుగోలు కోసం ఎదురుచూస్తున్న అధికారులు ధాన్యం తరలింపులో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం,మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్,రైతు సంఘం జిల్లా కోశాధికారి కంపే దుర్గయ్య,మండల కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాస్ పాల్గొన్నారు.

## మేడే ఉత్సవాలను విజయవంతం చేద్దాం




**ప్రజాపక్షం/డిండి:** ప్రపంచంలో కార్మికుల దినోత్సవం మేడే ఉత్సవాలను వాడవాడనా జరుపుకోవాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం డిండి సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో 1886 మే 01న ప్రారంభమైన కార్మిక ఉద్యమం ప్రపంచ కార్మిక లోకానికి స్ఫూర్తిదాయకం అన్నారు. మేడే పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మిక సమస్యలు పరిష్కారం కోసం ఎనిమిది గంటల పని దినంకై ఎన్నో పోరాటాలు నిర్వహించి కార్మికుల పట్ల నిలిచినటువంటి ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ అని అన్నారు. ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బుసిపాక లింగమయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి దేవయ్య, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షులు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో రేషన్ షాపు డీలర్ల పదవులు ఖాళీగా ఉన్నందున ఖాళీగా ఉన్న గ్రామాలలో డీలర్ల నియామకానికి దరఖాస్తు చేసుకోవాలని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి అర్హత కలిగిన ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 22 నుండి 29 వరకు దరఖాస్తులను రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం దేవరకొండ ఆర్డీవో కార్యాలయాన్ని సంప్రదించాలని అన్నారు.

# తొలి రోజు..తొలి బస్సు నుంచే...

# ఆర్‌టిసిలో సమ్మె..








నల్లగొండ జిల్లాలో డిపోలకే పరిమితమైన బస్సులు

బస్సుల కోసం బస్టాండ్లలో ప్రయాణికుల ఎదురు చూపులు

డిపోల ఎదుట కార్మికుల నిరసనలు

సమ్మెకు మద్దతుగా నల్లగొండలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,సిపిఐ నేతలు సంఘీభావం

సూర్యాపేట, కోదాడ డిపోల నుండి అద్దె బస్సులు మినహా ఒక్క బస్సూ రోడ్డు ఎక్కలేదు









**ప్రజాపక్షం/నల్లగొండ :** ఆర్‌టిసి పరిరక్షణతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్మికులకు ఇచ్చిన హామీల అమలు కోసం ఆర్‌టిసి జేఏసీ చేపట్టిన సమ్మె మొదటి రోజు విజయవంతంగా సాగింది. తొలి బస్సు నుంచే కార్మికులు విధులను బహిష్కరించి సమ్మెలోకి వెళ్లారు.నల్లగొండ జిల్లా పరిధిలోని నల్లగొండ,దేవరకొండ,నార్కట్ పల్లి బస్సు డిపోల నుంచి సంస్థకు చెందిన బస్సులతో పాటు అద్దె బస్సులు కూడా రోడ్లపైకి రాకుండా డిపోలకే పరిమితమయ్యాయి. దీంతో సాధారణ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రయాణికులు బస్టాండ్లకు చేరుకుని గంటల తరబడి బస్సుల కోసం ఎదురుచూశారు.బస్సులు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి అధిక చార్జీలు చెల్లిస్తూ ప్రయాణం కొనసాగించారు.డిపోల ఎదుట ఆర్‌టిసి కార్మికులు నిరసనలు చేపట్టి,తమ డిమాండ్లు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. సమ్మెకు మద్దతుగా సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం నల్లగొండలో కార్మికులకు సంఘీభావం తెలిపారు. సీపీఐ నాయకులు కూడా సమ్మెలో పాల్గొని ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లకు పూర్తి మద్దతు ప్రకటించారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట :** తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్‌టిసి ఉద్యోగులు బుధవారం చేపట్టిన సమ్మె విజయవంతమైంది. జిల్లాలోని సూర్యాపేట, కోదాడ డిపోల నుండి అద్దె బస్సులు మినహా ఒక్క బస్సు రోడ్డు ఎక్కలేదు. డిపోలకే బస్సులు పరిమితం కావడంతో ప్రయాణికులు తీవ్ర అవస్తలు పడ్డారు. దీంతో బస్టాండులు ప్రయాణికులు లేక వెలవెలబోయాయి. ఆర్‌టిసి కార్మికులందరూ యూనియన్‌లకు అతీతంగా డిపోల వద్ద బైటాయించి తమ నిరసన తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు తన మ్యానిఫెస్టోలో ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, ఉద్యోగులకు ఉద్యోగభద్రత కల్పిస్తామంటూ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు అయినా ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. ప్రైవేటుపరం చేయాలనే కుట్రలో భాగంగా నూతనంగా ప్రైవేటు సంస్థలకు చెందిన ఎలక్ట్రికల్ బస్సులను నడుపుతుందన్నారు. ఆర్‌టిసి కార్మికులు చేపట్టిన సమ్మెకు సిపిఐ, సిపి ఎం, టిఆర్‌పి నాయకులు తమ మద్ధతు ప్రకటించారు.

### సమ్మెకు సిపిఐ, ఎఐటియుసి మద్దతు

**ప్రజాపక్షం/దేవరకొండ:** తెలంగాణ ఆర్టీసి ఉద్యోగుల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం దేవరకొండ పట్టణంలోని ఆర్టీసి కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆర్టీసి డిపో వద్ద సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు, సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు మైనోద్దిన్‌లు మాట్లాడుతూ తక్షణమే ఆర్టీసి ఉద్యోగుల, కార్మికుల డిమాండ్లను ఆర్టీసి యాజమాన్యం పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తూ కార్మికులకు అండగా ఉంటూ సమస్యల పరిష్కారం అయ్యే వరకు ఉద్యమాలు చేస్తామని ఉద్యమాల ద్వారానే సాధించుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆంజనేయులు, సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు వెంగలయ్య, మల్లయ్య, శ్రీను, వహబ్, వెంకటయ్య, వీరయ్య, ఆర్టీసి జేఏసి నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** రాష్ట్రవ్యాప్తంగా ఆర్‌టిసి కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని చేస్తున్న సమ్మెకు సిపిఐ, ఏఐటియుసి సంపూర్ణ మద్ధతు ఉంటుందని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం పట్టణంలోని ఆర్‌టిసి డిపో ముందు నిర్వహిస్తున్న సమ్మెలో ఆర్‌టిసి కార్మికులకు మద్ధతు తెలిపి మాట్లాడారు. ఏఐటియుసి ఆర్‌టిసి నాయకులు సేవ్య, నాయకులు, ఎండి పాషా, ఏడెల్లి శ్రీకాంత్, ఆర్‌టిసి కార్మికులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ:** సూర్యాపేట జిల్లా కోదాడలో ఆర్టీసీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా డిపోలో రాత్రి నుంచే ఆందోళనకు దిగారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని, కార్మిక సంఘాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ డిపో ముందు నిరసనలు తెలిపారు. సమ్మె ప్రభావంతో కోదాడ డిపో నుంచి బస్సులు బయటకు కదలకుండా నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో అన్ని ఆర్టీసీ కార్మిక సంఘాలు, సిపిఎం, సిపిఐ పార్టీలు మద్దతు తెలిపాయి.





## తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలి

కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్సీ సత్యం

రైతులకు గిట్టుబాటు ధర కల్పించి వెంటనే ఆదుకోవాలి



**ప్రజాపక్షం/నాంపల్లి :** మండల వ్యాప్తంగా ఈదురు గాలులు,వడగండ్ల వానతో తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం నాంపల్లి మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహసీల్దార్ గూగులోతు దేవసింగ్,మండల వ్యవసాయ అధికారి శివ,రైతులతో కలిసి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సందర్శించి,పరిశీలించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్సీ ఎలాంటి షరతులు విధించకుండా తక్షణమే తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, అధికారులతో మాట్లాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వడ్ల కొనుగోలు వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను అమ్ముకుని కొంత ఉపశమనం పొందాలని ఆశిస్తున్న సమయంలో మంగళవారం భారీగా కురిసిన వడగండ్ల వానతో ధాన్యం తడిసి ముద్దవడంతో పాటు కొంత ధాన్యం వరదలో కొట్టుకుపోయిందన్నారు.పొలాల్లో నేలకొరిగిన గింజలు రాలిపోవడం,కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.వడగండ్ల వానతో అన్నదాతలకు అపార నష్టం కలిగిందని, ప్రభుత్వం కేటాయించిన గిట్టుబాటు ధరకే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. అంజయ్యచారి,మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్,సహాయ కార్యదర్శి నేతాళ్ల రాజు,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జనంపాట జగన్,మండల కార్యవర్గ సభ్యులు ఊరుపాక వెంకటయ్య,కోరే సత్తయ్య,పల్లె సైదులు,నేరెళ్ల సైదులు,పెద్దాపురం సర్పంచ్ పల్లె వెంకటేష్,జెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అధికారికంగా జరిగే ఎరుకల నాంచారమ్మ జాతరను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** భూదాన్ పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో ఈ నెల 29, 30, మే 01 మూడు రోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్న ఎరుకల నాంచారమ్మ జాతరను విజయవంతం చేయాలని అధికారులతో పాటు గ్రామస్తులను చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఏర్పాట్లపై అధికారులూ అఖిలపక్ష నాయకులు దేవాలయం కమిటీ సభ్యులు గ్రామస్తులతో సమీక్షా సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ రాష్ట్ర జాతరలో అమ్మవారిని పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు పలు ప్రజా ప్రతినిధులు భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకోనున్నారు. కాబట్టి అన్ని ప్రత్యేక సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దేవాలయానికి, ఉత్సవాలకు సంబంధించి ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి అసౌకర్యాలకు తావు లేకుండా వ్యవహరించాల్సిన బాధ్యత అధికారులదని గుర్తుచేశారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ అధికారి, ఎండీఓ భాస్కర్, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, ఎంవో శ్రీవాణి, ఎస్సై భాస్కర్ రెడ్డి, గ్రామ సర్పంచ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత

ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**ప్రజాపక్షం/నకిరేకల్:** రైతులు పండించిన ధాన్యం విక్రయంలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా తూకం, చెల్లింపుల్లోపూర్తి పారదర్శకత పాటించాలని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులను ఆదేశించారు.బుధవారం నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కట్టంగూర్,నకిరేకల్,కేతపల్లి మండలాల రెవెన్యూ,సివిల్ సప్లయ్ అధికారులతో ధాన్యం సేకరణపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతుకు అందేలా యంత్రాంగం కట్టుదిట్టంగా పనిచేయాలని ఆయన సూచించారు.ఎండ తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు,చలువ పందిరిలు కనీస వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. తూకంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా వ్యవహరించాలని,ధాన్యం సేకరణ వెంటనే వివరాలు ఆన్‌లైన్ చేసి నిర్ణీత గడువులోగా చెల్లింపులు జరిగేలా చూడాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించి, జాప్యం జరిగితే తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని,అధికారులు సమన్వయంతో పనిచేసి కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో తహసీల్దార్లు యశ్వంత్ రాజ్,రమాదేవి, సివిల్ సప్లయ్ శాఖ అధికారులు జ్యోతి మాజీ సర్పంచ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**అవినీతి బయటపడుతుందని స్టేలు తెచ్చుకుంటున్న బిఆర్‌ఎస్**

కాళేశ్వరం ప్రాజెక్టులో నాణ్యత, నిర్మాణ లోపాల కారణంగా వేలాది కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయ్యిందని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం విమర్శించారు.క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీసీ ఘోష్ కమిషన్ నియామకాన్ని బిఆర్‌ఎస్ మొదటి నుంచి వ్యతిరేకిస్తోందని,అవినీతి బయటపడుతుందనే భయంతో కోర్టులను ఆశ్రయించి స్టేలు తెచ్చుకుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నాల రాఘవరెడ్డి,లింగాల వెంకన్న,చౌగోని శ్రీనివాస్ ఇతరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిలువు దోపిడీ!

క్వింటాకు 4 నుంచి 6 కిలోల అక్రమ కోత.. రైతుల ఆవేదన

పత్తాలేని తిప్పర్తి పిఎస్‌సిఎస్ అధికారులు






**ప్రజాపక్షం/మాడుగులపల్లి :** మండలంలోని ఇందుగుల గ్రామంలో తిప్పర్తి పిఎస్‌సిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తీవ్ర దోపిడీకి గురవుతున్నారు.కేంద్రం ప్రారంభమైన నాటి నుంచి సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతులను నిలువునా ముంచుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించేందుకు వచ్చిన రైతుల వద్ద ఒక్కో క్వింటాకు ఏకంగా 4 నుంచి 6కిలోల వరకు అక్రమంగా కోత విధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోజుల తరబడి కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నా కూడా పీఏసీఎస్ అధికారులు, సిబ్బంది ఎవరూ అటువైపు కన్నెత్తి చూడటం లేదని పత్రికా విలేకరుల ఎదుట తమ గోడును వెళ్లబోసుకున్నారు.అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే కొనుగోలు కేంద్రంలో ఈతరహా అక్రమాలకు పాల్పడుతున్నారని రైతులు మండిపడ్డారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర దక్కకపోగా,ఇలా తూకాల్లో బహిరంగంగా మోసాలకు పాల్పడితే తాము అప్పుల పాలై రోడ్డున పడాల్సిందేనని కన్నీటి పర్యంతమయ్యారు.ఇకనైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఇందుగుల ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు. విధులకు గైర్హాజరవుతున్నపిఎస్‌సిఎస్ సిబ్బందిపై,తూకాల్లో అక్రమ కోత విధించే వారిపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని రైతాంగం కోరుతోంది.



## అభివృద్ధిలో జర్నలిస్టులది విశేష భూమిక

### చార్మినార్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి

**ప్రజాపక్షం/చాంద్రాయణగుట్ట:** రాష్ట్రాభివృద్ధిలో జర్నలిస్టులు విశేష భూమిక పోషిస్తున్నారని.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ గురుతర బాధ్యత నిర్వహిస్తున్నారని చార్మినార్ జెడ్‌సీ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (హెచ్ ఒజెఎ) ఆధ్వర్యంలో ముద్రించిన డైరీ2026ను టీయుడబ్ల్యూజె కార్యదర్శి, అసోసియేషన్ ప్రధాన సలహాదారులు వరకాల యాదగిరి, హెచ్‌యుజె ఉపాధ్యక్షుడు, అసోసియేషన్ ప్రధాన సలహాదారులు వి.వెంకటాచారి, హెచ్‌యుజె సంయుక్త కార్యదర్శి, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.భరతాచారి, హెచ్‌యుజె, అసోసియేషన్ కోశాధికారి కల్పగూరి శ్రవణ్ కుమార్, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు టి.సాయి కిరణ్, కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్‌రావులతో కలిసి నర్కిపూల్ బాగ్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో జెడ్‌సి శ్రీనివాస్‌రెడ్డి డైరీని ఆవిష్కరించారు. అనంతరం జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన డైరీ2026 ఎంతో ఉపయుక్తంగా ఉందన్నారు.



## రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నదా?

**ప్రజాపక్షం/సనత్‌నగర్:** రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నదా? అనే అనుమానాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. బుధవారం ఆయన ఐడిఎచ్ కాలనీలోని పార్థివాడలో అడివి మైసమ్మ ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ... పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వంలో ఏ రోజు కూడా లేని తాగునీరు, విద్యుత్ సమస్య లేదని..అయితే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా సమస్యలపై అవగాహన లేదని, ప్రతిపక్ష పార్టీలపై బూతులు మాట్లాడటం, అక్రమ కేసులు పెట్టడమే పనిగా పెట్టుకుందని ధ్వజమెత్తారు. ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుతో విసిగిపోయారని, రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఎమ్మెల్యే వెంట పద్మారావునగర్ బిఆర్‌ఎస్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్‌రాజు, నాయకులు ఏసూరి మహేష్, అంబులెన్స్ సురేష్, మహేందర్‌గౌడ్, లక్ష్మీ పతి తదితరులు ఉన్నారు.



## బాలుడికి పునర్జన్మ ప్రసాదించిన 'అంకుర'

**ప్రజాపక్షం/బంజారాహిల్స్:** చిన్నతనం నుంచే ప్రాణాంతకమైన ఆరోగ్య సమస్యలతో పోరాడుతున్న ఓ 8 ఏళ్ల బాలుడికి హైదరాబాద్‌లోని అంకుర మహిళా, బాలల ఆసుపత్రి వైద్యులు కొత్త జీవితాన్ని ప్రసాదించారు. ఏడు శస్త్రచికిత్సలు చేసినా నయం కాని సంక్లిష్ట వ్యాధిని, అత్యాధునిక జన్యు పరీక్షలు, సమన్వయ చికిత్సతో అంకుర వైద్య బృందం విజయవంతంగా నయం చేసింది. ఈ మేరకు బంజారాహిల్స్‌లోని తమ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యులు వివరాలను వెల్లడించారు. పీడియాట్రిక్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ పరిజాత రామ్ త్రిపాఠి మాట్లాడుతూ..ఇది చాలా సంక్లిష్టమైన కేసు అన్నారు.



## బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి

### వెస్ట్‌జోన్ డిసిపి ఎ.రమణారెడ్డి

**ప్రజాపక్షం/జూబ్లీహిల్స్:** బక్రీద్ పర్వదినాన్ని ముస్లింలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని వెస్ట్‌జోన్ డీసీపీ ఎ.రమణారెడ్డి సూచించారు. అదే క్రమంలో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. జూబ్లీహిల్స్ జోన్‌కు సంబంధించిన బక్రీద్ సమన్వయ సమావేశం బుధవారం మధురానగర్‌కాలనీలోని సాగి రామకృష్ణంరాజు కమ్యూనిటీ హాల్లో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, అక్రమ పశువుల రవాణా నిరోధం, పశువైద్య విస్తరణ, మత సామరస్యాన్ని కాపాడుకోవడం, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, జంతు సంక్షేమ నిబంధనల అమలు వంటి కీలక ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. సమావేశంలో అదనపు డిసిపి శ్రీకాంత్, మధురానగర్ ఎస్‌హెచ్‌ఓ ప్రభాకర్, ఎస్‌ఐ సుష్మ, డిసి ఎ.సురేష్ పాల్గొన్నారు.



## మాజీ కార్పొరేటర్ జన్మదిన వేడుక

**ప్రజాపక్షం/అబిడ్స్ :** ముఖ్య నేతల సమక్షంలో గన్‌ఫౌండ్రీ డివిజన్ మాజీ కార్పొరేటర్ మమత గుప్త పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేణుగోపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ మొహమ్మద్ ఫహీమ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు సురేష్, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు నాగభూషణం, డాక్టర్ రవిబాబు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులకు అత్యుత్తమ సౌకర్యాలు



### హజ్ యాత్రకు వెళ్లనున్న 10 వేల మంది యాత్రికులు

### మైనారిటీ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్ నుండి ప్రయాణించే సుమారు 10 వేల మంది యాత్రికులకు ఉత్తమ సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ అన్ని శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ హజ్ 2026 ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రవాణా, భద్రత, వైద్య సేవలు, విమానాశ్రయ సమన్వయం, యాత్రికుల సంక్షేమ చర్యలు సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి అజారుద్దీన్ అధ్యక్షతన బుధవారం తెలంగాణ సచివాలయంలో హజ్2026 ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ నుండి జెడ్డాకు హజ్ చార్టర్ విమానాలు మే 4 నుండి మే 21 వరకు నడవనున్నాయని, తిరుగు ప్రయాణ విమానాలు మదీనా నుండి హైదరాబాద్‌కు జూన్ 11 నుండి జూన్ 26 వరకు కొనసాగనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హజ్ యాత్రికులకు హజ్ హౌస్‌లో సౌకర్యవంతమైన వసతి కల్పించాలని కోరారు. త్వరితగతిన డాక్యుమెంటేషన్, బోర్డింగ్ పాస్ సేవలతో పాటు సరైన వైద్య పరీక్షలు, టీకా శిబిరాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హజ్ హౌస్ నుండి విమానాశ్రయానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని, సులభమైన లగేజీ నిర్వహణ వ్యవస్థతో పాటు మహిళా యాత్రికులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలన్నారు. వృద్ధులకు ప్రత్యేక సహాయం, ఏరో బ్రిడ్జ్ సదుపాయం, నమాజ్, వుజూ, పారిశుద్ధ్య సౌకర్యాలు, 24 గంటల భద్రత, జనసందోహ నియంత్రణ, సంక్షేమానికి తొలి ప్రాధాన్యం కల్పించాలన్నారు. వృద్ధులు, మహిళలు, తొలిసారి హజ్ యాత్రకు వెళ్తున్న వారికి మంత్రి అజారుద్దీన్ అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అధికారులు తెలిపారు. వారు గౌరవప్రదంగా, ప్రశాంతంగా తమ ఆధ్యాత్మికయాత్ర పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలీస్, విమానాశ్రయ అధికారులు, జిహెచ్‌ఎంసి, ఆర్‌టిసి, ఆరోగ్య శాఖ, టిఎస్ ట్రాన్స్‌కో, ఫైర్ సర్వీసెస్, బిఎస్‌ఎన్‌ఎల్, బ్యాంకులు, హజ్ కమిటీ ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొని పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

**మైనారిటీలలో పెరుగుతున్న విశ్వాసం**

పదవి చేపట్టినప్పటి నుండి మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తెలంగాణలో మైనారిటీల సంక్షేమానికి బలమైన చర్యలు చేపట్టారని, హజ్ ఏర్పాట్లు, విద్యా సహాయం, సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన చురుకైన పాత్రతో మైనారిటీ వర్గాల్లో విశ్వాసం పెరిగింది.

# నిలిచిన బస్సులు

### సాధారణ జనంపై ఆర్థిక భారం





**ప్రజాపక్షం/సిటీబ్యూరో :** డిమాండ్ల సాధనలో భాగంగా ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె బాట పట్టడంతో ప్రజారవాణా వ్యవస్థ స్తంభించింది. ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ప్రజలు ప్రైవేట్ రవాణా వ్యవస్థపై ఆధారపడాల్సి వచ్చింది. చాలా మంది సొంత వాహనాలను వినియోగించగా... ఆన్‌లైన్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీసులైన ఓలా, ఉబర్, ర్యాపిడో కోసం ప్రజలు పరుగులు పెట్టారు. మెట్రో, ఎంఎంటిఎస్ రైళ్లు అందుబాటులో ఉండటంతో ప్రయాణీకులు ఒకింత ఊపిరిపీల్చుకున్నారు. ముఖ్యంగా వేసవి నేపథ్యంలో మెట్రో రైళ్లలో ప్రయాణీకులు సేదతీరారని చెప్పవచ్చు. సమ్మె నేపథ్యంలో బస్‌స్టాపుల్లో ప్రయాణికులు లేకబోసిపోయి కనిపించాయి. క్యూర్ పరిధిలోని దాదాపు 1.40 కోట్ల మంది ప్రజల్లో సింహభాగం ప్రజలు ప్రజారవాణా వ్యవస్థపై ఆధారపడతారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో రోజుకు 40 లక్షల మంది ప్రయాణిస్తుండగా.. మెట్రో రైళ్లలో రోజుకు 5.50 లక్షల మంది రాకపోకలు సాగిస్తుంటారు. వివిధ పనుల నిమిత్తం ప్రజలు ప్రయాణిస్తున్న నేపథ్యంలో ఆర్టీసీ సమ్మె ప్రారంభం కావడంతో ప్రజలు ఒకింత ఆందోళనకు గురయ్యారు. తక్కువ ఖర్చుతో ప్రయాణించే వెలుసుబాటు ఉన్న ప్రజారవాణా వ్యవస్థ నిలిచిపోవడంతో విధిలేని పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యవస్థను ఆశ్రయించాల్సి వచ్చింది. దీంతో ప్రజలపై ఆర్థిక భారం పడింది. ఇదిలాఉండగా సమ్మె నేపథ్యంలో క్యూర్ పరిధిలోకి వచ్చే దాదాపు 30 డిపోల నుంచి ఒక్క బస్సు కూడా బయటకు రాలేదు. బస్సులన్నీ డిపోలకే పరిమితం కావడంతో ప్రయాణీకులకు వెసులుబాటు కల్పించేందుకు ఆర్టీసీ పలు ప్రాంతాల్లో అద్దె బస్సులను నడిపింది. కాలనీలు, వివిధ ప్రాంతాలకు ప్రజారవాణా అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ వాహనదారులు నిలువుదోపిడీకి దిగారు. ఇదిలాఉండగా... సమ్మె సామాన్యులకు సమస్యగా మారడంతో హైదరాబాద్ మెట్రో అదనపు ట్రిప్పులను చేపట్టింది. ఆర్టీసీ సమ్మె ముగిసేవరకూ 56 మెట్రో రైళ్లను నడపనున్నట్లు మెట్రో అధికారులు తెలిపారు. చివరి మెట్రో రైలు సర్వీస్ రాత్రి 11 గంటల తర్వాత వరకు పొడిగించి నడిపారు. అదే విధంగా ఎంఎంటిఎస్ సర్వీసులను పెంచారు. మెట్రో రైళ్లన్నీ ఉదయం నుంచి పూర్తి రద్దీగా మారాయి.

# వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలి

### ప్రభుత్వానికి సాధన కమిటీ డిమాండ్



**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** వెలుగుమట్ల భూదాన్ భూముల్లో నివసిస్తున్న పేదల ఇండ్లను అన్యాయంగా కూల్చివేయడాన్ని నిరసిస్తూ బాధితులకు వెంటనే న్యాయం చేయాలని 'వెలుగుమట్ల భూదాన్ భూముల సాధన కమిటీ' ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ ముఖ్య సలహాదారు సత్యనారాయణరెడ్డి, సభ్యులు కోటేశ్వరరావు, నూకల మల్లయ్య, వెంకటేశ్వరరావు, గంగమ్మ, కొమరమ్మ, కవిత మాట్లాడారు. 2014లో భూదాన్ బోర్డు చైర్మన్ సుమారు 31 ఎకరాల 7 గుంటల భూమిని 900 మంది పేదలకు తలా 100 గజాల చొప్పున కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. కొన్ని కారణాల వల్ల అమలు ఆలస్యం కావడంతో, 2018లో పేదలు అక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. దీనిపై నిరుపేదలు హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు స్టేటస్‌కో (యథాతథ స్థితి) ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. ఆర్డర్ ఉన్నా ప్రభుత్వం విద్యుత్, నీటి సరఫరా నిలిపివేసి ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. ఇటీవల ఫిబ్రవరి 24, 25 తేదీలలో భారీ పోలీసు బలగాలతో ప్రభుత్వం సుమారు 720 నివాసాలను (400 పక్కా ఇళ్లు, 300 తాత్కాలిక షెడ్లు) కూల్చివేసిందని ఆవేదనను వ్యక్తం చేశారు. కూల్చివేతకు గురైన 720 కుటుంబాలలో కేవలం 409 మందికి మాత్రమే ఇండ్ల స్థలాలు కేటాయించడం సరికాదని, మిగిలిన 300 కుటుంబాలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలేబోయిన ముత్తయ్య అనే వ్యక్తి నాయకత్వంలో ఒక ముఠా ఏర్పడి, పేదల నుంచి రూ. 10 వేల నుంచి రూ.2 లక్షల వరకు అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని ఆరోపించారు.



## ఫార్మసీ ఆఫీసర్ల వేతనాలు విడుదల చేయాలి

**ప్రజాపక్షం/సుల్తాన్‌బజార్ :** ఫార్మసీ ఆఫీసర్ల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి దామోదర రాజనరసింహను కలిసి సమస్యలను విన్నవించారు. ఇందులో భాగంగా... ఫార్మసీ ఆఫీసర్లకు గత 10 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్‌గౌడ్ కోరారు. మంత్రిని కలిసిన వారిలో అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.శరత్‌బాబు, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి తదితరులు ఉన్నారు.

## 2023లో బెంగళూరు జైళ్ల కేసులో...ఎల్ఇటి సూత్రధారి

# నసీర్ సహా ఏడుగురికి కఠిన కారాగార శిక్ష

### ఎన్ఐఏ వెల్లడి

### వీరికి శిక్షతో పాటు రూ.48,000 చొప్పున జరిమానా కూడా విధింపు

**న్యూఢిల్లీ :** బెంగళూరు జైళ్లలో 2023 సంవత్సరంలో జరిగిన 'తీవ్రవాద భావజాల వ్యాప్తి' కేసులో సూత్రధారి, లష్కర్‌–ఏ–తోయిబా సభ్యుడు టి.నసీర్ సహా ఏడుగురు నిందితులకు ప్రత్యేక జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కోర్టు ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ విషయాన్ని బుధవారం ఒక అధికారిక ప్రకటన వెల్లడించింది. నసీర్‌తోపాటు నిందితలు సయ్యద్ సుహైల్ ఖాన్, మొహమ్మద్ ఉమర్, జహిద్ తబ్రేజ్, సయ్యద్ ముదస్సిర్ పాష, మొహమ్మద్ ఫైసల్ రబ్బానీ, సల్మాన్ ఖాన్‌లకు కోర్టు శిక్ష విధించడంతో పాటు రూ.48,000 జరిమానా విధించిందని ఆ ప్రకటన తెలిపింది. బెంగళూరులోని పరపన్న అగ్రహార సెంట్రల్ జైలులో నసీర్ పన్నిన లష్కర్‌–ఏ–తొయిబా అనుబంధ ఉగ్రవాద కుట్రకు సంబంధించిన కేసులో ఎన్ఐఏ నమోదు చేసిన అభియోగాలను నిందితుడు గతంలోనే అంగీకరించాడు. భారతదేశంలో ఉగ్రవాద కార్యకలాపాలను నిర్వహించేందుకు, జైళ్లలో ఉన్న అమాయక యువతను గుర్తించడం, నియమించుకోవడం, శిక్షణ ఇవ్వడం, మతమార్పిడి చేయడం, తీవ్రవాద భావజాలంలోకి ప్రేరేపించడం వంటి కుట్ర తదితర కారణాలు ఛార్జిషీట్‌లో భాగమయ్యాయని జాతీయ దర్యాప్తు సంస్థ విడుదల చేసిన ఒక ప్రకటన తెలియజేసింది. తరచూ నేరాలకు పాల్పడే వారి నుంచి ఆయుధాలు, మందుగుండు సామగ్రి, డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్న అనంతరం2023లో సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ (సిసిబి) ఈ కేసును తొలుత నమోదు చేసింది. నిషేధిత లష్కర్‌–ఏ–తొయిబా ఉగ్రవాద సంస్థ యొక్క హింసాత్మక భారత్ వ్యతిరేక ఎజెండాను ముందుకు తీసుకెళ్లేందుకు, నిందితులు బెంగళూరు నగరంలో ఉగ్రదాడులు చేయడానికి ప్రణాళిక రచించారని జాతీయ దర్యాప్తు సంస్థ తెలిపింది. ఈ కేసును ఎన్ఐఏ స్వీకరించగా, జైలు నుంచి కోర్టుకు వెళ్లే మార్గంలో పలు ఉగ్రవాద కేసుల్లో జీవిత ఖైదీగా ఉన్న నసీర్ తప్పించుకోవడానికి వీలు కల్పించేందుకు పన్నిన ఒక పెద్ద కుట్రను అది వెలికితీసింది. ఆ సమయంలో నసీర్ బెంగళూరు వరుస పేలుళ్ల కేసులో విచారణ ఖైదీగా ఉన్నాడు. ఈ కేసులో అరెస్ట్ అయిన 11మంది నిందితులు, పరారీలో ఉన్న నిందితుడుని జునైల్ అహ్మద్‌గా గుర్తించిన ఎన్ఐఏ అతడిపై ఛార్జిషీట్ దాఖలు చేసింది. వీరిలో నిందితుడు సల్మాన్‌ఖాన్‌ను రువాండా గణతంత్ర రాజ్యం నుండి విజయవంతంగా అప్పగించిన తర్వాత అరెస్ట్ చేశారని, ఎన్ఐఏ, రువాండాలోని సంబంధిత ఏజెన్సీల సమన్వయ ప్రయత్నాల ఫలితంగానే ఇది సాధ్యం అయ్యిందని ,జునైద్ అహ్మద్‌ను గుర్తించి అరెస్ట్ చేసేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఎన్ఐఏ పేర్కొంది.



## ఆర్టీసీ కార్మికులకు మద్దతు

**ప్రజాపక్షం/కంటోన్మెంట్ :** ఆర్టీసీ కార్మికుల్ని ప్రభుత్వంలో విలీనం చేయాలని, ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరించాలని, కార్మికులకు రావలసిన రెండు పీఆర్సీలను వెంటనే విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్లతో ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా జెబిఎస్ వద్ద జరిగిన ధర్నాలో ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి యం. నర్సింహా, మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, హైదరాబాద్ జిల్లా ఆటో యూనియన్ నాయకులు ఎండి ఉమర్‌ఖాన్, ఆర్.కృష్ణమూర్తి పాల్గొని తమ మద్దతు తెలిపారు.



## సరస్వతి అంత్య పుష్కరాలకు గవర్నర్‌కు ఆహ్వానం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ ఎన్. హనుమంతరావులు బుధవారం లోక్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను కలిశారు. రానున్న సరస్వతి అంత్య పుష్కరాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోదావరి పుష్కరాలు (జూన్ 26 నుంచి జూలై 7, 2027 వరకు), సరస్వతి అంత్య పుష్కరాలు (మే 21 నుంచి జూన్ 1, 2026 వరకు) నిర్వహణకు చేపడుతున్న ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి గవర్నర్‌కు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పుష్కరాలను సజావుగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్ తెలిపారు.భక్తుల వసతి సదుపాయాలు, క్రౌడ్ మేనేజ్మెంట్ చర్యలు, ముఖ్య ఆలయాలు–వాటి ప్రాధాన్యత, శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై గవర్నర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దానకిశోర్ కూడా సమావేశంలో పాల్గొన్నారు.

**గవర్నర్‌ను కలిసిన ఎమ్మెల్యే..** అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ బుధవారం లోక్ భవన్‌లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు.

**గవర్నర్‌ను కలిసిన ఎంసిఇఎంఇ కమాండెంట్..**

ఎంసిఇఎంఇ, సికింద్రాబాద్ కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వర్ష్నే (ఎవిఎస్‌ఎం, విఎస్‌ఎం) బుధవారం లోక్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎంసిఇఎంఇలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాలు, సంస్థ కార్యకలాపాలకు సంబంధించిన అంశాలను గవర్నర్ కు వివరించారు.

## ప్రతి నిర్ణయానికీ 'నాగరిక్ దేవోభవ'

### మూలస్తంభంగా ఉండాలి

### ప్రధానమంత్రి మోదీ ఉద్బోధ

**న్యూఢిల్లీ :** ప్రతి నిర్ణయానికి నాగరిక్ దేవోభవ (పౌరుడే దేవుడు) అనే సూత్రం మూల స్తంభంగా ఉండాలని, ప్రభుత్వం తన శక్తి మేరకు ప్రజలకు సేవ చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీఅభిలషించారు. ఈ మేరకు ప్రధాని మోదీ కోటి మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులకు లేఖలు రాశారు. పరిపాలన కరుణతో కూడుకుని ఉండాలన్నారు. ప్రజాసేవ బాధ్యతలు చేపట్టినవారు జీవితాంతం నేర్చుకోవడానికి తామే ఉత్తమ ఉదాహరణగా నిలవాలని ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్బోధించారు. 'సివిల్ సర్వీసెస్ డే' కు ఒక రోజు ముందు ఏప్రిల్ 20న ఆయన వ్రాసిన ఈ లేఖలను హిందీ, ఇంగ్లిషు, మరాఠీ, ఒడియా, గుజరాతీ, బెంగాలీ, కన్నడ, పంజాబీ, అస్సామీస్, మళయాలం, తెలుగు, తమిళ్ వంటి 12 భాషలలో జారీ చేశారు. తద్వారా మంత్రిత్వ శాఖలు, విభాగాలు, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల అంతటా ఇవి విస్తృతంగా చేరేలా చర్యలు తీసుకున్నారు. అవకాశాలు, పోకడలు ప్రతీ రోజూ మారుతున్నందున, కొత్త సాంకేతికతలు ఆవిర్భవిస్తున్నందున, నూతన ఆవిష్కరణలు నిరంతరం జరుగుతున్నందున 21వ శతాబ్దం గొప్ప సవాళ్లతో కూడిన కాలమని ప్రధాని మోదీ అన్నారు. పౌరులు, ప్రపంచానికి దేశంపై గొప్ప అంచనాలు ఉన్నాయని మోదీ అన్నారు. ఈ చారిత్రక యుగం నుండి గరిష్ఠ ప్రయోజనం పొందేలా ప్రభుత్వ సేవలు, పని విధానాలు తీర్చిదిద్దడం ముఖ్యమన్నారు.



## పెండింగ్ ఫీజులు చెల్లించాలి

### విద్యార్థుల ర్యాలీలో మోదీ రాందేవ్

**ప్రజాపక్షం/హిమాయత్‌నగర్ :** విద్యార్థులకు రూ.8వేల కోట్ల ఫీజు బకాయిలు చెల్లించాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీ రాందేవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ విద్యానగర్‌లో వందలాది మంది విద్యార్థులు మోదీరాందేవ్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి భీరాంజ్ నాయకత్వంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ రాందేవ్ మాట్లాడుతూ స్కాలర్‌షిప్‌లు, ఫీజులు రాక పేద విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకొంటుంటే సిఎం అతని సోదరులు, మంత్రులు వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. పేద విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసిస్తుంటే అగ్రకుల పాలకులు ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. ఫీజులివ్వకపోతే ''రేవంత్ హఠావో – తెలంగాణకు బచావో'' ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. భీంరాజ్ మాట్లాడుతూ నిరుద్యోగ భృతి రూ.4వేలివ్వాలని, యువతకు స్కూటీలివ్వాలని డిమాండ్ చేశారు.

## టెండర్లకు ఆహ్వానం

**ప్రజాపక్షం/సిటీ బ్యూరో :** యుపిఎస్‌సి బుక్‌లెట్స్, కార్డు బోర్డు బాక్సులను డిస్పోజ్ చేసేందుకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 29వ తేది సాయంత్రం 4.30గంటల లోపు టెండర్లు సమర్పించాలని తెలిపారు. మెటీరియల్‌ను ష్రెడ్డింగ్/టియరింగ్,నాన్ కంప్లెయింట్ పద్ధతిన డిస్పోజ్ చేయాలని ఆమె చెప్పారు.

# లక్నోపై రాజస్థాన్ గెలుపు

## రాణించిన ఆర్చర్, జడేజా

వరుసగా రెండు ఓటముల తర్వాత రాజస్థాన్ రాయల్స్ గెలుపు బాట పట్టింది. తాజాగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 40 పరుగుల తేడాతో నెగ్గింది. రాజస్థాన్ నిర్దేశించిన 160 పరుగుల ఛేదనలో లక్నో 18 ఓవర్లలో 119 రన్స్‌కు ఆలౌట్ అయ్యింది. మిచెల్ మార్ష్ (55 పరుగులు) ఒక్కడే రాణించాడు. మిగిలిన బ్యాటర్లు విఫలమయ్యారు. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ 3, బర్గర్ 2, బ్రిజేష్ శర్మ 2, జడేజా, బిష్ణోయ్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. రవీంద్ర జడేజా (43 పరుగులు) టాప్ స్కోరర్. యశస్వీ జైస్వాల్ (22 పరుగులు) వేగంగా ఆడే క్రమంలో ఔట్ అయ్యాడు. వైభవ్ సూర్యవంశీ (8) ఈసారి విఫలమయ్యాడు. ధ్రువ్ జురెల్ (0) డకౌట్ అయ్యాడు. రియాన్ పరాగ్ (20 పరుగులు), హెట్‌మయర్ (22 పరుగులు), డొనోవన్ (20 పరుగులు), శుభమ్ దూబే (19పరుగులు) ఫర్వా లేదనిపించారు. లక్నో బౌలర్లలో ప్రిన్స్ యాదవ్, షమీ, మోహ్సిన్ ఖాన్ తలో 2 వికెట్లు పడగొట్టారు. ఈ విజయంతో రాజస్థాన్ పట్టికలో రెండో స్థానం లోకి దూసుకొచ్చింది. ఇప్పటిదాకా ఏడు



మ్యాచ్‌ల్లో ఐదింట్లో నెగ్గింది. దీంతో 10 పాయింట్లతో రెండో ప్లేస్‌లో కొనసాగుతోంది. మరో వైపు, అన్నే మ్యాచ్‌లు ఆడిన లక్నోకు ఇది ఐదో ఓటమి. తొలి మూడు మ్యాచ్‌ల్లో రెండింట్లో నెగ్గిన లక్నో, తర్వాత వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లోనూ ఓడింది.

### గెలిస్తేనే సిరీస్‌లో నిలిచేది..

## నేడు భారత్, దక్షిణాఫ్రికా మూడో టి–20

**జోహన్నెస్బర్గ్:** దక్షిణాఫ్రికా పర్యటనలో సఫారీలతో ఐదు మ్యాచ్‌ల టి–20 సిరీస్ ఆడేందుకు వచ్చిన భారత మహిళల జట్టు.. బుధవారం కీలక మూడో టి–20 ఆడనుంది. ఇప్పటికే సిరీస్‌లో 0–2తో వెనుకబడ్డ హర్మన్‌ప్రీత్ కౌర్ సేన.. ఈ మ్యాచ్‌లో గెలిస్తేనే సిరీస్‌పై ఆశలు సజీవంగా ఉంటాయి. గత రెండు మ్యాచ్‌లోనూ బ్యాటింగ్ వైఫల్యంతో పరాభవాలు మూటగట్టుకున్న ఉమెన్ ఇన్ బ్లూ.. నేటి పోరులో అయినా సత్తాచాటాలని భావిస్తున్నది. టాప్ ఆర్డర్‌లో షెఫాలీ వర్మ మినహా మిగిలినవారంతా విఫలమవుతున్న నేపథ్యంలో మంధాన, రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ పాటు ఆల్‌రౌండర్ దీప్తి ఎలా ఆడతారనే దానిపై భారత విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. మరోవైపు బంతితో పాటు బ్యాట్‌తోనూ జోరుమీదున్న సౌతాఫ్రికా.. జోహన్నెస్బర్గ్‌లోనే సిరీస్‌ను ముగించాలనే పట్టుదలతో ఉంది. భారత కాలమానం ప్రకారం రాత్రి 9.30 గంటలకు మ్యాచ్ ఆరంభమవుతుంది.




### ప్రాచీన నాగరికతకు చిహ్నాలు

# పోలిగొనల్ గోడలు

ఒల్లాంటయటాంబో ప్రాంతంలో కనిపించే పోలిగొనల్ గోడలు ప్రాచీన నాగరికత శిల్పకళకు శిఖర స్థాయిలో నిలిచిన అద్భుత ఉదాహరణలు. ఇవి కేవలం రాళ్లతో కట్టిన గోడలు మాత్రమే కాకుండా, వారి అసాధారణ ఇంజనీరింగ్ విజ్ఞానం, ప్రకృతి అవగాహన, శ్రమనైపుణ్యాల సమ్మేళనంగా నిలుస్తాయి. ఈ గోడల్లో ఉపయోగించిన ఆండెసైట్ వంటి కఠిన రాళ్లు ఒకదానితో ఒకటి అద్భుతంగా సరిపడేలా చెక్కడం అద్భుతం. రెండు రాళ్ల మధ్య కాగితం కూడా పోనింత సన్నని గ్యాప్ కూడా లేకుండా, జిగ్సా పజిల్‌లా ముడుచుకుని ఉండటం నేటి ఆధునిక సాంకేతికతకూ సవాలు విసిరే విషయం. ఎటువంటి సిమెంట్, మోర్టార్ లేదా లోహ పరికరాలు ఉపయోగించకుండానే రాళ్లను ఇంత ఖచ్చితంగా అమర్చడం ఈ నిర్మాణాల్లో ప్రత్యేకంగా గమనించాల్సిన విషయం. శిల్పకారులు ముందుగా రాళ్లను విభిన్న ఆకారాల్లో తొలిచి, పాలిష్ చేసి, ఒకదానికొకటి సరిపడేలా పదే పదే పరీక్షించి అమర్చేవారని చరిత్రకారులు భావిస్తున్నారు. ఈ పోలిగొనల్ ఆకారాల వలన గోడలు కేవలం బలంగా మాత్రమే కాకుండా, భూకంపాలను తట్టుకునేలా రూపొందించబడ్డాయి. భూమి




కంపించినప్పుడు రాళ్లు స్వల్పంగా కదిలి మళ్లీ తమ స్థానంలోకి వచ్చేస్తాయి. అందుకే శతాబ్దాల తరబడి ఈ గోడలు నిలిచాయి. ఒల్లాంటయటాంబో నిర్మాణా లు ఇంకా వారి భౌగోళిక పరిజ్ఞానాన్ని తెలియజేస్తాయి. పర్వత ప్రాంతంలో ఉన్న ఈ స్థలానికి అనుగుణంగా భవనాలను నిర్మించడం, నీటి ప్రవాహాన్ని నియంత్రించడం, టెర్రస్ వ్యవసాయం చేయడం వంటి అంశాలు, నాటి నాగరికత ప్రకృతితో ఎలా సహజంగా జీవించిందో చూపిస్తాయి. ఈ పోలిగొనల్ గోడల శైలి, ఇంకా వారు ముందున్న ప్రాచీన మెగాలిథిక్ సంప్రదాయాల నుంచి ప్రభావం పొందినట్లు కూడా కనిపిస్తుంది. సాక్షయువమాన్, మాచుపిచ్చు వంటి ఇతర ఇంకా ప్రదేశాల్లోనూ ఇలాంటి నిర్మాణాలు కనిపించడం ద్వారా, ఇది ఒక ప్రాంతీయ



ప్రయోగం కాకుండా, ఇంకా వాస్తుశిల్ప సంప్రదాయంలో భాగమని స్పష్టమవుతుంది. మొత్తంగా, ఒల్లాంటయటాంబో పోలిగొనల్ గోడలు మనకు ప్రాచీన ఇంకా నాగరికత ఎంత ముందున్నదో, వారి ఇంజనీరింగ్ విజ్ఞానం ఎంత లోతైనదో చెప్పే బలమైన సాక్ష్యాలు.

## భిన్న నాగరికతల కేంద్రం 'టోర్బాలి'

టోర్బాలి అనేది టర్కీ దేశంలోని ఈజియన్ ప్రాంతంలో, కుచుక్ మెండెరెస్ నది పరీవాహక ప్రాంతంలో ఉన్న ఒక ప్రాచీన చారిత్రక భూభాగం. సారవంతమైన నేలలు, నది వనరులు, మితమైన వాతావరణం కారణంగా ఈ ప్రాంతం ఆదికాలం నుంచే మానవ నివాసాలకు అనుకూలంగా మారింది. ఇది ఇజ్మీర్ నగరానికి సుమారు 45కిలోమీటర్ల దూరంలో ఉండి, ఎఫెసస్, సమిర్నా, కలోఫాన్ వంటి ప్రముఖ పురాతన నగరాలకు సమీపంగా ఉండటం వల్ల భిన్న నాగరికతల ప్రభావాలకు కేంద్రంగా నిలిచింది. నేపథ్యంగా నిలిచే నిఫ్ పర్వతం ఈ ప్రాంతానికి భౌగోళికంగా, ఆధ్యాత్మికంగా ప్రత్యేక ఆకర్షణ అందిస్తుంది. టోర్బాలి ప్రాంతానికి ఆధ్యాత్మిక మూలాలు తల్లి దేవత ఆరాధనతో ముడిపడి ఉన్నాయి. ఇక్కడ పూజలు అందుకున్న 'మెటర్ గెల్లేసియా' అనే ప్రకృతి తల్లి దేవతను పర్వతాలు, అరణ్యాలు, సంతానోత్పత్తికి అధిపతిగా భావించేవారు. ఈ దేవత ఆరాధన ప్రభావంతోనే ఈ ప్రాంతానికి తొలి పేరు 'ట్రియన్నా' గా ఏర్పడిందని చరిత్రకారులు భావిస్తారు. కాలక్రమంలో ఇది 'ట్రిపోలిస్' అనే పేరుతో ప్రసిద్ధి చెందింది. టోర్బాలి పరిధిలోని అత్యంత పురావస్తు కేంద్రం మెట్రోపోలిస్. దీనిని తల్లి దేవత నగరంగా పిలిచేవారు. సుమారు క్రీ.పూ. 3000 సంవత్సరాల నాటి స్థాపనకు సంబంధించిన ఆధారాలు ఇక్కడ లభించాయి. అందువల్ల టోర్బాలి అనేది ప్రాచీన పురావస్తు వారసత్వం నుంచి ఆధునిక అనాటోలియా చరిత్ర వరకూ విస్తరించిన ఒక జీవంత చరిత్రపుటగా నిలుస్తోంది.



## చరిత్రలో మొదటి కార్మిక నిరసన..

శ్రమజీవులు చరిత్రలో ఎప్పుడూ మౌనంగా ఉన్నారనే భావన పూర్తిగా తప్పు. రాజులు, సామ్రాజ్యాలు, చట్టాలు ఉన్నంతకాలం, వాటికి ఎదురు నిలిచిన శ్రమ కూడా ఉంది. దీనికి అత్యంత బలమైన, స్పష్టమైన ఉదాహరణ ప్రాచీన ఈజిప్టులో చోటుచేసుకున్న ప్రపంచ చరిత్రలోనే తొలి నమోదైన కార్మిక సమ్మె. క్రీ.పూ. సుమారు 1159 ప్రాంతంలో, ఈజిప్టులోని డీర్ ఎల్‌మెడినా అనే గ్రామంలో నివసించిన కార్మికులు తమ పనిని నిలిపివేశారు. వీరు సాధారణ కూలీలు కాదు. రాజుల సమాధులు, ముఖ్యంగా వాలీ ఆఫ్ ది కింగ్స్‌లోని సమాధులను నిర్మించిన నైపుణ్యం కలిగిన శిల్పులు, కార్మికులు. వారి శ్రమ ఫరోల అనంత జీవితానికి మార్గం వేసింది. కానీ అదే వ్యవస్థ, వారి జీవనానికి అవసరమైన కనీసాన్ని కూడా అందించడంలో విఫలమైంది. అప్పట్లో కార్మికులకు వేతనం నగదుగా కాదు.. ధాన్యం, ఆహార సరుకుల రూపంలో చెల్లించేవారు. ఆహారమే వారి జీవితం. కానీ ఒక దశలో, వరుసగా 18 రోజుల పాటు వారి వేతనం ఆలస్యం అయింది. ఆకలి పెరిగింది, అసహనం చెలరేగింది. అప్పుడే వారు పనిముట్లు విడిచిపెట్టి, నిరసన చేయాలన్న ఒక చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. చరిత్రలో అంతకు ముందు ఎప్పుడు ఇలాంటి ఘటన చోటు చేసుకున్న సందర్భాలు లేవు. వారు రాజు మీద తిరుగుబాటు చేయలేదు. నగరాన్ని తగలబెట్టలేదు. కానీ తమకు ఆహారం ఇవ్వకుండా తమ చేత పనిచేయించలేరని విస్పష్టంగా చెప్పారు. ఇది ఆధునిక భాషలో చెప్పాలంటే, వ్యవస్థ వైఫల్యంపై జరిగిన తొలి శాంతియుత కార్మిక ఉద్యమం. ఇది ఆగ్రహంతోకాదు.. చైతన్యంతో చేసిన చర్య. కార్మికులు తమ హక్కులను తెలుసుకున్నారు. తాము చేసే పని విలువను గుర్తించారు. అది శ్రమజీవుల హక్కుల కోసం చేసిన మొదటి అడుగుల కథ కూడా.



# ఆర్‌టిసి కార్మికుల డిమాండ్లు అంగీకరించాలి

### సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు డిమాండ్

**ప్రజాపక్షం/ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి ఆర్‌టిసి కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చమని ఆర్‌టిసి కార్మికులు కోరుతున్నారని ఆయన తెలిపారు. ఆర్‌టిసి సమ్మెను పురస్కరించుకుని సిపిఐ, ఎఐటియుసి, ప్రజా సంఘాల కార్యకర్తలు బుధవారం అర్థరాత్రి నుంచి ఖమ్మం డిపో వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. బస్సుల రాకపోకలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ 2019లో 52 రోజులు సమ్మె జరిగినప్పుడు సమ్మెకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇచ్చిందని అప్పుడు ఏ సమస్యల పరిష్కారం కోసం కార్మికులు సమ్మె చేశారో ఇప్పుడు అదే సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తునప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను మేము అధికారంలోకి రాగానే చేపడతామని చెప్పిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని ప్రశ్నించారు. ఆర్‌టిసి కార్మికులవి గొంతెమ్మ కోర్కెలు కావని ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పేరుతో ఇంత ప్రజాదరణ పొందుతుందంటే దాని వెనక కార్మికుల కష్టం ఉందన్నారు. పిఆర్‌సి అమలు కోసం 50 రోజుల క్రితమే సమ్మె నోటీసు ఇచ్చినా ప్రభుత్వం కనీసం స్పందించ లేదని ఇప్పుడు మరో నాలుగు వారాల సమయం కోరడమంటే కార్మికులను వంచించడమేనన్నారు. ఆర్‌టిసి కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం జరిగేంత వరకు సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్ధతు ప్రకటించి ఆందోళనలో పాల్గొంటుందని ఆయన తెలిపారు. ఆందోళన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తోట రామాంజనేయులు, ఎఐటియుసి నాయకులు పిల్లి రమేష్, గాదె లక్ష్మినారాయణ, పి.మోహన్‌రావు, శ్రావణ్ పాల్గొన్నారు.



ఖమ్మంలో...

**ఆసిఫాబాద్ :** ఆర్‌టిసి కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎఐటియుసి ఆసిఫాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ హెచ్చరించారు. బుధవారం ఆసిఫాబాద్ ఆర్‌టిసి డిపో ఎదుట నిర్వహించిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్‌టిసి జెఎసి చైర్మన్ ఎల్పుల అశోక్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు దివాకర్, ఉపాధ్యక్షుడు చిరంజీవి, కార్మికులు మంజుల, ప్రేమేల, షఫీ, బాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**భూపాలపల్లి :** ఆర్‌టిసి కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఆర్‌టిసి డిపో ఎదుట కార్మికుల సమ్మెకు జయశంకర్ భూపాలపల్లి ఎఐటియుసి జిల్లా సమితి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోటపలుకుల రమేష్, క్యాతరాజు సతీష్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గురుజ పెల్లి సుధాకర్‌రెడ్డి, వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసెఫ్, బాబురావు, పొన్నగంటి లావణ్య పాల్గొన్నారు.

### ప్రభుత్వంలో విలీనం చేయాలి

**యాదగిరిగుట్ట :** ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సిపిఐ యాదాద్రి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆర్‌టిసిని కార్మికులు చేస్తున్న రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా యాదగిరిగుట్ట డిపో వద్ద కార్మికులు సమ్మెకు సిపిఐ, ఎఐటియుసి నాయకులు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు గోద శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి బోలగానీ సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళెం కృష్ణ ఎండి.ఇమ్రాన్, కొల్లూరి రాజయ్య, పెరబోయిన మహేందర్, గోరేటి రాములు, కల్లేపల్లి మహేందర్, పెరబోయిన బంగారి, సామల భాస్కర్ ఆర్టీసీ జేఏసీ నాయకులు మంగ, ప్రభాకర్ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**కరీంనగర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, ఔట్ సోర్సింగ్ విధానం రద్దు చేస్తామని, వర్క్ షాపులు అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఆర్‌టిసి కార్మికులు చేస్తున్న సమ్మెకు ఎఐటియుసి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి సమ్మయ్య తెలిపారు. కరీంనగర్ 1,2 డిపోలలో సమ్మె చేస్తున్న కార్మికులకు ఎఐటియుసి నాయకులు మద్దతు తెలిపి సమ్మెలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు కటికరెడ్డి బుచ్చన్నయాదవ్, జిల్లా కార్యదర్శులు పిట్టల సమ్మయ్య, పిట్టల శ్రీనివాస్, ఆర్‌టిసి జెఎసి జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము కొమురయ్యయాదవ్, బెజ్జంకి కాళిదాస్, ఎంఆర్.రెడ్డి, పిజె.రెడ్డి, ఎన్.పద్మ, కె.వసంత, పి.జ్యోతి, కె.విమల, శ్రీ రాజమణి, జయప్రద, బొజ్జ సాయిలు పాల్గొన్నారు.

**సిద్దిపేట :** ఆర్‌టిసి కార్మికుల డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించాలని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ డిమాండ్ చేశారు. సిద్దిపేట డిపో ఎదుట బుధవారం ఆర్‌టిసి కార్మికులు చేస్తున్న సమ్మె సంఘీభావం ప్రకటించారు. సమ్మెలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి లక్ష్మ ణ్, ఆర్‌టిసి జెఎసి నాయకులు రాజయ్య. మల్లేశం, రవీందర్ గౌడ్. రాములు. బిఎస్.గౌడ్, హేమలత, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్టలో...



ఆసిఫాబాద్‌లో...




భూపాల్‌పల్లిలో...



కరీంనగర్‌లో...



సిద్దిపేటలో...

# సమ్మెకు ప్రభుత్వం బాధ్యత వహించాలి

### సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/నల్లగొండ :** : టిఎస్ ఆర్‌టిసి జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. నల్లగొండ బస్ డిపో వద్ద సమ్మెకు మద్దతు తెలుపుతూ కార్మికులను ఉద్దేశించి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడారు. ఆర్‌టిసి కార్మికులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని, ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్‌టిసికి అందించాలని, ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని, ట్రేడ్ యూనియన్లపై ఉన్న ఆంక్షలను ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, పట్టణ కార్యదర్శి కెవిఎస్.రెడ్డి, ఆర్‌టిసి జెఎసి నాయకులు బి.నరేందర్, యారచంద్రయ్య, ఎన్ఆర్‌సి రాజు, టిజె.రావు, ఎఎల్ స్వామి, బి.శంకరమ్మ, సిపిఐ నాయకులు వి.లెనిన్, ఎం.నందం, మదర్, వీరయ్య, యూసుఫ్, ఆర్ఎస్ రాములు, సలాం, శ్రీను కార్మికులు పాల్గొన్నారు.



# కార్మికులపై పోలీసుల అత్యుత్సాహం సరికాదు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేణ శంకర్

**ప్రజాపక్షం /మంచిర్యాల :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఆర్‌టిసి కార్మికులను వంచించడమే కాకుండా, తమ న్యాయమైన హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న వారిపై పోలీసులను ప్రయోగించి జులుం ప్రదర్శించడం దుర్మార్గమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కలవేణ శంకర్ ధ్వజమెత్తారు. మంచిర్యాల డిపో వద్ద సమ్మెలో ఉన్న కార్మికులకు సంఘీభావం తెలిపిన ఆయన, పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాకీలను అడ్డం పెట్టుకొని కార్మిక లోకం గొంతు నొక్కాలని చూడటం పాలకుల అహంకారానికి నిదర్శనమని, పోలీసు యంత్రాంగం అతి ఉత్సాహం ప్రదర్శించి లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించడం మానుకోవాలని హితవు పలికారు. ఎన్నికల ప్రచార సమయంలో ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపుతామని ప్రగల్భాలు పలికిన పాలకులు అధికారంలోకి రాగానే ఆ మాటలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. కార్మికులు చట్టబద్ధంగా సమ్మె నోటీసు ఇచ్చి శాంతియుత నిరసన తెలుపుతుంటే, వారిపై నిర్బంధకాండను ప్రయోగించడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. గత ప్రభుత్వం కార్మిక సంఘాల ఉనికిని ప్రశ్నార్థకం చేసి, చర్చల ప్రక్రియను పూర్తిగా అటకెక్కించిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే అప్రజాస్వామిక పద్ధతులను అనుసరించడం శోచనీయమన్నారు. కార్మిక సంఘాలు చట్టబద్ధంగా ఏర్పడినవని, వాటిని విస్మరించి సమస్యలను పరిష్కరించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. తక్షణమే ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను ప్రారంభించాలని, పెండింగ్‌లో ఉన్న వేతన సవరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు.



ప్రజాపక్షం
Telugu National Daily
హైదరాబాద్
గురువారం
23-04-2026
www.prajapaksham.in



## నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు పోరాటం

సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



ప్రజాపక్షం/షాబాద్: కార్మిక దినోత్సవం మే డేను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మేడే పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ రామస్వామి, మండల కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం నారాయణ, మధు, రఘురాం, నర్సింలు పాల్గొన్నారు.

## రైతులు ఫార్మా రిజిస్ట్రేషన్ విధిగా చేసుకోవాలి : ఎంఇఒ



ప్రజాపక్షం/కొందుర్గు: రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు కృషి చేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రాజేందర్‌రెడ్డి సూచించారు. బుధవారం కొందుర్గు మండల కేంద్రంలోని రైతు వేదికలో మీసేవ, పరిపాలన అధికారులకు అవగాహన సదస్సును మండల వ్యవసాయ అధికారి రాజేందర్‌రెడ్డి, తహసీల్దార్ ఆజాం అలీల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ నివేదిత, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, వ్యవసాయ విస్తరణ అధికారులు వాసవి, రమణ, నిఖిల్, మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు మైక్‌సెట్ అందజేత



ప్రజాపక్షం/కొందుర్గు: కొందుర్గు మండల కేంద్రంలోని యుపిఎస్ పాఠశాలకు బుధవారం కాంగ్రెస్ యువ నాయకుడు కెకె.కృష్ణ మైక్‌సెట్ అందజేశారు. ఈ సందర్భంగా కెకె.కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అందుకోవాలని, తల్లిదండ్రుల గౌరవాన్ని నిలబెట్టాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షుడు నరేందర్, కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షుడు జిబి కృష్ణ, చిన్న నరసింహులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన



ప్రజాపక్షం/ ఇబ్రహీంపట్నం : రైతులందరు ఫార్మర్ రిజిస్టేషన్ చేసుకోవాలని తహసీల్దార్ సునీత రైతులకు సూచించారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల తహసీల్ధార్ కార్యాలయంలో జిపిఒ, పంచాయతీ కార్యదర్శులు, మీ సేవా నిర్వహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్థార్ మాట్లాడుతూ రైతులు ఫార్మర్ రిజిస్టేషన్ చేసుకుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలకు అర్హులౌవుతారన్నారు. సమావేశంలో వ్యవసాయ అధికారి విద్యాధరి, డిటి శ్రీనివాస్, శ్రావన్ కుమార్, సృజన తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి




ప్రజాపక్షం/షాబాద్: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని సర్పంచ్ పాలమాకుల మల్లయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగర్‌కుంట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులతో సమావేశం నిర్వహించారు. అనంతరం నాగర్‌కుంట గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి జంగయ్య ప్రస్తుతం శ్రీరాంనగర్‌లో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. తమ వంతు కృషిగా ఆడ పిల్లలకు సుకన్య యోజన పథకం క్రింద పోస్టు ఆఫీస్‌లో ఆడ పిల్లలకు ఖాతాలు తెరిపించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుగ్గరాములు, వార్డు సభ్యులు, ప్రాధానోపాధ్యాయులు శైలజ, ఉపాధ్యాయులు గోపాల్, విమల, రామకృష్ణ, అమెజాన్ సంస్థ సభ్యులు సురేష్, రిజ్వాన్ పాల్గొన్నారు.

## మల్లిఖార్జునఖర్గే దిష్టిబొమ్మ దహనం



ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్: భారత ప్రధాని నరేంద్రమోదీపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు. బుధవారం పట్టణంలోని ముఖ్యకూడలిలో బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జి అందె బాబయ్య ఆధ్వర్యంలో మల్లిఖార్జున ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు. కక్కునూరి వెంకటేష్ గుప్తా, శ్రీనివాస చారి, పిట్టల సురేష్, వంశీకృష్ణ, కౌన్సిలర్ ప్యాట అశోక్, చెట్ల వెంకటేష్, మోహన్‌సింగ్, మల్చలం మురళి, మంగ విజయ్, క్యామ మహేష్, అందెల్ సందీప్, బాల్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, కాసోజు శివ పాల్గొన్నారు.

# మలబార్ సిఎస్ఆర్ స్కాలర్‌షిప్‌ల పంపిణీ




5,050 మంది విద్యార్థులకు రూ.4.55 కోట్లు

ప్రజాపక్షం/హైదరాబాద్ : మలబార్ గోల్డ్, డైమండ్స్ సిఎస్ఆర్ స్కాలర్‌షిప్ కార్యక్రమంలో తెలంగాణలోని 5,050 మంది విద్యార్థులకు రూ.4.55 కోట్ల విలువైన స్కాలర్‌షిప్‌లను మంత్రి శ్రీధర్‌బాబు విద్యార్థులకు అందజేశారు. హైదరాబాద్‌లోని ఆర్‌టిసి కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మలబార్ గోల్డ్, డైమండ్స్ 2026–27 ఆర్థిక సంవత్సరానికి తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా స్కాలర్‌షిప్‌లను అందజేసింది. దేశవ్యాప్తంగా రూ.200 కోట్ల సిఎస్ఆర్ నిధుల కేటాయింపులో భాగంగా తెలంగాణకు ఈ సహాయం అందించారు. విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ రంగాల్లో చేపట్టిన కార్యక్రమాల ద్వారా ఇప్పటికే 18 లక్షల మందికి పైగా ప్రయోజనం చేకూరింది. విద్యా రంగంలో ప్రత్యేక దృష్టి సారించిన ఈ సంస్థ గత కొన్నేళ్లలో 1.15 లక్షల మంది విద్యార్థులకు రూ.100 కోట్లకు పైగా స్కాలర్‌షిప్‌లు అందించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా 33,000 మంది బాలికలకు స్కాలర్‌షిప్‌లు కేటాయించగా, తెలంగాణలోనే 5,050 మంది విద్యార్థులు లబ్ధి పొందారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ అభివృద్ధికి విద్యా బలం కీలకమని, ఇటువంటి కార్యక్రమాలు సమ్మిళిత అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహ్మద్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు మద్దతు అందించడమే లక్ష్యమని తెలిపారు.

## ఇవి చార్జింగ్‌కు భద్రత ప్రాధాన్యం

ఫైర్ డిజి విక్రమ్‌సింగ్ మాన్

ప్రజాపక్షం/హైదరాబాద్: గ్రీన్ ఎనర్జీ వైపు అడుగులు వేస్తూనే ప్రజా భద్రతను రాజీపడకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం తమ లక్ష్యమని అగ్నిమాపక శాఖ డిజి విక్రమ్‌సింగ్ మాన్ స్పష్టం చేశారు. ఎలక్ట్రిక్ మొబిలిటీ వేగంగా విస్తరిస్తున్న ఈ సమయంలో, నిబంధనలు ముందస్తు దృష్టితో ఉండాలి అని పేర్కొంటూ, ఇవి వినియోగదారుల భద్రతకు అగ్నిమాపక శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన వెల్లడించారు. ఎలక్ట్రిక్ వాహనాల (ఇవి) విస్తరణ నేపథ్యంలో భద్రతా ప్రమాణాలను పటిష్టం చేయడానికి ఫైర్ డిజి విక్రమ్ సింగ్ మాన్ ఆధ్వర్యంలో కోకాపేట్ ప్రాంతంలో విస్తృత స్థాయి ఫీల్డ్ పరిశీలన చేపట్టారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న కోకాపేట్ కారిడార్‌లోని చార్జ్‌జోన్ ఇవి పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్‌ను సందర్శించిన ఆయన, అధిక సామర్థ్య డిసి ఫాస్ట్ ఛార్జర్ల పనితీరును సాంకేతిక నిపుణులతో కలిసి సమీక్షించారు.



## రోడ్డు పక్కన మంటలు.. చాకచక్యంతో ఆర్పిన పోలీసులు



ప్రజాపక్షం/హైదరాబాద్: నార్కట్‌పల్లి జాతీయ రహదారి డివైడర్‌పైన ఉన్న పొదల్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి.. స్థానికులు సమాచారం మేరకు ఎస్ఐ విష్ణుమూర్తి అప్రమత్తమై విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు శీను, మహేష్ వెంటనే ఘటన స్థలానికి పంపించారూ. ఇద్దరు చెట్ల కొమ్మలను ఉపయోగించి మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. మంటల వల్ల పొగలు వ్యాపించి రహదారిపై వెళ్లే వాహనదారులకు అసౌకర్యం కలిగే పరిస్థితి ఏర్పడింది. అయితే పోలీసుల సమయోచిత చర్యలతో ప్రమాదం పెద్దదిగా మారకుండా నివారించబడింది. స్థానికులు పోలీసుల తక్షణ స్పందనను అభినందించారు.

# తారామతి బారాదరిలో ఆదివాసీలు

పర్యటన ఏర్పాట్లు చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు



ప్రజాపక్షం/హైదరాబాద్: అడవి బిడ్డల రాకతో చారిత్రక కట్టడం తారామతి బారాదరి ప్రాంగణం పులకించిపోయింది. గూడెం వాసుల రాకతో ఆ ప్రాంతమంతా వేడుకను తలపించింది. అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం గోందు గూడెనికి చెందిన సుమారు 250 మంది ఆదివాసీలకు ప్రభుత్వం తరపున రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సాదరంగా స్వాగతం పలికారు. మంగళవాయిద్యాల నడుమ వారికి ఆత్మీయ ఆహ్వానం పలికి, వారితో కలిసి మంత్రి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం గొండుగూడెం బృందం శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని సందర్శించేందుకు బయలుదేరింది. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. పర్యటన వెనుక ఉన్న ఆసక్తికర నేపథ్యాన్ని వివరించారు. 'గతంలో కుమ్మరికుంటలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు.. అక్కడ ఉన్న 1800 మందిలో కేవలం నలుగురు మాత్రమే హైదరాబాద్‌ను చూశామని చెప్పారని, ఆ క్షణమే వారందరికీ భాగ్యనగర వైభవాన్ని చూపిస్తామని మాటిచ్చానని, ఆ హామీని నెరవేరుస్తూ 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం' అని తెలిపారు.

సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలపై

# సత్వరమే నివేదికలు సమర్పించాలి





రంగారెడ్డి కలెక్టర్ సి.నారాయణరెడ్డి

ప్రజాపక్షం/రంగారెడ్డి: సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలపై సత్వరమే నివేదికలు సమర్పించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత అధికారులని ఆదేశించారు. బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా మహేశ్వరం మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాలను దనపు కలెక్టర్ క.శ్రీనివాస్‌తో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా లెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాలలో వసతి గృహాలలో నెలకొన్న సమస్యలతో పాటు అద్దె భవనాలలో నిర్వహిస్తున్న వసతి గృహాలలో మరమ్మతులు గుర్తించి నివేదికను సిద్ధం చేయాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. వేసవి సెలవుల నేపథ్యంలో వసతి గృహాలలో నెలకొన్న చిన్నచిన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. అనంతరం వంటశాల, పాఠశాలలోని వంటగది, మెస్, పరిసరాలను పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థుల నుంచి ఆహారం నాణ్యత, పరిశుభ్రతపై కలెక్టర్ అరాతీశారు. రెసిడెన్షియల్ పాఠశాలలో ఎంసెట్ పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అందిస్తున్న కోచింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించాలని, ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని, రాబోయో తరాలను మంచి పౌరులుగా తీర్చిదిద్దే వృత్తిలో ఉన్నందున విద్యార్థులకు మంచి బోధనను అందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి బి కేషురామ్, తహసీల్దార్, మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే

# రోడ్డు ప్రమాదాలు నివారించడం సాధ్యం

రంగారెడ్డి అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

ప్రజాపక్షం/రంగారెడ్డి: రోడ్డు భద్రత అనేది కేవలం ఆర్అండ్‌బి శాఖది మాత్రమే కాదని, సమిష్టి కృషితో జిల్లా వ్యాప్తంగా ప్రణాళిక ప్రకారం రోడ్డు భద్రతా చర్యలు అమలు చేయాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కె.చంద్రారెడ్డి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని మిని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బి, నేషనల్ హైవేస్, పోలీస్, ట్రాన్స్‌పోర్ట్, పిఆర్, విద్య, వైద్యం, ఎక్సైజ్, ఆర్‌టిసి తదితర శాఖల అధికారులతో కూడిన రోడ్డు భద్రత కమిటీతో అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది కేవలం ఆర్అండ్‌బి శాఖదే కాకుండా, ట్రాఫిక్ పోలీసులు, పోలీసు విభాగం, తల్లిదండ్రులది కూడా అన్నారు. అందరి సహకారం ఉంటేనే రోడ్డు ప్రమాదాలను నివారించడం సాధ్యమవుతుందన్నారు. ప్రధాన రహదారుల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్స్, సోలార్ సిగ్నల్స్, సైన్ బోర్డును ఏర్పాటు చేయాలని, రోడ్డు పైకి అడ్డుగా వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించాలని సూచించారు. జంక్షన్‌లల్లో స్పీడ్ గన్స్, సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఉన్నవాటిని పరిశీలించాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్అండ్‌బి ఇఇ రమేష్, జిల్లా ఇంటర్మీడియట్‌బోర్డ్ అధికారి వెంక్య నాయక్, పి.సుశీంధర్‌రావు, పిఆర్ఇఇ శ్రీరామ్ రాములు, ఎన్‌హెచ్ఎఐ, జిహెచ్ఎంసి ఇఇలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# రోడ్డెక్కని ఆర్‌టిసి బస్సులు



ప్రైవేట్ వ్యక్తులతో బస్సులు నడిపించేందుకు యత్నం..

అడ్డుకున్న ఆర్‌టిసి కార్మికులు

పోలీస్‌ల భారీ బందోబస్తు

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలంటున్న కార్మికులు



ప్రజాపక్షం/షాద్‌నగర్: న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఆర్‌టిసి కార్మిక యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం తెల్లవారు జాము నుంచే ఆర్‌టిసి రథచక్రాలు రోడ్డు ఎక్కనివ్వకుండా కార్మిక సంఘాలు ఎక్కడికక్కడే అడ్డుకున్నారు. ఆర్‌టిసి బస్సులు డిపో నుంచి బయటకు రానివ్వకుండా కార్మిక సంఘాల నేతలు గేటు ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. షాద్‌నగర్ ఎసిపి లక్ష్మీ నారాయణ, పట్టణ సిఐ సీతారాం, రూరల్ సిఐ శ్రీనివాస్, తహసీల్దార్ నాగయ్య, ఎంవిఐ వాసుల నేతృత్వం లో భారీబందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రైవేట్ డ్రైవర్లతో ఆర్‌టిసి బస్సులకు బయటకు తీసేందుకు పోలీసులు యత్నించగా ఆర్‌టిసి డ్రైవర్లు, యూనియన్ నాయకులు పెద్దఎత్తున డిపో గేట్ వద్దకు చేరుకొని ఆందోళనకు దిగారు. దాంతో స్వల్ప ఉద్రిక్తతత ఏర్పడింది. మహిళా కార్మికులు గేటు ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తుంటే మహిళా పోలీస్ కానిస్టేబుళ్ళలతో నెట్టివేసేందుకు యత్నించగా యూనియన్ కార్మిక నేతలు అడ్డుకున్నారు. పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించడం సరికాదని, ఆర్‌టిసి సంస్థకు ఎలాంటి నష్టం లేకుండానే తాము శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపా రు. కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ సంఘీభావం తెలిపారు. ఆర్టీసి కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె న్యాయబద్ధమైందని ఎఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్ సంఘీభావం తెలిపారు.

**ఇబ్రహీంపట్నం :** ఆర్‌టిసి జెఎసి కార్మికులు సమ్మెకు పిలుపునివ్వడంతో బుధవారం ఇబ్రహీంపట్నం ఆర్‌టిసి కార్మికులు విధులు బహిష్కరించి డిపో కార్యాలయం ముందు ఆందోళన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో జెఎసి అధ్యక్షుడు సిహెచ్ యాదగిరి మాట్లాడుతూ ప్రభు త్వం, ఆర్‌టిసి యాజమాన్యం మొండి వైఖరి వీడి కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఆర్‌టిసి కార్మికుల సమ్మెకు సిపిఐ, సిపిఎం పార్టీలు మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు. కాగా సమ్మె కారణంగా బస్సులన్ని డిపోకు పరిమితం కావటంతో ఇతర ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. డిపో కార్యాలయం సమీపంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఇబ్రహీంపట్నం పోలీస్‌లు బందోబస్తు నిర్వహించారు. సమ్మెలో కార్మికసంఘాల నేతలు అబ్దుల్ రజాక్, పరమేష్, శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం, సత్తయ్య, యాదయ్య, నర్సింహ్మా, చందర్, కల్పన, మల్లిక బేగం తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వంలో విలీనం చేయాలి

**ఎల్‌బి నగర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టిన హామీలను తక్షణమే అమలు చేసి, ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని సిపిఐ రాష్ట్ర నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు డిమాండ్ చేశారు. బండ్లగూడ డిపో ఎదుట కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు బాబు, జెఎసి నాయకులు యాదయ్య, డిపో యూనియన్ కార్యదర్శి పాపయ్యగౌడ్‌తో పాటు ఉజ్జిని రత్నాకర్‌రావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లను ఒప్పుకొని సమ్మె విరమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.








## స్తంభాలపై కేబుల్ వైర్లు తొలగింపు

**ప్రజాపక్షం/చర్లపల్లి:** ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వంపు గూడ డివిజన్ పరిధిలో విద్యుత్ స్తంభాలకు విచ్చలవిడిగా వేలాడుతున్న కేబుల్ వైర్లను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. వైర్లు పాదచారులకు ప్రమాదకరంగా మారి యాక్సిడెంట్లు జరిగే అవకాశం ఉన్నందున తొలగించడం జరిగిందని కాప్రా డిసి శ్రీహరి తెలిపారు. కేబుల్ ఆపరేటర్ యజమాన్యం నిర్లక్ష్యంగా కేబుల్ వైర్లు రోడ్డుపై వేలాడేటట్లు వ్యాపారం కొనసాగిస్తే భారీ జరిమానా విధించడమే కాకుండా పోలీస్ కేసు పెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎం డిఇ రవి,సానిటేషన్ సూపర్‌వైజర్ సుదర్శన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## బెంచ్‌మార్కింగ్ ధృవీకరణ సమావేశం

**ప్రజాపక్షం/చర్లపల్లి:** హైదరాబాద్ చర్లపల్లి పరిశ్రామికవాడలోని సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(సిపెట్) కాన్ఫరెన్స్ హాలులో ప్లాస్టిక్స్ అండ్ పాలిమర్స్ ఎంఎస్ఎంఇ రంగంపై నిర్వహించిన సమగ్ర బెంచ్మార్కింగ్ అధ్యయనం ఫలితాలను ప్రదర్శించి చర్చిందేందుకు ధృవీకరణ సమావేశం ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ సహకారంతో రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఇ పెర్ఫార్మెన్స్(ఆర్ఏఎంపి) నిర్వహించారు.సిపెట్ ప్రిన్సిపల్ డైరెక్టర్,హెచ్ బెంచ్మారింగ్ అధ్యయనం,ముఖ్యాంశాలను వివరించి కీలక సాంకేతిక లోపాలను ప్రస్తావిస్తూ ఎంఎస్ఎంఇ రంగం ఆధునిక పరిష్కారాలను సూచించారు.ముఖ్యఅతిథి జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ కె మధుకర్ మాట్లాడుతూ అధునాతన సాంకేతిక సంస్థలతో ప్రతి నెల టెక్నాలజీ ఇంటరాక్షన్ సమావేశాలు నిర్వహించడం కామన్ ఫెసిలిటీ సెంటర్ల స్థాపన,ఇంజనీరింగ్ పట్టభద్రుల్లో పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం అవసరమని తెలిపారు.సిపెట్ అధికారులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో సిపెట్ మేనేజర్ ఆంజనేయశర్మ,బి శ్రీకర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత సైన్స్ శిక్షణా శిబిరాలు

**ప్రజాపక్షం/చర్లపల్లి:**జనవిజ్ఞాన వేదిక కీసర, కాప్రా మండల కమిటీల ఆధ్వర్యంలో చక్రీపురం శ్రీచక్రి విద్యానికేతన్ హై స్కూల్‌లో ఉచిత వేసవి సైన్స్ శిక్షణ శిబిరం ఘనంగా నిర్వహించారు. పిల్లలను ఈ వేసవి సెలవులను కేవలం ఆటపాటలకే పరిమితం చేయకుండా శిక్షణ శిబిరాల ద్వారా తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి పిట్టల నాగరాజు, జిల్లా కోశాధికారి తోట శ్రీనివాస్, జెన్నీ, శివకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## డిపో కే పరిమితమైన బస్సులు

**ప్రజాపక్షం/వికారాబాద్ :** జిల్లా వ్యాప్తంగా ఉన్న వికారాబాద్, తాండూరు ,పరిగి, ఆర్‌టిసి బస్సులు సమ్మె కారణంగా డిపోలకే పరిమితం అయ్యాయి, డిపోల ముందు ఆర్‌టిసి డ్రైవర్లు, కండక్టర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఇచ్చిన హామీలను మాత్రమే అమలు చేయమని కోరుచున్నం తప్ప వేరే ఏవీ అడగడం లేదని అన్నారు. ప్రభుత్వంలో విలీనం చేయలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. సమస్యలను పరిష్కరించేవరకు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డిపో ముందు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి బిజెపి నాయకులు మద్దతు పలికారు, ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.
**తాండూరు:**ఆర్టీసిలో మోగిన సమ్మె సెగతో బస్సులు రొడ్డెక్క లేదు. సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఆర్టీసి కార్మీకులందరు బహిష్కరించిన సమ్మెబాట పట్టారు. సమ్మె ఎఫెక్ట్‌తో తాండూరులో ఆర్టీసి బుసులు డిపోకే పరిమితమయ్యాయి. మంగళవారం అర్ధరాత్రి నుండి కార్మీకులు సమ్మెకు దిగడంతో బస్సులు కదల్లేదు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆర్టీసి బస్సులతో పాటు ప్రైవేటు బస్సులు సైతం రోడ్డెక్క లేదు. దీంతో పూర్తి స్థాయిలో రవాణ స్థంభించి పోయింది. సమ్మెను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు డిపోల ముందు పోలీసుల బందోబస్తును నిర్వహించారు.

## వివాహిత ఆత్మహత్య

**ప్రజాపక్షం/చర్లపల్లి:** వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మౌలాలీ హెచ్‌బి కాలనీ ఇందిరా నగర్ కాలనీకి చెందిన సోనం ఠాకూర్(26)ను ఆరు సంవత్సరాల క్రితం ఠాకూర్ యోగేష్‌కు ఇచ్చి వివాహం చేశారు. వారికి ఒక కుమార్తె ఉంది. సోమవారం సోనం తల్లి పలుమార్లు ఫోన్ చేయగా స్పందన రాకపోవడంతో పక్కింటి భారతేశ్వరమ్మకు సంప్రదించగా వెళ్లి చూడగా సోనమ్ ఠాకూర్ బెడ్‌రూమ్‌లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఉండడం గమనించి వెంటనే 108కు సమాచారం అందించగా పరిశీలించిన సిబ్బంది అప్పటికే మృతి చెందిందని తెలిపారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టామని తెలిపారు.

# ఆర్టీసి సమ్మెతో అవస్థలు

* సమ్మెకు సంఘీభావం తెలిపిన ఎఐటియుసి రాష్ట్ర నేత వివిఎస్ బోస్
* డిపోల ఎదుట కార్మికుల నిరసనలు





**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** ఆర్టీసీ కార్మికులు మంగళవారం అర్థరాత్రి నుండి చేపట్టిన సమ్మె మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైంది. బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. విద్యాసంస్థలు, పరిశ్రమల జిల్లాగా రాజధాని శివారుగా ఉన్న ఈ జిల్లా మొత్తంగా సమ్మె ప్రభారం తీవ్రంగానే కనపడింది. కుషాయిగూడ, హకీంపేట, మేడ్చల్, ఉప్పల్, బండ్లగూడ తదితర ఆర్టీసి డిపోల ఎదుట మహిళలతో పాటు కార్మికులు నిరసనలతో తమ డిమాండ్లన్నింటిని పరిష్కరించాలంటూ నినదిస్తూ సమావేశాలు నిర్వహించారు. ప్రత్యామ్నాయంగా ఆర్టీసి యాజమాన్యం తమ వద్ద ఉన్న కాంట్రాక్టు విద్యుత్ బస్సులు, అద్దె బస్సులు నడిపించే యత్నాలు చేస్తుండగా డిపోల ఎదుట ఉన్న ఆర్టీసి కార్మికులు అడ్డుకొన్నారు. ముందుజాగ్రత్త చర్యగా ఆర్టీసి డిపోలకు చేరుకున్న పోలీసు బృందాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నా రు. కార్మికులందరూ సమ్మెకు వెళ్లటంతో ఆర్టీసి చక్రాలు ఆగిపోగా అర్థరాత్రి నుండే మొదలైన అవస్థలు తెల్లవారేసరికి ప్రజలు తీవ్రమై నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. విద్యార్థు లు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, పనుల నిమిత్తం ప్రయాణాలు చేయటానికి ఆర్టీసి బస్సులు లేకపోవటం, సందట్లో సడేమియా తీరులో ఆటోవాలాలు పెద్ద మొత్తాల్లో డిమాండ్ చేయటం ఎక్కడ చూసినా కనపడింది. ప్రత్యామ్నాయంగా ఆర్టీసి యాజమాన్యం నడిపించిన అద్దె, ప్రయివేట్ బస్సులు అరకొరగా తిరిగాయి. గత ప్రభుత్వ హయాంలో తాము సమ్మె చేసిన సమయం లో ప్రతిపక్ష నేతగా మద్దతు పలికన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలోనూ అధికారం చేపట్టగానే సమస్యలన్నిటిని పరిష్కరిస్తానంటూ చెప్పిన విధంగా సిఎం రేవంత్‌రెడ్డి వెంటనే బేషరతుగా పరిష్కారించాలంటూ ఆర్టీసి కార్మిక నేతలు డిపోల ఎదుట నిర్వహించిన సమావేశాల్లో డిమాండ్ చేసారు. ఆర్టీసి ప్రభుత్వంలో విలీనం, ఖాళీల భర్తీ, కార్మికుల బకాయిల చెల్లింపు, కార్మిక సంఘాల ఎన్నికలు, ఔట్ సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్ లాంటి సాధారణ సమస్యలే తప్ప తమవేవీ గొంతమ్మ కోరికలు కాదన్నారు.



**ఆర్టీసి సమ్మెకు ఎఐటియుసి సంఘీభావం - సిపిఐ నేత బోస్**
న్యాయపరమైన సమస్యల కోసం సమ్మె బాట పట్టిన ఆర్టీసి కార్మికుల వెన్నంటి ఉంటామని ఎఐటియుసి రాష్ట్ర సీనియర్ నాయకుడు వివిఎస్ బోస్ పేర్కొంటూ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఆర్‌టిసి సంస్థను ప్రవేటీకరణ నుండి రక్షించి ప్రభుత్వంలో విలీనం చేయాల్సిందేనని డిమాండ్ చేసారు. కుషాయిగూడ ఆర్టీసి డిపో ఎదుట సమ్మెలో భాగంగా నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులతో ఆయన కల్సి మద్దతు ప్రకటించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా రావల్సిన రూ.400కోట్ల బకాయిలను ఆర్టీసికి ప్రభుత్వం చెల్లించి ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కించాలన్నారు. అద్దె బస్సుల ముసుగులో సంస్థను ప్రయివేట్ వ్యక్తులకు కట్టబెట్టే ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ విధానాన్ని మార్చి నేరుగా కొనుగోలు చేసి ఆర్టీసి సంస్థకే నిర్వహణ బాధ్యతలు అప్పచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి జెఎసి నాయకులు మంగమ్మ, శ్రావణ్, కుమార్‌గౌడ్, ఉపేందర్, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి

### హకీంపేట డిపోలో సమ్మెకు దిగిన ఆర్‌టిసి కార్మికులు



**ప్రజాపక్షం/శామీర్‌పేట:** ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని మా న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తు హకీంపేట డిపోలో బుధవారం సమ్మెకు దిగారు. రాష్ట్ర తెలంగాణ ఆర్టిసి జెఎసి ఇచ్చిన పిలుపు మేరకు సమ్మెకు దిగుతున్నామని మా సమస్యలను పరిష్కరించే వరకు బస్సులను నడుపబోమని తేల్చి చెప్పారు. వినూత్న నిరసనలతో ఆర్‌టిసి కార్మికులు తమ నిరసనను వ్యక్తం చేశారు. మహిళలు బతుకమ్మ ఆడుతూ నిరసన వ్యక్తం చేశారు. డిపో నుంచి ఒక్క బస్సు కూడ కదలకుండా ఆర్‌టిసి కార్మికులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌టిసి కార్మిక నాయకులు గోపు శ్రీనివాస్‌పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విజయం సాధించడానికి ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీ ఇచ్చారని ఆ హామీని ఇప్పటి వరకు నెరవేర్చలేదని మండిపడ్డారు. 32 డిమాండ్ల తో కూడిన సమస్యలపై మార్చ్ 13న ప్రభుత్వానికి సమ్మె నోటీస్ ఇచ్చామని గుర్తు చేశారు. కాగా 40 రోజులు గడుస్తున్న మా న్యాయమైన సమస్యలపై ప్రభుత్వం నోరు విప్పలేదని అందుకే సమ్మెకు సైరన్ మోగించామని చెప్పారు. ప్రభుత్వమే మమ్మ ల్ని సమ్మెకు నెట్టిందని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, పెండింగ్‌లో ఉన్న రెండు పిఆర్‌సిలు ఇస్తామని, యూనియన్‌లను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మహాలక్ష్మి పథకాన్ని అతి తక్కువ సమయంలో పకడ్బందీగా విజయవంతం చేశామని చెప్పారు. ఆర్‌టిసిని మొత్తానికి ప్రైవేట్ పరం చేయడానికి ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. సిఎం రేవంత్‌రెడ్డి గద్దెనెక్కిన తర్వాత మాకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని మా న్యాయమైన డిమాండ్లను పరిష్కారం అయ్యే వరకు సమ్మెను కొనసాగిస్తామ ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి డిపో కార్మికులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసులకు లయన్స్ క్లబ్ చేయూత : సేవలు కొనియాడిన డిఎస్పీ

**ప్రజాపక్షం/తాండూరు:**ట్రాఫిక్ పోలీసుల సేవలు గుర్తించిన తాండూరు లయన్స్ క్లబ్ తమ వంతు చేయూతను అందజేశారు. వేసవి కాలంలో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విధుల్లో నిమగ్నమైన ట్రాఫిక్ పోలీసులకు తాండూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్ శరణు బసప్ప ఆధ్వర్యాన బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులకు వాటర్ బాటిల్స్, కూలింగ్ గ్లాసెస్, క్యాప్స్ వంటి అవసరమైన సమాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా తాండూరు డిఎస్పీ నర్సింగ్ యాదయ్య మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యుల సేవా భావాన్ని కొనియాడారు. మండు టెండలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు లైయన్స్ క్లబ్ ఆధ్వర్యాన కిట్స్ అందజేయడం అభినందనీయమన్నారు. ప్రజల భద్రతకోసం కృషి చేస్తున్న పోలీసుల సేవలను గుర్తించి సహాయం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు టౌన్ సిఐ పరమేశ్వర్ గౌడ్, రూరల్ సిఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, వివిధ మండలాల ఎస్ఐలు, లయన్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులు గౌరిశంకర్, సల్లాదా మోదర్, ఓంప్రకాష్ సోమాని, తదితరులు ఉన్నారు.




## ఆర్‌టిసి సమ్మెకు సిపిఐ మద్దతు

**ప్రజాపక్షం/బోడుప్పల్ :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు చేస్తున్నటువంటి సమ్మెకు మద్దతుగా మేడిపల్లి మండల సిపిఐ కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో జెఎసి ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా నిలవడం జరిగినది. రచ్చ కిషన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజిఎస్ఆర్‌టిసి) కార్మికులు బుధవారం నుండి నిరవధిక సమ్మెకు దిగారు. జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) మార్చి 13న సమ్మె నోటీసు ఇచ్చిన 41 రోజుల తర్వాత, ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకోవడం అన్నారు. కార్మికుల యొక్క డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కార్మికులు ముఖ్యంగా 2021 వేతన సవరణ 30 ఫిట్‌మెంట్‌తో అమలు, ప్రభుత్వ ఉద్యోగులతో సమానత, పెండింగ్ బకాయిలుపదవీ విరమణ ప్రయోజనాల చెల్లింపు, డ్రైవర్లు కండక్టర్ల ఔట్‌సోర్సింగ్ నిలిపివేత, 2019 సమ్మె కేసుల ఉపసంహరణ, సస్పెండ్ అయిన కార్మికుల పునఃస్థాపన, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం అనే డిమాండ్లతో పోరాటం చేస్తున్నారు. కావున వారి డిమాండ్ల నెరవేర్చాలని వారి డిమాండ్‌లో నెరవేరేవరకు సిపిఐ వెన్నంటే ఉండి సమ్మెలో వారికి పూర్తిగా మద్దతుగా ఉంటూ పోరాటం వారితో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మ ణ్, ఎఐటియుసి డిప్యూటీ కార్యదర్శి దండు రమేష్, సిపిఐ మండల కార్యదర్శి సిహెచ్ మాధవి, బిసి సంఘం జిల్లా నాయకురాలు కె.ప్రమీల, బికెఎంయు మండల కార్యదర్శి అధ్యక్షులు కె.మహాలక్ష్మి భూతం ఐలయ్య, మండల కౌన్సిల్ సభ్యురాలు ఏ.రమాతార, సిపిఐ నాయకులు గణేష్, ఇస్తారి, తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్రూమ్‌లలో డబ్బుల దందా

### సొసైటీ ముసుగుల్లో డబ్బులు దండుకుంటున్నారు
### మాజీ వైస్ చైర్మన్ తుడుము పద్మారావు

**ప్రజాపక్షం/దుండిగల్ :**కుత్బుల్లాపూర్ నియోజవర్గం బాదురుపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ డబ్బులు దందా ఉదంతం వెలుగులోకి వచ్చింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో లబ్ధిదారులకు కేటాయించారు. స్థానికులకే కొన్ని ఫ్లాట్లు కేటాయించాలని దాదాపుగా 16 ఫ్లాట్లు అలాగే ఉండిపోయాయి. తదనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఛోటా మోటానాయకులమని చలామణి అవుతున్న కొందరు మిగిలిన ఫ్లాట్లకు బేరం పెట్టి లక్షల్లో దండుకుంటున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. స్థానిక మాజీ వైస్ చైర్మన్ తుడుము పద్మారావు ఆరోపిస్తూ బాదురుపల్లిలోని డబుల్ బెడ్‌రూంలో కొందరు డబ్బులు కోసం సొసైటీలు ఏర్పాటు చేసుకొని డబ్బులు దండుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఉన్నతాధికారులు డబుల్ బెడ్ రూమ్ అమ్మకాలపై సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడుతున్న నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయకుల వద్ద నుండి డబ్బులు దండుకుంటున్నారని, డబుల్ బెడ్ రూమ్ అవకతవకలపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని ఆయన అన్నారు. లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్లలోనే తప్ప కుండా ఉండాలని, అక్కడే నివసించాలని అధికారులు చెబుతున్న బాదురుపల్లి డబుల్ బెడ్రూంలో అధికారుల ఆదేశాలకు తూట్లు పడుతున్నాయనీ అన్నారు. అధికారులుఅవినీతికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పిల్లగుండ్ల పాఠశాలలో ఘనంగా స్నాతకోత్సవం

**ప్రజాపక్షం/మర్పల్లి:** వికారాబాద్ నియోజకవర్గంలోని మర్పల్లి మండల పరిధిలోని ఎంపియుపిఎస్ పిల్లిగుండ్ల ప్రభుత్వ పాఠశాలలో ప్రీప్రైమరీ విద్యార్థులకు ఘనంగా స్నాతకోత్సవం, కాన్వోకేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మర్పల్లి మండల విద్యాధికారి అశోక్ పాల్గొని మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో జరగడం అభినందనీయమనీ తెలిపారు. విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పెంపొందించాలని, ఉపాధ్యాయులు అకుంఠిత దీక్షతో, మనస్ఫూర్తిగా విద్యాబోధన చేస్తేనే అద్భుతమైన ఫలితాలు వస్తాయని తెలిపారు. విద్యార్థుల అభ్యాసన సమర్థ్యాలు పెంపొందించటంలో రాజీ పడే ప్రసక్తే లేదని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో అరుదుగా జరుగుతాయని, మన మండలంలో జరగటం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు పద్మ సంజీవరెడ్డి పాల్గొని




మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం చూడటం ఇదే మొదటిసారి అని మా ఊరికి ఇలాంటి ఉపాధ్యాయ బృందం రావడం సంతోషకరమని ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికి ధన్యవాదాలు తెలుపుతూ తన వంతు పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి మోషిన్, సుందర్ , సుప్రియ, అనుష, సిపియా బేగం,తదితరులు పాల్గొన్నారు.




## పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం

### ఆర్గనైజేషన్ అధ్యక్షుడు యాదగిరి

**ప్రజాపక్షం/ఘట్‌కేసర్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్లాస్టిక్ రూపంలో ప్రవేశించి క్యాన్సర్ వంటి వ్యాధులకు హార్మోన్ల అసమతుల్యతకు కారణమవుతుందని స్ఫూర్తి ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ళ యాదగిరి అన్నారు. విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాల విద్యార్థులు, స్ఫూర్తి ఆర్గనైజేషన్ సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్లాస్టిక్ ఫ్రీ క్యాంపస్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహ న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుంటోళ్ళ యాదగిరి మాట్లాడుతూ ప్లాస్టిక్ భూమిలో కలిసిపోకుండా పర్యావరణ వ్యవస్థ సమతుల్యతను దెబ్బతీస్తుందని పక్షులు ప్లాస్టిక్‌ను ఆహారంగా భావించి తీసుకోవడం వల్ల చనిపోతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ ఉమెన్స్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆధికారి శ్రీలత, స్ఫూర్తి ఆర్గనేజేషన్ అధ్యక్షులు కుంటోళ్ళ యాదగిరి, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లోని పివిఎన్ కాలనీ సాయిబాబా ఆలయ సమీపంలో రూ.6 లక్షల వ్యయంతో చేపట్టిన అండర్ డ్రైనేజి పనులను స్థానిక మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాబు, సత్యనారాయణ, సంపత్‌రావు, కిషోర్, రాంరెడ్డి,రాజ్‌కుమార్, ఆజయ్, సాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిపల్లి తహసీల్దార్ కార్యాలయంలో చలివేంద్రం




**ప్రజాపక్షం/శామీర్‌పేట:**మూడుచింతలపల్లి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ గులామ్ ఇద్రిస్ ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రం ప్రారంభించారు. రెవెన్యూ కార్యాలయానికి పలు సమస్యలపై వస్తున్న ప్రజలకు దాహం తీర్చేందు కు చలివేంద్రం ఏర్పాటు చేశామని తహశీల్దార్ ఇద్రిస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ బిక్షం, సీనియర్ అసిస్టెంట్ మతిన్, ఆర్ఐ సరస్వతి, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగద్గురు ఆరాధనోత్సవాల్లో ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/చర్లపల్లి:** ఎన్ఎఫ్‌సి రామానుజ చౌరస్తాలో భగవత్ రామానుజా చార్యుల 1009వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహం వద్ద అభిషేకాధి కైంకర్యాలు వైభవంగా జరిగాయి. జగద్గురు ఆరాధన ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. స్వామివారి నివేదిత ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామానుజ సేవా ట్రస్టు చైర్మన్ డాక్టర్ ధనంజయ, మాజీ కార్పొరేటర్లు జి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుదాస్, అంజయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కవిత పోరాట సభ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** కల్వకుంట్ల కవిత నాయకత్వంలో ఈ నెల 25న మునిరాబాద్ జరుగనున్న తెలంగాణా ప్రజల గొంతు రాజకీయ పోరాట సభకు సంబంధించి పోస్టర్లను మౌలాలి డివిజన్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణా జాగృతి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రాముడి వెంకట రెడ్డి, మహిళా అధ్యక్షురాలు లలిత యాదవ్, ఉప్పల్ ఇన్‌చార్జి వేముల భవాని, సీనియర్ కుసుమ రజిత, నవీన్ యాదవ్, రాము, సాయి లోకేష్ తదితరులు మౌలాలి దర్గా, బీతల్ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసారు. పోరాట సభకు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.



## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**ప్రజాపక్షం/శామీర్‌పేట:** మూడుచింతలపల్లి మున్సిపాలిటిలోని అంగన్‌వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే ను బధవారం ఘనంగా జరుపుకున్నారు. అంగన్‌వాడి టీచర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డేలో చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిన్నారులు ప్రదర్శించిన నాటకాలను చూసిన తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పవన్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రేణుక, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం
Telugu National Daily

హైదరాబాద్
గురువారం
23-04-2026
www.prajapaksham.in

‘ జూనియర్ ఎన్‌టిఆర్, కెజియఫ్ సలార్ లాంటి హిట్స్ ఇచ్చిన డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను మే 20న రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ షూటింగ్ శర వేగంగా జరుగుతోంది. ’

## రీల్



## వచ్చే ఏడాది జూనియర్ ఎన్‌టిఆర్, ప్రశాంత్‌నీల్ సినిమా

జూనియర్ ఎన్‌టిఆర్, కెజియఫ్ సలార్ లాంటి హిట్స్ ఇచ్చిన డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను మే 20న రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ షూటింగ్ శర వేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ ఒక అప్‌డేట్ ఇచ్చారు. ఫస్ట్ గ్లింప్స్, సినిమా రిలీజ్ డేట్ గురించి వివరాలను తెలియజేశారు. ‘ఎన్‌టిఆర్ ప్రశాంత్‌నీల్’ ఫస్ట్ గ్లింప్స్‌ను మే 20, 2026న, ఎన్‌టిఆర్ పుట్టినరోజు సందర్భంగా రిలీజ్ చేయబోతున్నారు. ఆ గ్లింప్స్ ఒక పవర్ఫుల్ సినిమాటిక్ వరల్డ్‌ను పరిచయం చేస్తుందని చెబుతున్నారు. ఎన్‌టి ఆర్‌ప్రశాంత్‌నీల్ సినిమా జూన్ 11, 2027న థియేటర్లలోకి రానుంది. ఈ డబుల్ సర్‌ప్రైజ్‌తో, మే 20న ‘ఎన్‌టిఆర్‌ప్రశాంత్‌నీల్’ ప్రపంచాన్ని చూడాలని ఫ్యాన్స్‌లో మరింత ఆసక్తి పెరిగింది. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్‌లో ఎన్‌టి ఆర్ నీడలాంటి ఓ లుక్‌లో కనిపిస్తున్నారు. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్, ఎన్‌టిఆర్ ఆర్ట్స్ బ్యానర్‌పై కల్యాణ్ రామ్ నందమూరి, నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్నారు. భువన్ గౌడ సినిమాటోగ్రఫీ బాధ్యతలను నిర్వహిస్తుంటే రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: భువన్ గౌడ, ప్రొడక్షన్ డిజైన్: చలపతి.

# పూర్తి కావచ్చిన ‘పెద్ది’



రామ్ చరణ్ తాజా పాన్ ఇండియా స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ‘పెద్ది’ మరో ఆరు రోజుల్లో షూటింగ్ పూర్తి చేసుకోనుంది. షూటింగ్‌తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఉన్నతమైన సాంకేతిక విలువలతో నిర్మిస్తున్న ఈ సినిమా జూన్లో థియేటర్లలో విడుదల కానుంది. సెట్స్ నుంచి విడుదలైన కొత్త స్టిల్స్‌లో షూటింగ్ స్పాట్‌లోని పాజిటివ్ ఎనర్జీ కనిపిస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు సానాతో కలిసి రామ్ చరణ్ ఆనందంగా కనిపిస్తూ, షూట్ వాతావరణాన్ని తెలియజేస్తున్నారు. చరణ్ లుక్ ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది. పొడవాటి జుట్టు, గడ్డం, స్టైలిష్ షేడ్స్‌తో రగ్గడ్ అవతార్లో కనిపించడం పాత్రలో ఇంటెన్సిటీని ప్రజెంట్ చేస్తోంది.ఇప్పటికే విడుదలైన రెండు పాటలు బ్లాక్‌బస్టర్‌లుగా సంచలనం సృష్టించాయి. రెండు గ్లింప్స్‌లో రామ్ చరణ్ డిఫరెంట్ అవతార్స్‌లో కనిపించి మెస్మరైజ్ చేశారు. ముఖ్యంగా రామ్ చరణ్ బర్త్ స్పెషల్ గా విడుదలైన గ్లింప్స్ ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్‌తో సినిమాపై అంచనాలని మరింతగా పెంచింది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో, మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, శివ రాజ్కుమార్, జగపతి బాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ వంటి అద్భుతమైన తారాగణం కీలక పాత్రలలో నటిస్తున్నారు. ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీని, ఎ.ఆర్. రెహమాన్ సంగీతాన్ని అందించగా, నవీన్ నూలి ఎడిటర్. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్. ఈ చిత్రానికి సహ నిర్మాత: ఇషాన్ సక్సేనా, సంగీతం: ఎఆర్ రెహమాన్, డిఒపి : ఆర్ రత్నవేలు, ప్రొడక్షన్ డిజైన్: అవినాష్ కొల్లా, ఎడిటర్: నవీన్ నూలి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వి.వై.ప్రవీణ్ కుమార్.

## థాయ్‌లాండ్‌లో ‘ఇఎన్ఇ రిపీట్’ షూటింగ్



విశ్వక్ సేన్ హీరోగా తాజాగా తెరకెక్కుతున్న ‘ఇఎన్ఇ రిపీట్’ ప్రస్తుతం చిత్రీకరణ జరుపుకుంటోంది. విశ్వక్ సేన్, అభినవ్ గోమఠం, వెంకటేష్ కాకుమాను మళ్లీ కలిసి నటిస్తూ, మొదటి భాగంలో కనిపించిన కెమిస్ట్రీని తిరిగి తెరపైకి తీసుకురానున్నారు. శ్రీనాథ్ మాగంటి కొత్తగా జాయిన్ అవుతున్నారు. తరుణ్ భాస్కర్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను ఎస్ ఒరిజినల్స్, రూట్‌నోట్ సినిమా బ్యానర్‌పై సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ థాయిలాండ్‌లో జరుగుతోంది, ఈ షెడ్యూల్ నెల పాటు కొనసాగుతుంది. ‘టీమ్ కన్యారాశి’ గ్యాంగ్‌కు చెందిన ఆ నలుగురు అబ్బాయిలు, వింటేజ్ కన్వర్టిబుల్ కారులో హాయిగా కూర్చుని, ఎంతో ఉత్సాహంతో కనిపిస్తున్నారు. ఈ ఫ్రేమ్ రెట్రో వైబ్, మోడరన్ బ్రో ట్రిప్ స్ఫూర్తితో అందంగా కనిపిస్తోంది.మొదటి భాగంలో ఉన్న క్రేజీ స్పిరిట్, ఫన్ను మళ్లీ తెరపైకి తీసుకురానున్నారు. ఒరిజినల్ టీమ్ తిరిగి కలవడంతో నాస్టాల్జియా కూడా యాడ్ అవుతోంది.ఈ సీక్వెల్కు స్ట్రాంగ్ టెక్నికల్ టీమ్ కూడా తోడైంది. వివేక్ సాగర్ సంగీతం అందిస్తుండగా, ఎజె ఆరోన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. రవితేజ గిరిజాల ఎడిటింగ్, సామిత్రి ఎన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్గా వ్యవహరిస్తున్నారు.‘ఇఎన్ఇ రిపీట్’ గురించి మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: వివేక్ సాగర్, డీఓపీ : ఎజె ఆరోన్, ఎడిటర్: రవితేజ గిరిజాల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సామిత్రి ఎన్.

## ‘గేదెలరాజు’తోరఘు కుంచె కల నెరవేరుతోంది

### ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో దర్శకుడు వి.వి. వినాయక్




రఘుకుంచె టైటిల్ పాత్ర పోషిస్తున్న చిత్రం ‘గేదెల రాజు’. కాకినాడ తాలుకా సినిమా ట్యాగ్‌లైన్. రఘు కుంచే తో పాటు రామచంద్రం పుణ్యమూర్తుల, వికాస్, టీనా శ్రావ్య, మౌనిక, రవి చిన్నిబిల్లి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని మోటూరి టాకీస్ పతాకంపై రఘు కుంచె సమర్పిస్తున్న ఈ చిత్రానికి చైతన్య మోటూరి దర్శకత్వం వహించారు. వాణి రవికుమార్ మోటూరి నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 24న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. బుధవారం హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ దర్శకులు వీ వీ వినాయక్, వివిఎన్ ఆదిత్య, నిర్మాత, రైటర్ కోన వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వీ వినాయక్ మాట్లాడుతూ రఘు కుంచె మా కన్నా ఇండస్ట్రీకి ముందు వచ్చాడు. ఆరిస్, హీరోగా ప్రయత్నించాడు. మ్యుజీషియన్ గా, సింగర్‌గా పేరు తెచ్చుకున్నాడు. సోలో హీరోగా నటించాలనే ఆయన కల ఈ చిత్రంతో నెరవేరుతోంది. రిలీజ్ కు మంచి డేట్ దొరికింది. సినిమా నచ్చి మైత్రీ లాంటి సంస్థ రిలీజ్ చేయడమే ఈ సినిమాకు మొదటి విజయం. రఘు కుంచె క్యారెక్టర్‌నే టైటిల్ గా పెట్టి ఎంతో ప్యాషనేట్‌గా చేశారు. ఈ సినిమా విజయం సాధించి రఘుకు గొప్ప పేరు తీసుకురావాలని కోరుతున్నా అన్నారు. నిర్మాత రవికుమార్ మాట్లాడుతూ ఇండస్ట్రీలో పేరున్న పెద్దలతో కలిసి ఈ వేదిక పంచుకోవడం సంతోషంగా ఉంది. ఈ అవకాశం మా అబ్బాయి చైతన్య వల్లే మాకు కలిగింది. నా శ్రీమతి మా ఇంటికి మూల స్తంభం. ఈ సినిమా మంచి విజయం సాధించి మాకు పేరు తీసుకువస్తుందని ఆశిస్తున్నాను అన్నారు. రఘు కుంచె మాట్లాడుతూ కళారంగమైన సినిమా ఇండస్ట్రీకి తమ వారసులు వెళ్లాలని కోరుకునే తల్లిదండ్రులు చాలా తక్కుమంది ఉంటారు. ప్రతి శుక్రవారం జీవితాలు మారిపోతుంటాయి. గేదెల రాజు చుట్టూ ఉన్న అనేక కథలు ఆకట్టుకుంటాయి. చివరి 20 నిమిషాల్లో అద్భుతమైన ట్విస్ట్ ఉంది అన్నారు.

## 24న ‘పరమపద సోపానం’ విడుదల



అర్జున్ అంబటి హీరోగా ‘గణపర్తి శ్వేత’ సమర్పణలో ‘స్వయంభూ క్రియేషన్స్’ బ్యానర్‌పై గణపర్తి నారాయణరావు నిర్మించిన చిత్రం ‘పరమపద సోపానం’. ఈ చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే అందిస్తూ నాగ శివ దర్శకత్వం వహించారు. తేలప్రోలు ప్రసన్న మరో నిర్మాత కాగా... పులగం సుప్రియ కూడా సహ నిర్మాతగా వ్యవహరించారు. జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్ ఈ చిత్రంలో కథా నాయికగా నటించింది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఏప్రిల్ 24న థియేటర్లలో రిలీజ్ కాబోతుంది. ఈ క్రమంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు భీమనేని శ్రీనివాసరావు, వీర శంకర్, సముద్ర తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ ఈవెంట్‌లో దర్శకులు భీమనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ .ప్రసన్న డైరెక్షన్ డిపార్ట్మెంట్లో జాయిన్ అవుతానని ప్రసన్న నా దగ్గరకు వచ్చాడు. ఓ మూవీకి కూడా పని చేశాడు. దర్శకుడిగా కంటే ప్రొడక్షన్ సైడ్ వెళ్తే, ప్రొడక్షన్ మేనేజర్‌గా వెళ్తే బాగుంటుందని సలహా ఇచ్చాను. దర్శకులు సముద్ర మాట్లాడుతూ ‘అచ్చ తెలుగులో ‘పరమపద సోపానం’ అని టైటిల్ పెట్టారు. ప్రసన్నతో నాకెన్నో ఏళ్ల నుంచి బంధం ఉంది. నాగ శివ తీసిన ఈ చిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. అర్జున్ లుక్స్, యాక్టింగ్ అద్భుతంగా ఉంటుంది. అర్జున్ పెద్ద హీరో అవుతాడు. జెన్నిఫర్కి తెలుగులో మంచి భవిష్యత్తు ఉండాలి. దేవ్ మంచి సంగీతాన్ని అందించారు అని అన్నారు. దర్శకులు వీర శంకర్ మాట్లాడుతూ ‘పూరి వద్ద పని చేయడం వల్ల శివకి సహనం ఎక్కువగా వచ్చినట్టుంది. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా సినిమాని ఇక్కడి వరకు తీసుకు వచ్చారు. ఫైనాన్షియల్ పరంగా నిర్మాతలు ఎప్పుడూ తెలివిగా ప్రవర్తించాలి. శివ తీసిన ఈ సినిమా మంచి విజయం సాధించాలి. అర్జున్ ప్రతీ ఫ్లాట్ ఫాం మీద తన సత్తాను చాటుకుంటూ వస్తున్నారు అని అన్నారు. ఏప్రిల్ 24న మా చిత్రం రాబోతోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో హీరో అర్జున్ అంబటి, జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్, దర్శకుడు నాగ శివ, రాంబాబు గోసాల , నిర్మాత గణపర్తి నారాయణరావు పాల్గొన్నారు.

## నెలరోజుల్లోపే అవినీతి ఆరోపణ నేపాల్ హోంమంత్రి రాజీనామా



**కాఠ్మండు:** నేపాల్‌లో ప్రధానమంత్రి బాలేంద్ర షా మంత్రివర్గ సభ్యుడు అవినీతి ఆరోపణల కారణంగా రాజీనామా చేశారు. జనరేషన్ జెడ్ ఉద్యమంలో కీలక పాత్ర వహించి నాయకుడుగా ఎదిగి హోంమంత్రి బాధ్యతలు చేపట్టిన సుడాన్ గురుంగ్ (38) బుధవారం తన పదవికి రాజీనామా చేశారు. ఆయన హోం మంత్రి బాధ్యతలు చేపట్టి ఇంకా నెలరోజులు పూర్తి కాలేదు. సుడాన్ గురుంగ్ వ్యాపారవేత్త, దాత. ఆయనకున్న షేర్లు, పెట్టుబడులపై రోజు రోజుకూ వివాదం ముదిరి అవినీతి ఆరోపణలు రావడంతో, తనపై వచ్చిన ఆరోపణలపై నిష్పాక్షికంగా విచారణజరగడం కోసం పదవికి రాజీనామా చేస్తున్నట్లు గురుంగ్ ప్రకటించారు.

## నిరవధికంగా పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)

స్కాట్ బెస్సెంట్ చెప్పారు. సర్వత్రా వ్యతిరేక పరిస్థితుల్లో ఏమీచేయలేని ట్రంప్,కాల్పుల విరమణ ఒప్పందానికి గడువు పెట్టకుండా ఏకపక్షంగా పొడిగించారని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. ఓడరేవుల దిగ్బంధనానికి వ్యతిరేకంగా అమెరికాతో అనివార్యంగా యుద్ధం చేస్తామని ఇరాన్ పాలకులు చెప్పగా, ఏ క్షణంలోనైనా యుద్ధం చేసేందుకు, తమ బలగాలు సర్వసన్నద్ధంగా ఉన్నట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్ (ఐ.ఆర్.జి.సి) స్పష్టం చేసింది. తమ న్యాయమైన వైఖరికి ఇరాన్ దృఢంగా కట్టుబడి ఉందని, ఎలాంటి దురాక్రమణ చర్యలనైనా గట్టిగా ప్రతిఘటిస్తుందని ఇరాన్ నాయకత్వం ప్రకటించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించడాన్ని అర్థంలేని, తప్పుతోవ పట్టించే చర్యగా పేర్కొంది. ఈ పరిస్థితుల్లో అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ ఇస్లామాబాద్ పర్యటన వాయిదా పడింది. చర్చల్లో పాల్గొనేందుకు జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోవడానికి కాల్పుల విరమణ పొడిగింపు ద్వారా ఇరాన్‌కు సమయం ఇచ్చినట్లు ట్రంప్ చెప్పారు. పెద్దగా ప్రయోజనం లేని ఒప్పందం చేసుకోవడానికి తాను తొందర పడటం లేదని, అప్పటివరకూ “యుద్ధ ప్రదర్శన” కొనసాగిస్తామని అన్నారు. మరోవైపు సోషల్ మీడియా పోస్టులో ప్రతిపక్ష డెమోక్రాట్లపై కూడా ఆయన విరుచుకుపడ్డారు. బలమైనస్థానంలో ఉన్న దేశాన్ని గాయపరచాలని డెమోక్రాట్లు ప్రయత్నం చేస్తున్నారని, కానీ 47 ఏళ్ళుగా జరుగుతున్న ఈ గందరగోళం (ఇరాన్‌తో) నుండి అమెరికా త్వరలో బలపడుతుందని అన్నారు. ఇరాన్‌తో వీలైనంత త్వరగా ఒప్పందం జరుగుతుందని, ఇరాన్‌లో పరిపాలనను మారుస్తామని పేర్కొన్నారు. ఐతే అమెరికా దౌత్య చర్యలపై నమ్మకం పోయిందని, ఇస్లామాబాద్‌లో చర్చలు జరగాలంటే తాము విధించిన నాలుగు ముఖ్యమైన షరతులు అంగీకరించాలని ఇరాన్ స్పష్టం చేసింది.అమెరికా–ఇరాన్ మధ్య పాకిస్థాన్ దేశం ఒక్కటే ఏకైక మధ్యవర్తి అని పునరుద్ఘాటించింది. ఇదిలా ఉండగా, రెండో విడత చర్చలకు ప్రతినిధులను పంపడంపై తీవ్ర మౌనం పాటిస్తున్న ఇరాన్ చర్యలతో ట్రంప్ డైలమాలో పడ్డారని, ఈ అనిశ్చితిలో దిక్కుతోచక తల వంచి కాల్పుల విరమణ పొడిగింపు ప్రకటనతో సగౌరవంగా కొంత విరామం తీసుకున్నారని అంతర్జాతీయ మీడియా విశ్లేషణలు ప్రారంభించింది. ఐతే చర్చలకు ప్రతినిధులను పంపే విషయంలో ఇరాన్ నాయకత్వంలో విభేదాలు వచ్చాయని, సుప్రీం అధినేత ఆదేశాలకోసం వారు ఇంకా ఎదురుచూస్తూనే ఉన్నారని గూఢచారి వర్గాల సమాచారంపేరుతో వార్తలు వచ్చాయి. ఈ గందరగోళ పరిస్థితులమధ్య హోర్ముజ్‌లో రవాణా ఆగిపోవడం, బ్లాకేడ్ కొనసాగిస్తామని ట్రంప్ ప్రకటించడం, చమురు కొరత తీవ్ర రూపం దాల్చడంతో స్టాక్‌మార్కెట్లు కుప్పకూలాయి. చమురు ధరలుపెరిగాయి. వాల్‌స్ట్రీల్ అతి కనిష్ఠస్థాయిలో ముగిసింది. యూరోపియన్ యూనియన్ మార్కెట్లు తెల్లమొహం వేశాయి. చమురు కొరత, జెట్ ఇంధనం సరఫరా కొరతవల్ల రాబోయే వారాల్లో యూరప్, ఆసియా దేశాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది.

**ఇరాన్ నాలుగు షరతులు**

శుద్ధి చేసిన యురేనియంపై ఇరాన్‌కు వ్యూహాత్మక నియంత్రణ ఉండాలి,హోర్ముజ్ జలసంధి ఇరాన్ నియంత్రణలోనే ఉండాలి, అమెరికా స్తంభింపజేసిన ఆస్తులను అనివార్యంగా వెంటనే విడుదల చేయాలి, పశ్చిమాసియా ప్రాంతం నుండి అమెరికా సైనిక బలగాలను బహిష్కరించాలి అనే నాలుగు డిమాండ్లను అంగీకరిస్తే చర్చలకు వస్తామని ఇరాన్ ప్రకటించింది. ఇరాన్ విదేశీ వ్యవహారాలమంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి ఇస్మాయెల్ బఘాయి ఈ మేరకు ప్రకటన చేశారు. ఈ విషయం తేలే దాకా రెండో విడత చర్చలకు వెళ్ళే ఉద్దేశం లేదని అన్నారు. కాగా, యుద్ధంలో ఓడిపోయే దశలో ఉన్న దేశానికి షరతులు, డిమాండ్లు విధించే హక్కు లేదని ఇరాన్ పార్లమెంటు స్పీకర్ మహ్మద్ ఘాలిబాఫ్ సలహాదారు ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ కూడా ఒక పోస్టింగ్ పెడుతూ, యుద్ధాన్ని మేం ప్రారంభించలేదని,అందువల్ల ఇరాన్ తన అణు హక్కులను తాను కోరుకుంటోందని అన్నారు. ఇంత జరిగిన తర్వాత కూడా అమెరికా గుణపాఠాలు నేర్చుకోవడంలేదన్నారు. అమెరికాను నమ్మే పరిస్థితి లేదని, వారు దీర్ఘకాలంగా దౌత్య ద్రోహం చేస్తూనే ఉన్నారని విమర్శించారు. ఒకే విషయాన్ని పదే పదే ప్రచారం చేయడం ద్వారా ఇరాన్ అణుహక్కులను తిరస్కరించాలని ట్రంప్ ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇరాన్ ఓడరేవులను దిగ్బంధనం చేసిన అమెరికా చర్యలను తీవ్రంగా ఖండించాలని ఆయన ఐక్య రాజ్యసమితికి విజ్ఞప్తి చేశారు.

ఇరాన్‌తో రెండు వారాలు కాల్పుల విరమణ ఒప్పందం అమలు చేసేందుకు ఏప్రిల్ ఎనిమిదో తేదీన ట్రంప్ అంగీకరించారు. ఈ లోపే మరోసారి కాల్పుల విరమణ పొడిగింపుపై చర్చించి నిర్ణయం తీసుకోవాలనుకున్నారు. అమెరికా చర్యలవల్ల ఇస్లామాబాద్‌లో 2.0 చర్చలు జరగలేదు. ఐతే అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ ఇస్లామాబాద్‌కు చర్చల నిమిత్తం వెళతారని, ప్రస్తుతానికి వాయిదా పడ్డాయని అమెరికా ప్రకటిస్తోంది.

## కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

గురువారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు వెల్లడించారు. 1935 జూన్ 23న గుంటూరు జిల్లాలో జన్మించిన నాదెండ్ల భాస్కరరావు కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, టి.అంజయ్య, టిడిపి ప్రభుత్వంలో సిఎం ఎన్‌టిఆర్ హయాంలో నాదెండ్ల భాస్కర రావు మంత్రిగా బాధ్యతలను నిర్వర్తించారు. 1978లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి మొదటిసారి కాంగ్రెస్ ఎంఎల్‌ఎగా ఎన్నికైన నాదెండ్ల భాస్కర్ రావు ఆ తర్వాత 1982లో ఎన్‌టి.రామారావు స్థాపించిన తెలుగు దేశం పార్టీలో చేరారు. ఇదే క్రమంలో 1984లో చికిత్స కోసం ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్‌టిఆర్ అమెరికా వెళ్లిన సమయంలో కొంత మంది ఎంఎల్ఎల మద్దతులో నాదెండ్ల భాస్కర్ రావు ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. నెల రోజుల పాటు సిఎంగా కొనసాగిన నాదెండ్ల భాస్కర్ రావు ఆ తర్వాత మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆ పదవికి రాజీనామా చేసి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1989లో తెనాలి నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఎంఎల్‌ఎగా గెలుపొందిన ఆయన 1994లో జరిగిన ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 1998లో జరిగిన ఎన్నికల్లో ఆయన ఖమ్మం నుంచి ఎంపిగా పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత నుంచి క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉన్నారు.

**సిఎం సంతాపం**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం నాదెండ్ల భాస్కరరావు మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఎంఎల్‌ఎగా మంత్రిగా, ఎంపిగా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆయన అనేక ప్రజాహిత కార్యక్రమాల్లో పాల్గొన్నారని కొనియాడారు. ఈ విశాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని, భాస్కరరావు ఆత్మకు శాంతి చేకూరాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. భాస్కర రావు మరణంపట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క దిగ్భ్రాంతి

మాజీ సిఎం నాదెండ్ల భాస్కరరావు మృతి పట్ల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. భాస్కర రావు వివిధ హోదాలలో అందించిన సేవలను ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం కొనియాడారు. భాస్కర్‌రావు కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు.

**నాదెండ్ల భాస్కర్ రావు మృతి పట్ల పలువురు ప్రముఖుల సంతాపం**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు మరణం పట్ల ఉభయ తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. వారు భాస్కరరావు మృతి తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు అన్నారు. భాస్కరరావు తన విశేష అనుభవంతో దశాబ్దాల పాటు తెలుగు రాజకీయాల్లో, ప్రజాసేవలో, పరిపాలనలపై చెరగని ముద్ర వేశారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొనియాడారు. నాదెండ్ల భాస్కర్ రావు సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నేత అని ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో ఎంఎల్‌ఎగా, ఎంపిగా మంత్రిగా ఆయన పోషించిన పాత్ర విలక్షణమైందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కొనియాడారు. 1978లో ఇందిరా కాంగ్రెస్ ఆవిర్భావ సందర్భంలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి సన్నిహిత సహచరుడిగా ఆయన ప్రముఖ పాత్ర వహించారని, కాంగ్రెస్ గెలుపునకు ఆయన చేసిన కృషి మరువలేనిదని బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ గుర్తు చేశారు. ప్రజాసేవలో భాస్కర రావు చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎంఎల్‌ఎగా, మంత్రిగా, ఎంపిగా ఆయన అందించిన సేవలను మరవలేనివని, రాష్ట్ర రాజకీయాల్లో ఆయన ఒక విశిష్ట స్థానం సంపాదించారని, ప్రజాసేవలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చూపిన నిబద్ధత ఆదర్శప్రాయమని మంత్రి లక్ష్మణ్ కొనియాడారు. నాదెండ్ల భాస్కర్ రావు తో 1978 సంవత్సరం నుంచి తనకు సుదీర్ఘ రాజకీయ అనుబంధం ఉందని, ఆంధ్ర రాష్ట్రానికి ఆయన వివిధ హోదాలలో సేవలు అందిస్తూ, ఒక చురుకైన, కట్టుబాటుతో కూడిన నాయకుడిగా పేరు పొందరని తెలంగాణ వ్యవసాయ రైతు కమిషన్ ఛైర్మన్ ఎం.కోదండరెడ్డి గుర్తు చేసుకున్నారు.

## డిజి హోదా

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు తమకు పదోన్నతి లభించినప్పటికీ ప్రస్తుతం వారు ఏ బాధ్యతల్లో ఉన్నారో అవే పోస్టింగ్‌లో కొనసాగుతారని ప్రభుత్వం స్పష్టం చేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు వీరు తమ ప్రస్తుత విభాగాల్లోనే డిజి హోదాలో సేవలందిచనున్నారు.

## 1 నుంచి అమల్లోకి

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించనుంది. ఒజిఎఐ ఛైర్‌పర్సన్‌గా కేంద్ర ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక శాఖ అదనపు కార్యదర్శి వ్యవహరించనున్నారు. ఈ ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ సంస్థలో సభ్యులుగా కేంద్ర హోంశాఖ, ఆర్థిక సేవల విభాగం, సమాచార ప్రసార శాఖ, యువజన, క్రీడా వ్యవహారాల శాఖ, న్యాయ వ్యవహారాల విభాగం సంయుక్త కార్యదర్శులు ఉంటారు. ఈవివరాలతో తాజాగా కేంద్ర ప్రభుత్వం ఓ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

## నేడు పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బందిని మోహరించారు. అలాగే, కీలకమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు భద్రతా బలగాలను అందించేందుకు కూడా ఏర్పాట్లు చేశారు. జిల్లాల్లో ప్రచారం చేసిన బయటివారిని వారి సొంత నియోజకవర్గాలకు తిరిగి వెళ్లాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఎస్‌పిఎ నేతృత్వంలోని డిఎంకె, ఎన్‌డిఎ నేతృత్వంలోని ఎఐఎడిఎంకె హోరాహోరీ ఎన్నికల పోరులో ఈ రెండు ప్రధాన ద్రవిడ పార్టీలు ఒకదానికొకటి తలపడుతున్నాయి. అధికారాన్ని నిలబెట్టుకోవడానికి డిఎంకె తీవ్రంగా ప్రయత్నిస్తుండగా, ఐదేళ్లపాటు ప్రతిపక్షంలో ఉన్న ఎఐఎడిఎంకె తిరిగి అధికారంలోకి రావడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోంది. తమిళనాడును దక్షిణాసియాలో ఒక ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతానని ముఖ్యమంత్రి, డిఎంకె అధ్యక్షుడు ఎం.కె. స్టాలిన్ హామీ ఇవ్వగా, తొలితరం ఓటర్లు తప్పుడు వ్యక్తిని ఎన్నుకోవద్దని ఎఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె. పళనిస్వామి విజ్ఞప్తి చేశారు. తన తొలి ఎన్నికల బరిలో పెరంబూర్, తిరుచిరాపల్లి తూర్పు నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్న టివికె వ్యవస్థాపకుడు విజయ్, మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామి తన సొంత జిల్లా అయిన సేలం వెలుపల మరే ఇతర నియోజకవర్గం నుంచైనా పోటీ చేసి గెలవగలరా అని ప్రశ్నించారు. ఉత్కంఠభరితంగా సాగిన ఎన్నికల ప్రచారం మంగళవారం ముగిసింది. కాగా, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో నూటికి నూరు శాతం ఓటింగ్ జరిగేలా చూడాలని ఇసి ప్రణాళిక వేసింది, అందుకోసం ఓటర్లలో అవగాహన కార్యక్రమాలను చేపట్టింది.ఎన్నికలకు ముందు, పోలింగ్ రోజు కార్యకలాపాలు సజావుగా సాగేందుకు జరుగుతున్న కార్యకలాపాలను సమీక్షించేందుకు తమిళనాడు ప్రధాన ఎన్నికల అధికారి అర్చన పట్నాయక్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించారు.

**బెంగాల్‌లో ఓటు వేయనున్న 3.60 కోట్ల మంది**

పశ్చిమ బెంగాల్‌లో గురువారం నాడు అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ పోలింగ్ జరగనుంది. అవినీతి, ఉద్యోగాల వంటి సమస్యల స్థానంలో గుర్తింపు, పౌరసత్వం, ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించడం వంటి వివాదాలు చోటుచేసుకోవడంతో, ఈ పోరు తీవ్రమవుతోంది. రెండు దశల ఎన్నికల తొలి దశలో రాష్ట్రంలోని 294 స్థానాలకు గాను 152 స్థానాలు ఉన్నాయి. వీటిలో ఉత్తర బెంగాల్‌లోని ఎనిమిది జిల్లాల్లోని 54 స్థానాలతో పాటు ముర్షిదాబాద్, నాడియా, బీర్భూమ్, హుగ్లీ జిల్లాల్లోని పలు స్థానాలు కూడా ఉన్నాయి. దాదాపు 1.75 కోట్ల మంది మహిళలతో సహా 3.60 కోట్లకు పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అర్హులుగా ఉన్నారు. ఎన్నికల సంఘం రికార్డు స్థాయిలో 2,450 కంపెనీల కేంద్ర బలగాలను మోహరించింది. 8,000కు పైగా పోలింగ్ కేంద్రాలను అత్యంత సున్నితమైనవిగా గుర్తించారు. బిజెపికి ఈ మొదటి దశ ఎన్నికలు దాదాపుగా ఉత్తర బెంగాల్‌తోనే ముడిపడి ఉన్నాయి. 2021లో జరిగిన ఎన్నికలలో, టిఎంసి 93 స్థానాలు గెలుచుకోగా, బిజెపి 152 స్థానాలకు గాను 59 స్థానాలు గెలుచుకుంది. అందువల్ల, కాషాయ శిబిరానికి, దక్షిణ బెంగాల్‌లో మమతా బెనర్జీకి ఉన్న బలమైన పట్టును ఎదుర్కోవడానికి ఈ దశే ఉత్తమ అవకాశం. అధికార పార్టీకి, మిగిలిన ఎన్నికలకు రాజకీయ వాతావరణాన్ని తీర్చిదిద్దడంలో, ఉత్తరాదిలో బిజెపి విజృంభణను అడ్డుకోవడం చాలా కీలకం. ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ఓటర్ల జాబితా నుంచి 91 లక్షలకు పైగా పేర్లను తొలగించడంతో, బెంగాల్ ఓటర్ల సంఖ్య దాదాపు 12 శాతం తగ్గిపోయింది. ఒక్క ముర్షిదాబాద్ లోనే 7.48 లక్షలకు పైగా పేర్లను తొలగించారు. నదియాలో 4.85 లక్షలకు పైగా, మాల్దాలో 4.59 లక్షలు, ఉత్తర దినాజ్‌పూర్‌లో 3.63 లక్షలు, కూచ్ బెహార్‌లో 2.42 లక్షలకు పైగా పేర్లను తొలగించారు.

## మృతులకు ఘన నివాళి

(మొదటి పేజీ తరువాయి)

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (జెకెపిసిసి) అధ్యక్షుడు తారిక్ హమీద్ కర్రా బాధితులకు నివాళులర్పిస్తూ, ఈ దాడిని స్మరించుకోవడం నిరంతర తీవ్ర వేదనను కలిగిస్తుందన్నారు. కర్రా పార్టీ సహచరుడు, కాంగ్రెస్ శాసనసభ పక్ష నాయకుడు గులాం అహ్మద్ మీర్ మాట్లాడుతూ ఉగ్రవాదం తమ స్ఫూర్తిని దెబ్బతీయలేదని, హింసను అంతం చేయడానికి, జమ్ముకశ్మీర్‌లో ప్రతి ప్రాణం సురక్షితంగా, విలువైనదిగా ఉండే భవిష్యత్తును నిర్మించడానికి తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఇదిలా ఉండగా, జమ్ముకశ్మీర్ బిజెపి ఈ రోజును చీకటి దినంగా పాటిస్తూ దక్షిణకశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో ఒక ర్యాలీ నిర్వహించింది. ‘ఆ ఘోర మారణకాండ జరిగి నేటికి ఏడాది పూర్తయింది. అమరవీరులకు నివాళులర్పిస్తూ, వారి కుటుంబాలకు అండగా నిలుస్తాము. పాకిస్థాన్ ఏమైనా చేస్తే, వారి ఇళ్లలోనే దెబ్బకొడతామని మోదీ ఆ దేశానికి చూపించారు’ అని బిజెపి నాయకురాలు, మాజీ ఎమ్మెల్సీ సోఫీ యూసుఫ్ విలేకరులతో అన్నారు. జమ్ముకశ్మీర్ బిజెపి అధ్యక్షుడు, ఎంపి సత్ శర్మ మాట్లాడుతూ, ప్రాణత్యాగం చేసిన వారిని యావత్ దేశం స్మరించుకుంటోందని అన్నారు. పహల్గామ్ దాడి తాలూకు గాయాలు శాశ్వతంగా ఉండిపోతాయని పీపుల్స్ కాన్ఫరెన్స్ అధినేత, హంద్వారా ఎమ్మెల్యే సజాద్ లోన్ అన్నారు. బాధితులను స్మరించుకోవడంలో దేశం ఐక్యంగా నిలిచిందని జమ్ముకశ్మీర్ మాజీ డిజిపి ఎస్.పి. వైద్ అన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com